# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12శనివారం 30 నవంబర్ 2024

Digital Edition


## అదానీ వల్ల లబ్ధి పొందలేదా.



ప్రజా గొంతుక డెస్క్ అబద్ధాలను అందంగా అల్లటంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఆస్కార్ అవార్డు ఇవ్వాలని.. ఆయన సోదరి షర్మిల సెటైర్లు వేశారు. శాలువలు, సన్మానాలు, అవార్డులు కోరుకొనే ముందు జగన్ కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 2021, మే నెలలో సెకీ వేసిన వేలంలో యూనిట్ ధర గరిష్టంగా రూ. 2.14 పైసలు ఉంటే, తమరు రూ 2.49 పైసలకు కొన్నందుకు శాలువలు కప్పాలా ? అదానీ వద్ద గుజరాత్ రాష్ట్రం యూనిట్ ధర రూ 1.99 పైసలకే కొంటే.. అదే కంపెనీ నుంచి 50 పైసలు ఎక్కువ పెట్టి, రూ. 2.49 పైసలకు కొన్నందుకు మీకు సన్మానాలు చేయాలా? అదానీతో ఒప్పందానికి దేశంలో ఏ రాష్ట్రం ముందుకు రాకుంటే.. ఆగమేఘాల మీద ఒప్పందానికి మీరు ముందుకు వచ్చినందుకు మీకు అవార్డులు ఇవ్వాలా?' అని షర్మిల ప్రశ్నించారు. 'ట్రాన్స్మిషన్ ఛార్జీల భారం అక్కడ ఇక్కడ లేకుంటే గుజరాత్‌కి ఇచ్చిన రేటు ప్రకారం ఏపీకి రూ 1.99 పైసలకు అదానీ ఎందుకు ఇవ్వలేదు? రూ. 2.49 రేటుకు మీరెందుకు ఒప్పుకున్నారు? ట్రాన్స్మిషన్ ఛార్జీలు గరిష్ఠంగా యూనిట్ రూ. 1.70 పైసలు పడతాయని మీ హయాంలోనే ఇంధన శాఖ చెప్తుంటే.. ఎటువంటి ఛార్జీలు లేవని చెప్పే మీ మాటలు అబద్ధం కాదా ? ఒక ముఖ్యమంత్రిని ఒక వ్యాపారవేత్త అధికారికంగా కలిస్తే గోప్యత పాటించడం దేశంలో ఎక్కడైనా ఉందా ? దమ్ముంటే జగన్ మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలి' అని షర్మిల ఛాలెంజ్ చేశారు.




## ఎన్నికల ఫలితాలు ఓ సవాల్..

ప్రజా గొంతుక డెస్క్ లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించినప్పటికీ ఆ తర్వాత జరిగిన మూడు రాష్ట్రాల ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో 'ఇండియా' కూటమి ఫలితాలు సాధించలేకపోవడం, భవిష్యత్ కార్యాచరణపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమీక్షించింది. నాలుగు రాష్ట్రాల్లో రెండు రాష్ట్రాల్లో ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటికీ, ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవడం పార్టీకి ఒక సవాలని శుక్రవారంనాడిక్కడ జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. ఎన్నికల ఫలితాల నుంచి తక్షణమే గుణపాఠం నేర్చుకోవాలని, పార్టీ బలహీనతలను సరిదిద్దుకోవాలని దిశానిర్దేశం చేశారు. జాతీయ సమస్యలే కాకుండా, రాష్ట్ర స్థాయి సమస్యలను కూడా ఎజెండా తీసుకుని పార్టీ పోరాటం సాగించాలని అన్నారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ఆర్థిక అసమానతలు అనే సమస్యలు ఉన్నాయని, కులగణన కూడా ఒక ముఖ్యమైన అంశమని అన్నారు. ఎన్నికలకు ఏడాదికి ముందే సన్నాహాలు చేసుకోవాలని, విజయాలకు నూతన పద్ధతులను అవలభించాయని ఖర్గే దిశానిర్దేశం చేశారు. రాజ్యాంగాన్ని అమలు చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని ఆయన అన్నారు. సామాన్య ప్రజలకు రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించినది కాంగ్రెస్ మాత్రమేనని చెప్పారు. ఎన్నికల ప్రక్రియల ఈవీఎంల తీరు అనుమానాస్పదంగా ఉందని ఆయన పునరుద్ఘాటించారు. సీడబ్ల్యూసీ సమావేశంలో పార్టీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు పి. చిదంబరం, అభిషేక్ మను సింఘ్వి, దిగ్విజయ్ సింగ్, సచిన్ పైలట్, డీకే శివకుమార్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు పురిటిగడ్డ కరీంనగర్: కేటీఆర్



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్ర సమితి అనే పార్టీకి జన్మనిచ్చిన పురిటి గడ్డ కరీంనగర్ అన్నారు మాజీ మంత్రి కేటీఆర్. దీక్షా దివాస్ సందర్భంగా కరీంనగర్ లోని అల్గునూరు లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు కేటీఆర్. కరీంనగర్ లో జరిగిన సింహ గర్జన ద్వారానే కేసీఆర్ దేశానికి పరిచయమ్యారు%ొ% ఎక్కడుంది తెలంగాణ అన్నోళ్లకు ఆనాటి లోక్ సభ ఎన్నికల్లో 2 లక్షల మెజార్టీ ఇచ్చి తెలంగాణ వాదం ఎంత బలంగా ఉందో ఇక్కడి ప్రజలు చూపించారు అన్నారు. 2009 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిందన్నప్పుడు చాలా మంది అవమానకరంగా మాట్లాడారు. తెలంగాణ వాదం ఇక లేదని అన్నారు. కానీ కేసీఆర్ గారు ఇదే కరీంనగర్ వేదికగా నా శవయాత్రనో.. తెలంగాణ జైత్రయాత్రనో అంటూ గర్జించారు అన్నారు. అలాంటి కరీంనగర్ గడ్డకు, కరీంనగర్ బిడ్డకు వందనం తెలియజేస్తున్నా%ొ% కరీంనగర్ ప్రజల పోరాట స్ఫూర్తి లేకుంటే తెలంగాణ సిద్ధించేదో లేదో తెలియదు అన్నారు. కేసీఆర్ ఆమరణ దీక్షా చేపట్టి 15 ఏళ్లు గడిచిన సందర్భంగా ఇవ్వాళ.. మనం ఎటు పోవాలో తెలుసుకోవాలంటే.. ఎక్కడ ప్రారంభమయ్యామో తెలుసుకోవాలని కేసీఆర్ నిత్యం చెబుతుంటారు%ొ%అప్పట్లో 8 ఏళ్లు హైదరాబాద్ ప్రత్యేక రాష్ట్రంగా ఉన్న మన రాష్ట్రాన్ని బలవంతంగా ఆంధ్రాతో కలిపారు%ొ% తెలంగాణను ఆంధ్రాతో కలిపినప్పుడు ఒక అమాయక అమ్మాయికి.. హుషారైన అబ్బాయి చేస్తున్న పెళ్లి ఇదని అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ గారు నిజామాబాద్ వేదికగా అన్నారు%ొ% ఈ బంధం బాగుంటే సరే.. లేదంటే ఎప్పుడైనా విడిపోవచ్చని చెప్పారు. కరీంనగర్ వేదికగా రణగర్జనతో కేసీఆర్ చచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో ఆయన ఉద్యమాన్ని ప్రారంభించారు%ొ% ఉద్యమం నుంచి తప్పుకుంటే రాళ్లతో కొట్టండంటూ ఎంతో ధైర్యంగా కేసీఆర్ గారు ప్రకటన చేశారు%ొ% పదవి త్యాగంతో ఉద్యమాన్ని మొదలు పెట్టి.. ప్రాణాన్ని పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించిన నేత కేసీఆర్ గారు మాత్రమే అన్నారు.



## రేషన్ బియ్యం తరలింపు పై పవన్ సీరియస్

ప్రజా గొంతుక డెస్క్ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన కాకినాడ పోర్టు పర్యటనలో చిందులు తొక్కుతూ కనిపించారు. టీడీపీ ఎమ్మెల్యే కొండబాబుతో (వనమాడి వెంకటేశ్వరరావు)పాటు అధికారులపైనా ఆయన సీరియస్ అయ్యారు. రేషన్ బియ్యం అక్రమ తరలింపు అంశాన్ని ప్రస్తావిస్తూ.. అందరికీ చురకలు అంటించారు. శుక్రవారం ఉదయం కాకినాడ పోర్టులో డిప్యూటీ సీఎం పవన్ తనిఖీలు నిర్వహించారు. ఆ టైంలో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెంట ఉన్నారు. అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా.. రేషన్ బియ్యం విషయంలో కాంప్రమైజ్ అయ్యారా? అంటూ ఎమ్మెల్యే కొండబాబును పవన్ ప్రశ్నించారు. ఇంత భారీగా బియ్యం దేశం దాటి వెళ్తుంటే.. ఏం చేస్తున్నారు?. ప్రతీసారి మాలాంటి వాళ్లు వచ్చిన ఆపితేగానీ.. ఇలాంటి అక్రమ రవాణా ఆపలేరా?. మీరు సరిగా ఉంటే పోర్టులోకి రేషన్ బియ్యం ఎలా వస్తాయి? అంటూ ఆయన అధికారులపై మండిపడ్డారు. ఆ టైంలో ఎమ్మెల్యే కొండబాబు వివరణ ఇచ్చే ప్రయత్నం చేయబోగా.. పవన్ పట్టించుకోలేదు. దీంతో ఆ ఎమ్మెల్యే నీళ్లు నములుతూ కనిపించారు. పశ్చిమాఫ్రికా దేశాలకు అక్రమంగా ఈ బియ్యాన్ని తరలించే ప్రయత్నం చేస్తుండగా.. అధికారులే స్వయంగా ఛేజ్ చేసి పట్టుకున్నట్లు అధికార వర్గాలు ప్రకటించున్నాయి.

## వయనాడ్‌లో రాహుల్, ప్రియాంక పర్యటన



ప్రజా గొంతుక డెస్క్ కాంగ్రెస్ నాయకుడు, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసిసి) ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా రెండు రోజులు (శని, ఆదివారం) వాయనాడ్ లోక్‌సభ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఉప ఎన్నికల్లో వాద్రా వాయనాడ్ ఎంపీగా ఎన్నికైన తర్వాత ఓటర్లకు ఈ పర్యటనలో కృతజ్ఞతలు తెలియజేయనున్నారు. వీరిద్దరూ శనివారం ఉదయం 11 గంటలకు కోజికోడ్ విమానాశ్రయంనకు చేరుకుంటారు. కోజికోడ్ జిల్లాలోని తిరువంబాడి అసెంబ్లీ నియోజకవర్గంలోని మధ్యాహ్నం 12 గంటలకు ముక్కాంలో బహిరంగ సభకు హాజరుకానున్నారు. అనంతరం మలప్పురం జిల్లాలోని కరులై, వండూరు, ఎడవన్నలలో రిసెప్షన్ కార్యక్రమాలకు హాజరవుతారు. ఆదివారం వాయనాడ్ జిల్లాలోని మనంతవాడి, సుల్తాన్ బతేరి, కల్పేటలో జరిగే స్వాగత కార్యక్రమాలకు వాద్రా హాజరవుతారు. ఈ నేపథ్యంలో ఆమె కోజికోడ్ నుంచి ఢిల్లీకి పార్లమెంట్ సమావేశాల నిమిత్తం వెళ్లనున్నట్లు కేంద్ర ఎన్నికల కమిటీ జనరల్ కన్వీనర్ ఎ.పి. అనిల్ కుమార్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.. కేరళ సాంప్రదాయాన్ని ప్రతిబింబించేలా ఆమె సభకు హాజరయ్యారు.

## బీజేపీ నిర్ణయంతో అలిగిన షిండే?

ప్రజా గొంతుక డెస్క్ మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించిన మహాయుతి కూటమికి..ప్రభుత్వ ఏర్పాటులో మాత్రం అడగులు వెనక్కి పడుతున్నాయి. మహారాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటులో భాగంగా శుక్రవారం ముంబైలో జరగాల్సిన ఎన్డీయే కూటమి కీలక సమావేశం రద్దైంది. రాష్ట్ర అపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే సతారాలోని తన గ్రామానికి వెళ్లడంతో ఈ భేటీ రద్దైంది. ఆయన తిరిగొచ్చాక సమావేశం జరిగే అవకాశం ఉంది. ఇక ఈ సమావేశంలో తదుపరి సీఎం అంశంపై కూటమి నేతలు చర్చించనున్నారు. అయితే ఇలా ఉన్నట్టుండి షిండే ఆకస్మిక ప్రణాళికతో ప్రభుత్వ ఏర్పాటు చర్చలపై ఆయన అసంతృప్తితో ఉన్నట్లు పుకార్లు వినిపిస్తున్నాయి.



# జనకల్యాణ్ దివాస్ విరాళాల సేకరణకు సహకరించండి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణ కేంద్రంలో బీఎస్పీ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ ఆధ్వర్యంలో జన కళ్యాణ్ దివాస్ విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ జిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్ మాట్లాడుతూ వేలాది సంవత్సరాలుగా బహుజన సమాజం కనీస మానవ హక్కులు నోచుకోకుండా జంతువుల కంటే హీనంగా బ్రతుకులు వెళ్లదీస్తున్న కాలంలో మహాత్మ జ్యోతిబాపూలే నుండి మొదలుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వరకు మహనీయులు చేసిన పోరాటాల ఫలితంగా భారత రాజ్యాంగాన్ని సాధించుకోగలరు బి సి,ఎస్ సి,ఎస్టి,లు మత మైనారిటీలు భారత రాజ్యాంగం వల్ల మాత్రమే లబ్ధి పొందుతున్నారు నేడు అది ప్రమాదంలో పడింది మనం వెంటనే మేల్కొని రాజ్యాంగాన్ని పరిరక్షించుకోనట్లయితే ఆ రాజ్యాంగం ద్వారా సాధించుకున్న ప్రజాస్వామ్య హక్కుల్ని కోల్పోతాము మన సమాజం తిరిగి కట్టు బానిసత్వంలోకి దిగజారిపోతుంది మన రాజ్యాంగాన్ని పరిరక్షించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ఈ మహోద్యమంలో భాగస్వాములు కావాలని అన్నారు బిఎస్పి జాతీయ అధ్యక్షురాలు బహన్ కుమారి మాయావతి ఇచ్చిన సర్వజనహితాయ సర్వజన సుఖాయ అనే నినాదంతో ముందుకు సాగుతున్న బహుజన్ సమాజ్ పార్టీ చేస్తున్న ఉద్యమంలో మనమందరం భాగస్వాములు కావాలని కోరుకుంటున్నామని అన్నారు.అందులో భాగంగా దేశవ్యాప్తంగా కాన్సిరాం చే ప్రారంభించబడిన జనకల్యాణ్ దివాస్ ఆర్థిక సహాయ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం కావున ఈ బృహత్తర కార్యక్రమంలో భద్రాచల నియోజకవర్గ ప్రజలు భాగస్వాములై ఆర్థిక సహాయాన్ని అందించాలని పిలుపునిచ్చారు.

# ఉరి వేసుకుని ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 29 :

మెదక్ జిల్లా. శివంపేట గ్రామంలో ఇంటర్ విద్యార్థి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సాయి ప్రదీప్ అనే విద్యార్థికి గతంలో తలకు గాయం కాగా నొప్పులు భరించలేక ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తండ్రి కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పోటు ప్రసాద్ మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటు



వలిగొండ నవంబర్ 29 ప్రజా గొంతుక ప్రతినిధి.

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ బుధవారం ఉదయం మరణించినారు వారికి వలిగొండ పట్టణ శాఖ సంతాప సానుభూతిని తెలియజేస్తూ పట్టణ శాఖ కార్యదర్శి సుద్దాల సాయికుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటల లో పోటు ప్రసాద్ భాగస్వామ్యం మరువలేనదన్నారు. పోటు ప్రసాద్ మరణం కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటన్నారు ఆయన ఆశయ సాధన కోసం ముందుకు సాగుతామని వారన్నారు

# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి- సిపిఎం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నాగార్జున సాగర్ నియోజక వర్గం: నవంబర్:29



ఐకెపి సెంటర్లో రైతులు పోసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని,రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు అధికారులను డిమాండ్ చేశారు, మండలంలో అనేక గ్రామాలలో ధాన్యం కొనుగోలు ప్రారంభించలేదని రైతులు ఐకెపి కేంద్రాలలో ధాన్యం పోసుకొని రోజుల తరబడి ఎదురుచూస్తున్నారని వారు అన్నారు, శుక్రవారం మండలం లో సూరేపల్లి గ్రామంలోని ఐకెపి సెంటర్ ను సిపిఎం మండల కమిటిలి ఆధ్వర్యంలో సందర్శించి రైతులతో వారు మాట్లాడారు, ఐకెపి సెంటర్ లో రైతులు ధాన్యం పోసుకొని నెలరోజులు అవుతున్న, కాంటాలు వేయడం లేదని తేమ చూడడానికి కూడా సంబంధిత సిబ్బంది, ఐకెపి సెంటర్లో లేరని రైతులు రాశులు పోసుకొని కాంటాల కొరకు రోజులు తరబడి ఎదురుచూస్తున్నారని,రైతులు ఐకెపి సెంటర్లో ధాన్యం పోసుకోవటానికి స్థలం సరిపోక ఎన్నాళ్ళో,రోడ్లవెంట ధాన్యం పోసుకుంటున్నారని, వెంటనే సెంటర్లో ధాన్యం కొనుగోలుని వేగవంతం చేయాలని వారు డిమాండ్ చేశారు, అకాల వర్షం వస్తే దాన్యం తడిసి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని, వెంటనే సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి బోనస్ తో కలిపి బిల్లులు త్వరితగతిన రైతులకు అందేలా చూడాలని చివరి గింజ వరకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని వారు సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి కొండేటి సామంతు,కొండేటి సైదయ్య,కొండేటి వెంకటయ్య,కొండేటి నరేష్,పోలేపల్లి కోటయ్య,పుష్ప, రమణ తదితరులు పాల్గొన్నారు

# కలెక్టరేట్ కార్యాలయంలో బ్యాంక్ కంట్రోలర్స్ డిసిసి, డీఎల్ఆర్సి సమావేశంలో పాల్గొన్నజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

ప్రజా గొంతుక (మెదక్ ప్రతి నిది)




శుక్రవారం రోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశ హాలులో సంబంధిత వివిధ బ్యాంక్ కంట్రోలర్ తో జిల్లాలోని డీసీసీ / డిఎల్ఆర్సి మీటింగ్ (%టశీతీ ాఋఖుతీవతీ వఅవవ ావజాఁవఎవతీ% 2024) నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల రుణమాఫీ అమలులో బ్యాంకర్ల సేవా దృక్పథం అభినందనీయమని ఇదే వర వడి కొనసాగిస్తూ బ్యాంకర్ల లక్ష్యాలను సాధించాలన్నారు. జిల్లాలో వ్యవసాయ రంగానికి, మహిళా సాధికార లక్ష్యంగా రుణాలు మంజూరుకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని, గత సంవత్సర లక్ష్యాల కంటే మెరుగైన లక్ష్యాలు సాధించడానికి చిత్తశుద్ధితో పనిచేయాలని ప్రాధాన్యతా రంగానికి బ్యాంకులు పూర్తి లక్ష్యాలు సాధించడానికి కృషి చేయాలన్నారు.పీఎం విశ్వకర్మ పథకానికి సంబంధించి., ఎస్సీ ,మైనారిటీ గిరిజన సంక్షేమ శాఖ రుణ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు జిల్లా వార్షిక ప్రణాళిక ప్రకారం వివిధ రంగాలలో %=o%. 5857 కోట్లు రుణాల లక్ష్యం ఉండగా, %=o%. 2646 కోట్లు (45.18%) రుణాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇందులో వ్యవసాయతర రుణాల లక్ష్యం %=o%.3671 కోట్లు ఉండగా, మెదక్ జిల్లాలో %=o%.1663 కోట్లు (45.30%) మంజూరు చేయటం జరిగిందన్నారు. పంట రుణాల లక్ష్యం %=o%.2274 కోట్లు ఉండగా, మెదక్ జిల్లాలో %=o%.973 కోట్లు (42.78%) మంజూరు చేశారన్నారు. కలెక్టరు గారు ప్రణాళిక ప్రకారం రుణాల లక్ష్యాన్ని మంజూరు చేయాలని ఆదేశించారు,ఈ మీటింగ్ లో అదనపు కలెక్టర్ రెవిన్యూ నగేష్ %ణ=ణా% శ్రీనివాస రావు, ఎల్డీఎం, నరసింహ మూర్తి, డీడీఎం నాబార్డ్,కృష్ణ తేజ, ఎల్డిఓ ఆర్బీఐ. పల్లవి, ఆర్సేటీ డైరెక్టర్, వి రాజేంద్ర ప్రసాద్, వివిధ వాణిజ్య, సహకార మరియు %==దీ% బ్యాంకుల కంట్రోలర్స్, ఇతర సీనియర్ డిస్ట్రిక్ట్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# వద్దేపల్లి ప్రజల చిరకాల వాంఛ ఆవిష్కృతమైన తరుణం...

చివరి మజిలీ దేదివ్యమానం చేసిన ఎమ్మెల్యే నాయిని...హర్షం వ్యక్తం చేసిన వద్దేపల్లి అన్ని వర్గాల ప్రజలు...

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:




ప్రజల సహకారంతో ఎమ్మెల్యే గా గెలిచిన తరువాత ప్రజా సమస్యల నిర్మూలనే ధ్యేయంగా పనిచేస్తున్నానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు అన్నారు శుక్రవారం రోజున వద్దేపల్లిలో రూ 1.20కోట్లతో నిర్మించిన హిందూ స్మశాన వాటికను ఈ రోజు ప్రారంభించారు. చాలా ఏళ్లుగా స్థానిక ప్రజలు అవస్తలు పడుతున్న తరుణంలో ప్రజల సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లి నిర్ణత సమయంలో పూర్తి చేసిన సందర్భంగా స్థానిక ప్రజలు ఎమ్మెల్యే గారిని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.వద్దేపల్లి ప్రజల ఏ సమస్యనైనా నా దృష్టికి వచ్చిన త్వరితి కాలంలో పరిష్కరిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. రానున్న రోజుల్లో వడ్డెపల్లిలో రూ.143లక్షలతో నూతన ప్రభుత్వ దావఖన కూడా నిర్మిచడం జరుగుతుందని తెలిపారు.అనంతరం వద్దేపల్లి చెరువు మత్తడి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎలకంటి నాగరాజు, డివిజన్ అధ్యక్షులు పున్నం చందర్, తాళ్లపల్లి సుధాకర్ సీనియర్ నాయకులు తాళ్లపల్లి రవీందర్, మేరీ,మందల సమ్మయ్య,సోషల్ మీడియా నెహల్, మిడిదొడ్డి బిక్షపతి, గోపాల కిషన్, ఏనుకోటి కుమారస్వామి,అశోక్, ఏనుకొటి కిట్టు,అన్ని కుల సంఘాల నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రామకోటి రామరాజు జన్మదినం సందర్బంగా పలు సేవా కార్యక్రమాలు

గజ్వేల్ ప్రజా గొంతుక



శ్రీరామకోటి భక్త సమాజం వ్యస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు జన్మదినం సందర్భంగా శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో రామకోటి రామరాజును శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రభుత్వ దవాఖానలో నిర్వహిస్తున్న అల్పాహార పంపిణి కార్యక్రమంలో రామకోటి రామరాజు పాల్గొని అందరికీ అల్పాహారం పంపిణి చేశారు.ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ గత 4 సంవత్సరాల నుండి సేవా చేస్తున్న లయన్స్ క్లబ్ వారిని ప్రత్యేకంగా అభినందించారు.సేవా చేయడం అందరికీ సాధ్యం కాదని మనసున్న మహారాజులకే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, దొంతుల సత్యనారాయణ,సామాజిక కార్యకర్త సాధక్ పాషా, రాము లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ లో జరిగే రైతు పండగను విజయవంతం చేయండి మండల వ్యవసాయ అధికారి అనుముల.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నాగార్జున సాగర్ నియోజక వర్గం: నవంబర్:29




తెలంగాణ ప్రభుత్వవ్యవసాయ శాఖ - అనుముల మండలం.రైతుల పండుగ.గాను 28,29,30తేదీలలో వ్యవసాయ ప్రదర్శనలు మరియు శాస్త్రవేత్తలచేవివిధ పంటలలో సలహాలు సూచనల కరిగి కొరకుతెలంగాణ ప్రభుత్వం మహబూబ్ జిల్లాలో ఈ కార్యక్రమంనిర్వహించడం జరుగుతుంది. ఇందుకు గాను మన మండలంనుండి రైతులను 29-11-2024రోజున ఈ కార్య క్రమంనకుబయలు దేరిన హాలియా వ్యవసాయమార్కెట్ కమిటి చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డిమరియు పిఎసిఎస్ చైర్మన్ రిక్కల మదుసూదన్‌రెడ్డి ,జెండాఊపి ప్రారంభించడం జరిగింది.30-11-2024 రోజున ఈ కార్యక్రమం అనగారైతు పండగ గురించి ముఖ్యమంత్రి 4.00 గంటలకు (సాయంత్రం) మహబూబ్ నగర్ నందు రైతు పండగ మహాసభలో ప్రసంగించడం జరుగుతుందిదీనిని మన రైతువేదిక కొత్తపల్లి నందు వీడియోకాన్ఫరెన్స్‌ద్వారా అవకాశం ఉన్నందన మన మండల రైతు సోదరులుఈ కార్యక్రమానికి హాజరు కాగలరని కోరుకుంటున్నాము

# అయ్యప్ప స్వామి మహా పడిపూజలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 130 సుభాష్ నగర్ డివిజన్ సాయిబాబా నగర్ బస్తీలో రాష్ట్ర ఐఎన్టియుసి అధ్యక్షుడు గుంజా శ్రీనివాస్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. అయ్యప్ప స్వాములు పాడిన భక్తి, భజన గీతాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సెక్రటరీ పెండ్లి శ్రీనివాస్ రెడ్డి , జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, కృష్ణ గౌడ్, రమేష్ మంజుల్కర్, వీరేష్ గుప్తా, నాగరాజు, కే శంకర్, వాణి, సదానంద అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వేలేరు మండల కేంద్రానికి చెందిన మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన సద్దాంహుస్సేన్

ప్రజా గొంతుక న్యూస్/ హనుమకొండ జిల్లా/ ప్రతినిధి:



వేలేరు మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ హుస్సేన్ తల్లి చెత్తబీ మరణించగా వేలేరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్ విషయం తెలుసుకొని వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భౌతిక గాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటానని భరోసాను ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ బైరి అనిల్, జోగు మల్లయ్య, చింతల మైసయ్య, మండల యూత్ కాంగ్రెస్ అభ్యర్థి గంగుల రణధీర్ రెడ్డి ,వేలేర్ యూత్ ఉపాధ్యక్షులు అక్కల ప్రశాంత్, కూరపాటి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జెట్టి అరవింద్, రఫీ రాజేష్ రమేష్ శ్రీకాంత్ హరీష్ రమేష్ మైనార్టీ సెల్ యూత్ అధ్యక్షులు హరీష్ కుల సంఘ పెద్దలు రాజబాబు యాకూబ్ భాష బషీర్ అజ్జు మియా ఈ పరామర్శలో పాల్గొన్నారు

## అంతర్గత రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ప్రతినిధి:



పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు అన్నారు శుక్రవారం రోజున 10వ డివిజన్ కాపువాడలో రూ. 30లక్షలతో అంతర్గత రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. దశల వారిగా అన్ని వార్డులలో సైడ్ డ్రైన్, సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులు ప్రభుత్వానికి సంహరించాలని కోరారు.కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరలో పరిష్కరం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షులు శోభనబోయిన కుమార్ యాదవ్,మాడిశెట్టి సతీష్, హరిసింగ్, రాజు, షేక్ యాకుబ్, నసీర్, అజార్, మోహిని అలీ, గంట్రాతి సారయ్య,రాజు,అడప యాదగిరి, లవ కుమార్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



వరంగల్ ప్రజల చిరకాల స్వప్నమైన కాజీపేట కి కోచ్ ఫ్యాక్టరీ సహకారం అయిందన్నారు.ఇది మన సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యెక్య చొరవతోనే నెరవేరిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు.2025 ఆగస్టు వరకు ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తవుతుందని రైల్వే శాఖ ఉన్నతాధికారులు తెలిపారు అన్నారు.మొన్న ఢిల్లీలో తెలంగాణ భవన్లో మన కాంగ్రెస్ పార్టీ ఎంపీలు గట్టిగా పోరాడారు.గత పదేళ్లలో కేసీఆర్ ఏనాడు ఢిల్లీ పెద్దలను కలవలేదు.కానీ మన సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో తేదాది జులై ఆగస్టు మార్చిలో ఢిల్లీకి వచ్చి కేంద్ర మంత్రులను కలిసి విజయ విభజన హామీల ప్రకారం కోచ్ ఫ్యాక్టరీ కళ నెరవేర్చారని స్పష్టం చేశారు.కోచ్ ఫ్యాక్టరీలతో పాటు విమానాశ్రయం, వెల్నెస్ సెంటర్,గిరిజన యూనివర్సిటీ ఇలా రెండో రాజధానిగా వరంగల్ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా మీద ఇంత మక్కువ చూపెడుతున్న సీఎం రేవంత్ రెడ్డి మరియు వరంగల్ ఎంపీ కడియం కావ్య మరియు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.

## వరంగల్ తూర్పు నియోజకవర్గ స్థాయి వర్క్ షాప్ లో పాల్గొన్న బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



వరంగల్ తూర్పు నియోజకవర్గ స్థాయిలో యాత్ర ప్రాముఖ్ తాబెటి వెంకట్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై భారతీయ జనతా పార్టీ చేపట్టబోతున్న యాత్ర కార్యక్రమంపై నిర్వహించిన నియోజకవర్గ స్థాయి వర్క్ షాప్ లో పాల్గొన్న జిల్లా పాదయాత్ర ప్రాముఖ్ రత్నం సతీష్ షా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ డిసెంబర్ 1వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ నిర్వహించబోయే యాత్ర కార్యక్రమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన వైఫల్యాలపై చార్జిషీట్ తయారు చేయాలని తెలియజేశారు.అలాగే ప్రతి డివిజన్ లో ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతో యువ మోర్చా,బిజెపి నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించాలని తెలియజేశారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, వన్నాల వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్,ఎరుకల రఘునరెడ్డి, మాచర్ల దీన్ దయాళ్,జిల్లా కార్యదర్శి గోకె వెంకటేష్,ప్రచార కార్యదర్శి బైరీ శ్యాం సుందర్,చంద్ర మోహన్,పెద్ది నవీన్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కాసు శిల్ప,జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మదాసు రాజు,బిజెపి నాయకులు మోహన చారి,కందుకూరి శ్రీనివాస్,సుంచు కేశవ్,కొత్తపెల్లి రాజేష్ మరియు నియోజకవర్గ డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 28 :

డిసెంబర్ 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని శివంపేట ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపారు. చిన్నచిన్న తగాదాలతో పలు కేసుల్లో కోర్టుల చుట్టూ తిరుగుతూ వారి సమయాన్ని వృథా చేసుకోవద్దని, కక్షిపరుల మధ్య రాజకుడిచ్చేందుకు ఇది మంచి అవకాశం అని, లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపారు.

## గురుకుల హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యేరాజగోపాల్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూడ్ / చౌటుప్పల్

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విద్యార్థినుల కోసం వండిన అన్నాన్ని, కూరలను, సాంబారు, పెరుగును స్వయంగా రుచి చూసి పరిశీలించారు. అన్నం మాడిపోవడంతో వంట తయారీ ఏజెన్సీ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.పాలు, పెరుగు ఎక్కడి నుండి వస్తున్నాయని పెరుగు ఇంత పుల్లగా ఎలా ఉంటుందని అధికారులను ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మెస్ చార్జీలు, కాస్మటిక్ చార్జీలు పెంచిందని, పెంచిన తర్వాత కూడా భోజనం నాసిరకంగా ఉంటే ఊరుకోమని హెచ్చరించారు. హాస్టల్లో స్వయంగా అన్నం కూరలు విద్యార్థినులకు వడ్డించి ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు.మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థినులను అడిగి లేకపోతే ఊరుకోమని%ఎ% హెచ్చరించారు.

## దీక్ష దివాస్ లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే,41 వ డివిజన్ ముఖ్య కార్యకర్తలు



ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:

వరంగల్ తూర్పు నియోజకవర్గం నాని గార్డెన్స్ లో మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దీక్షా దివాస్ లో పాల్గొన్న 41 వ డివిజన్ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు.



## స్వామి దయతో అందరు ఆరోగ్యంగా ఉండాలి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్ప

యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మండల కేంద్రం లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం లో అయ్యప్ప దీక్ష మాలధారణ స్వాముల నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం లో భాగంగా 9వ రోజు శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం లో కార్యక్రమం నిర్వహించిన బల్లి మధు సూధన్ రమణమ్మ దంపతులు వారి కుమారుడు శివాజీ అన్నప్రసాదం నిర్వహించడం జరిగింది వారికి వారి కుటుంబానికి అష్ట ఐశ్వర్యాలు,ఆయురారోగ్యాలు ప్రసాదించాలనీ కోరుతూ అయ్యప్పస్వామినీ మనసారా కోరుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో అన్నదానం నిర్వకులు తొర్పునురి నరసింహ గౌడ్ సన్నిధానం గురుస్వాములు చెరకు అశోక్ గౌడ్ చెవగొని మహేష్ గౌడ్ ఐతగొని శ్రీను గౌడ్ సొవ్వాజు మల్లేష్ చారి కళ్లెం నాగరాజు గౌడ్ బత్తుల మల్లేష్ గౌడ్ పోల్దాస్ రాజు మారగొని గణేష్ గౌడ్ చెరకు రాము గౌడ్ పబ్బు శ్రీకాంత్ గౌడ్ మలిగె రవి ఉప్కగుల శ్రీశైలం గౌడ్ మేకల అనిల్ దేశగొని రాజు సన్నిధానం స్వాములు మీసాల శ్రీకాంత్ జగన్ చెరకు రాకేష్ గౌడ్ మలిగె సాయి మార్గం శేఖర్ మోహన్ కృష్ణ హర్ష గౌడ్ ఆప్పిడి శేకర్ రెడ్డి శివ ఆందోజు సన్నిత్ చారి చెవగోని శ్రవణ్ సురేష్ శ్రీకాంత్ గుండు రాజు గంట నరేందర్ సాగర్ ఉష్కాగుల బోసు భాను కొండ శశిధర్ మహేందర్ తదితరులు

## దీక్షా దివాస్ కు శివంపేట బిఆర్ఎస్ నాయకులు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 29:



మెదక్ జిల్లా.శివంపేట మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మెదక్ పట్టణంలో నిర్వహిస్తున్న దీక్షా దివస్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రమణ గౌడ్ ఆధ్వర్యంలో దీక్షా దివాస్ కార్యక్రమానికి తరలి వెళ్లారు. మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్, జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, తదితరులు భారీ సంఖ్యలో తరలి వెళ్లడం జరిగింది.



## తెలంగాణకు మోడీ సర్కారు గుడ్‌న్యూస్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. విభజన హామీలలో మరో హామీని నరేంద్ర మోడీ సర్కారు నెరవేర్చింది.కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయనుంది. ప్రస్తుతం అక్కడున్న ఓవర్ హాలింగ్ వర్క్‌షాప్‌ను మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌గా అప్‌గ్రేడ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది.అప్‌గ్రేడ్ చేయాలని గత సంవత్సరం జులై 5న దక్షిణ మధ్య రైల్వే జీఎంకి రైల్వే బోర్డు లేఖ రాసింది. యూనిట్‌ని అభివృద్ధి చేయాలని ఈ ఏడాది సెప్టెంబర్ 9న రైల్వే బోర్డు ఆదేశాలిచ్చింది.కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌లో ఎల్‌హెచ్‌బీ, ఈఎంయూ కోచ్‌ల తయారీకి సౌకర్యాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని రైల్వే బోర్డ్ సూచించింది.విభజన హామీల అమలుపై తెలంగాణ అధికారులు కేంద్ర అధికారులతో హోంశాఖ నిర్వహించిన భేటీలో ఈ విషయం వెల్లడి కావడం గమనార్హం.కాగా,తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి కాజీపేట రైల్వే కోచ్ డిమాండ్ కొనసాగుతున్న విషయం తెలిసిందే.కాజీపేటలో రైల్వే కోచ్ ఏర్పాటు చేసి కేంద్రం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీల నేతలు కోరాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కాజీపేటలో రైల్వే కోచ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

## దీక్ష దివస్ కార్యక్రమంలో గుమ్మడి మధుసూదన రాజు




కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

స్వరాష్ట్ర తెలంగాణ ఆకాంక్షను నిర్దేశించిన రోజు దీక్ష దివస్ కార్యక్రమాన్ని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఆదేశాల మేరకు సుచిత్ర సర్కిల్ నందు మలిదశ ఉద్యమకారుడు గుమ్మడి మధుసూదన రాజు ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, ఆటో యూనియన్ నాయకులు జిందా, బిచ్చ, బాబు, శివ, యాదగిరి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ హయాంలో రామరాజ్యం. ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 29 :

తెలంగాణ రాష్ట్రంలో పది సంవత్సరాలు కేసీఆర్ హయాంలో రామరాజ్యం కొనసాగిందని, సస్యశ్యామలంగా పంటలు పండి రైతులు సంతోషంగా ఉన్నారని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు. మెదక్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షా దివాస్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కేసీఆర్ కృషి చేశారని ఆమె తెలిపారు. తెలంగాణలో రాబోయేది కెసిఆర్ పాలననే అన్నారు.

## జన్మదిన వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ "కొండా మురళి"



ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:

హనుమకొండ లోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో సంగు గణేష్ కుమారుడు సంగు అద్విత్ మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొని నిండు మనసుతో ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు గోపాల నవీన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఇంటింటికి పంపిణి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





గోపాల్ పేట్ :- మండలం లోని గ్రామాలకు సంబంధించిన వివిధ శాస్త్ర చికిత్సలు చేసుకున్న యు.లక్ష్మి 12000/- కే.శ్రీరాములు 5000 బాధితులకు వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘ రెడ్డి ఉమ్మడి గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందా సత్యశీలరెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్వారా బాధితులకు అందజేశారు. సీఎం సహాయ నిధి చెక్కులను అందుకున్న బాధితులు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్యే తుడి మేఘ రెడ్డి ఉమ్మడి గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మందా సత్యశీల రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు శివన్న, మంగదొడ్డి నాగశేషు యాదవ్, జిల్లా ఏస్సీ సెల్ అధ్యక్షులు కొంకి వెంకటేష్, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి బాలాపీరు, కేతేపల్లి వెంకటయ్య, బ్యాదరి శాంతయ్య, కర్రోళ్ల శ్రీ రాములు, యాపాచెట్టు సామెల్, రవి, శివ, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, తదితరులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కొడంగల్ లగచర్ల రోటిబండ తండా భూసేకరణ రద్దు: లంబాడి మహిళల ఉద్యమ విజయం

లంబాడి హక్కుల పోరాట సమితి విజయం
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



కొడంగల్ మండలం లగచర్ల రోటిబండ తండా భూసేకరణ అంశంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెనక్కి తగ్గడం లంబాడి హక్కుల పోరాట సమితి చరిత్రాత్మక విజయంగా నిలిచింది. ఈ భూసేకరణ రద్దు కోసం లంబాడి మహిళలు, రైతులు, దళితులు, గిరిజనులు కలసి అంకితభావంతో పోరాడడం కారణమని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మూడవత్ రాంబల్ నాయక్ వెల్లడించారు. కేసులు, కుట్రలు: లంబాడి రైతులపై అక్రమ కేసులు పెట్టి, వారికి అన్యాయం చేయాలని ప్రయత్నించిన ప్రభుత్వానికి లంబాడి మహిళలు గట్టి బుద్ధి చెప్పారు. భూసేకరణ రద్దు: ప్రైవేటు ఫార్మా కంపెనీల కోసం చేపట్టిన రెండు వేల ఎకరాల భూసేకరణలో ఇప్పటివరకు 600 ఎకరాలను మాత్రమే రద్దు చేశారు. మిగతా భూములను కూడా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంఘాల సహకారం: సేవాలాల్ సేన, గిరిజన విద్యార్థి సంఘం, ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం సహా అనేక సంఘాలు లంబాడి హక్కుల పోరాట సమితి వెంట నడిచాయి. ఈ ఉద్యమంలో లంబాడి మహిళల అలుపెరగని పోరాటం ప్రభుత్వాన్ని వెనక్కి తగ్గేలా చేసింది. మహిళల దీక్ష, ధైర్యం ఈ విజయానికి పునాదిగా, నిలిచాయి. భూసేకరణ, పూర్తిగారద్దు, చేయాలి. ప్రైవేటు పరిశ్రమల కోసం మరో ప్రాంతాన్ని, కనుగొనాలి, లంబాడి రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి, జైల్లో ఉన్నవారిని విడుదల చేయాలి. తండాల్లో పోలీస్ పికెటింగ్ మరియు 144 సెక్షన్ రద్దు చేయాలి. కేటీ రామారావు లంబాడీల పక్షాన నిలబడి వారికి అండగా ఉన్నందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. మూడవత్ రాంబల్ నాయక్ రాష్ట్ర అధ్యక్షులు, ఇస్లావత్ చందర్ నాయక్ రాష్ట్ర కార్యదర్శి, ఉద్యమంలో పాల్గొన్న ప్రతి వ్యక్తికి కృతజ్ఞతలు తెలిపారు. "పోరాడితే సాధించగలం" అన్న నమ్మకాన్ని కలిగించిన ఈ విజయంతో, భవిష్యత్ ఉద్యమాలకు మద్దతు ఇవ్వాలని, పిలుపునిచ్చారు. పాల్గొన్న నాయకులు, సభావట్ లక్ష్మణ్ నాయక్, వి. చందు నాయక్, షాద్ నగర్ తాలూకా అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, మోహన్ నాయక్, బాబురాజ్ నాయక్, రవి నాయక్, జగన్ నాయక్ తదితరులు.

## విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోరా విద్యా కమిషన్ ఎక్కడ...?




ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా సహాయ కార్యదర్శి కోరే రమేష్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ: నవంబర్: 29

విద్యాశాఖ మంత్రి లేకుండా సంవత్సరం పాలనా విద్యావ్యవస్థపై సమీక్షా ఏది? గురుకుల, సంక్షేమ హాస్టల్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఫుడ్ ఫయిజన్ తో అస్వస్థకు గురవుతున్నారు. వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి. సెప్టెంబర్ 30న జరిగే ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం చేయాలని కోరారు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ,పేద మధ్యతరగతి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సరిగ్గా లేక తిన్న అన్నం ఫుడ్ పాయిజన్ అయి అనారోగ్యానికి గురవుతున్నారు, ఎన్నిసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా కూడా పట్టించుకోని పరిస్థితి ఉంది అందుచేత ఎస్ఎఫ్ఐ ఈ బందుకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనుముల మండల కమిటీ సభ్యులు వర్షిత్ నాగరాజ్, గణేష్ అంజలి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వ గురుకులాలలో విద్యార్థుల మరణాలపై జాతీయ బాలల హక్కుల కమిషన్ లో ఫిర్యాదు - న్యాయవాది కొండా సాయి ప్రసాద్ గౌడ్



ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ గురుకులాలలోని వసతి గృహాలలో ఆహారకల్తీ కారణంగా విద్యార్థుల మరణాలు తరచుగా జరుగుతున్నటువంటి సంఘటనలపై జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ లో న్యాయవాది కొండ సాయి ప్రసాద్ ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సాయి ప్రసాద్ మాట్లాడుతూ గత సంవత్సర కాలంలో 38 మంది విద్యార్థులు ఆహారకల్తి కారణంగా మరణించడం జరిగిందని అదేవిధంగా వేల సంఖ్యలో విద్యార్థులు అనారోగ్య పాలు కావడం జరిగినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తుందని ఇట్టి విషయాన్ని జాతీయ బాలల హక్కుల కమిషన్ సుమోటోగా స్వీకరించి పూర్తి విచారణ చేపట్టి ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా చర్యలు తీసుకొని ఇప్పటివరకు జరిగిన సంఘటనలకు కారకులైన వారిని కఠినంగా శిక్షించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.

కొండ సాయి ప్రసాద్ గౌడ్ అడ్వకేట్. ౦91 95428 10634

## అనాలోచిత నిర్ణయాలతో... సర్కార్ కు భంగపాటు తప్పదు

లగచర్ల భూములపై సర్కారు వెనుకడుగు బీఆర్ఎస్ పోరాటం, రైతుల తిరుగుబాటుతో దిగొచ్చిన రేవంత్ ప్రభుత్వంఇది బీఆర్ఎస్, బాధిత రైతుల విజయంమాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

అనాలోచిత నిర్ణయాలతో రేవంత్ ప్రభుత్వం ప్రజల చేతుల్లో అబాసపాలైందని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అభిప్రాయపడ్డారు. ఫార్మాసిటీ పేరుతో పేద ప్రజల భూములను దోచుకునేందుకు ప్రయత్నించిన రేవంత్ సర్కారుకు బీఆర్ఎస్ పార్టీ, బాధిత రైతులు ఎదురు తిరగడంతో ఎట్టకేలకు ప్రభుత్వం దిగొచ్చిందని అన్నారు. లగచర్ల భూములను తీసుకోవడంలేదని ప్రభుత్వం ప్రకటించడం రైతుల విజయమని, పేద ప్రజల తిరుగుబాటుకు నిదర్శనమని అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా రేవంత్ సర్కార్ ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టి, ప్రజల మన్ననలను పొందాలని సూచించారు. లగచర్ల ఘటనలో అమాయక రైతులపై, రైతులకు మద్దతు తెలిపిన నాయకులపై నమోదైన అక్రమ కేసులను ఎత్తివేయాలని, జైల్లో ఉన్న నాయకులను, రైతులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన పోరాటం చేసేందుకు, ప్రజల సమస్యలపై స్పందించేందుకు ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ నాయకులు అండగా ఉంటారనే విషయం మరో మారు రుజువైందని, రానున్న రోజుల్లో ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను తిప్పి కొట్టేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని విషయం ప్రభుత్వం గ్రహించాలని సూచించారు.



## వికలాంగుల పెన్షన్ పెంపు, కొత్త పెన్షన్ల మంజూరుకు డిమాండ్,షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వినతిపత్రం

### అందజేసిన వికలాంగుల హక్కుల జాతీయ వేదిక

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



తెలంగాణ రాష్ట్రం లో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పి ఆర్ డి) ఆధ్వర్యంలో వికలాంగుల పెన్షన్‌ను రూ.6000కు పెంచడం, కొత్త పెన్షన్లను మంజూరు చేయడంపై డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు వికలాంగుల పెన్షన్‌ను రూ.6000కు పెంచి 2024 జనవరి నుంచే అమలు చేయాలని డిమాండ్ చేశారు.24.84 లక్షల కొత్త దరఖాస్తుదారుల పెన్షన్లు ఇంకా పెండింగ్‌లో ఉండటం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ, వీటిని వెంటనే అమలు చేయాలి ఆసరా పెన్షన్ల మంజూరులో ఆదాయ పరిమితిని విధిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో 17 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.వికలాంగులకు ఉచిత బస్ ప్రయాణం సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉంది,ప్రభుత్వ శాఖల్లో వికలాంగులకు సంబంధించిన ఖాళీలను గుర్తించి, భర్తీ చేయడానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు.కొత్తగా ప్రారంభమైన మహిళా శక్తి క్యాంటీన్లలో వికలాంగులకు 5% రిజర్వేషన్ కల్పించాలన్నారు.తీవ్రమైన వైకల్యం కలిగిన వారికి ప్రత్యేక అలవెన్స్ అందించేందుకు లబ్దిదారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.ప్రతి నెల 5వ తేదీలోపు పెన్షన్లు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 20 నుండి డిసెంబర్ 9 వరకు దశల వారీగా ఆందోళనలు నిర్వహిస్తున్నామని, ప్రభుత్వ చర్యలపై ఆధారపడి మరింత ఉధృతంగా పోరాటం చేస్తామని ఎన్ పి ఆర్ డి జిల్లా అధ్యక్షుడు అశాన్నగారి భుజంగరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎన్ పి ఆర్ డి జిల్లా ఉపాధ్యక్షులు చేగురి శేఖర్ గౌడ్, వేముల కుసుమ, డివిజన్ కార్యదర్శి అబ్బే సంతోష్, గౌసియా, తదితరులు పాల్గొన్నారు.ఈ వినతిపత్రంను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు అందజేయడం ద్వారా వీరి సమస్యలను ప్రభుత్వానికి నివేదించాలని కోరారు. వికలాంగుల హక్కులు సాధించేందుకు ఎన్పీఆర్డీ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.

## తెలంగాణ సర్కార్ సంచలన నిర్ణయం: లగచర్ల భూసేకరణ రద్దు

ప్రజా గొంతుక,/రంగా రెడ్డి జిల్లా బ్యూరో




తెలంగాణ ప్రభుత్వం సంచలనాత్మక నిర్ణయం తీసుకుంటూ, వికారాబాద్ జిల్లా లగచర్లలో ఫార్మా విలేజ్ కోసం చేపట్టిన భూసేకరణను రద్దు చేసింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ ప్రకటన చేస్తూ గిరిజనుల ఆందోళనకు మద్దతుగా నిలిచింది.భూ సేకరణ చట్టం 2013 ప్రకారం సెక్షన్ 93 కింద భూసేకరణను ఉపసంహరించుకునే ప్రక్రియ చేపట్టామని ప్రభుత్వం పేర్కొంది. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ఈ నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ, "గ్రామస్థుల అభిప్రాయ సేకరణ తరువాతే భూసేకరణ రద్దు నిర్ణయం తీసుకున్నాం" అని తెలిపారు.లగచర్ల ఘటన నేపథ్యం,ఫార్మా విలేజ్ ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించిన స్థానిక రైతులు, అధికారుల అభిప్రాయ సేకరణ సమావేశాన్ని తీవ్ర ఆందోళనగా మార్చారు.ఈ నెల 11న, కలెక్టర్ సహా అధికారులు గ్రామాన్ని సందర్శించగా, రైతులు వారిపై దాడి చేశారు.ఈ దాడిలో ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి గాయపడగా, అధికారుల వాహనాలను ధ్వంసం చేశారు.ఈ ఘటన తరువాత 19 మంది రైతులను అరెస్ట్ చేయగా, భూసేకరణపై ప్రభుత్వ వైఖరికి గ్రామస్థులు నిరసన వ్యక్తం చేశారు.రైతుల ఆందోళనలతో రేవంత్ రెడ్డి సర్కార్ వెనక్కి తగ్గింది. "ప్రజల అభిప్రాయం లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు జరగకూడదు" అన్న ప్రభుత్వ వైఖరితో భూసేకరణను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.రాజకీయ, సామాజిక సమన్వయంతో ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని రేవంత్ ప్రభుత్వం స్పష్టం చేసింది. లగచర్ల భూసేకరణ రద్దు గిరిజనుల ఆందోళనకు న్యాయం చేసిందని అధికారులు పేర్కొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామసభలు

తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి. వలిగొండ నవంబర్ 29 ప్రజా గొంతుక ప్రతినిధి.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలో నవంబర్ 30 వ తేదీని పౌర హక్కుల దినోత్సవంగా నిర్వహించుటకు మండలంలోని షెడ్యూల్ కులాల ఆవాస కేంద్రలలో ప్రతి గ్రామంలో ఒక ప్రభుత్వ అధికారి చొప్పున షెడ్యూల కులాల ఆవాస కేంద్రంలోని సనాతన మూఢ నమ్మకాలను తొలగించుటకు అంటరానితనం గురించి ప్రతి ఆవాస కేంద్రంలో పరిసరాలను పరిశీలించి వసతి కల్పన గురించి ప్రతి అధికారి ప్రభుత్వం జారీ చేసిన ఆర్థిక వసతుల గురించి అవగాహన కల్పించుటకు ప్రతి గ్రామంలో గ్రామ సభ నిర్వహించి షెడ్యూల్ కులాల ప్రజలకు అవగాహన కల్పించాలని మండల తహసీల్దార్ పి. శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే ఈ ఇన్స్ పైర్ వైజ్ఞానిక ప్రదర్శనను ఏర్పాటు.

337 అంశాలలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా వారి నైపుణ్యాలను కనబరిచారు.జిల్లాస్థాయి ఇన్స్ పైర్ వైజ్ఞానిక ప్రదర్శన-2024 అట్టహాసంగా నిర్వహణ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజా గొంతుక (మెదక్ ప్రతి నిధి):





మెదక్ పట్టణంలో వెస్లీ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లాస్థాయి ఇన్స్ పైర్ వైజ్ఞానిక ప్రదర్శన-2024 వైజ్ఞానిక ప్రదర్శన అట్టహాసంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , సంబంధిత ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఇన్స్ పైర్ వైజ్ఞానిక ప్ర జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతంగా చదువుకొని శాస్త్రవేత్తలుగా ఎదగాలని కలెక్టర్ అన్నారు. విద్యార్థులు సైన్స్, గణితాన్ని ఇష్టపడి చదివి గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. సమస్యకు పరిషారం చూపడానికి, నూతన ఆవిష్కరణలకు సైన్స్, గణితము, దోహదపడుతాయన్నారు.ఇన్స్ పైర్ వైజ్ఞానిక విద్యార్థులు ప్రదర్శనలో చూపించిన అంశాలను వాటిని ప్రయోగాత్మకంగా అమలు చేసినప్పుడే ఫలితాలు ఉంటాయన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు సెల్ఫ్ కాన్ఫిడెన్స్ తో పాటు విజ్ఞానాన్ని పెంపొందించాలని చెప్పారు. ఆహారం ఆరోగ్యం పరిశుభ్రత-53 సహజ వ్యవసాయం-42, రవాణా కమ్యూనికేషన్-70, విపత్తుల నిర్వహణ-43, వ్యర్థాల నిర్వహణ-45, గణిత నమూనా-48, ఇన్స్ పైర్ -36337 అంశాలలో విద్యార్థినీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు,నేటి బాలలే భావిభారత శాస్త్రవేత్తలని,అదిశగా విద్యార్థుల ఆలోచనలు ఉండేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని టీచర్స్ ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి అన్నారు.విద్యార్థి దశ ఎంతో కీలకమైందన్నారు.సమాజానికి ఉపయోగపడే ఎగ్జిబిట్స్ ప్రదర్శించాలన్నారు,లఅంతకముందు కలెక్టర్ వైజ్ఞానిక ప్రదర్శనలో పిల్లలు ప్రదర్శించిన అంశాలను పరిశీలించి వారిని అభినందించారు,ఈ కార్యక్రమంలో,ఎమ్మెల్సీ రగొత్తం రెడ్డి,గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, ఎంఈఓ నీలకంఠం, జిల్లాస్థాయి వివిధ ఉపాధ్యాయ అధ్యక్ష, ప్రధాన కోశాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దీక్ష దివస్ సందర్భంగా మాజీ మంత్రి వనమా ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీలి



ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 29 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం )

దీక్షా దివస్ సందర్భంగా సుమారు 500 బైకులతో సూపర్ బజార్ సెంటర్ నుండి పోస్ట్ ఆఫీస్ మీదుగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం వరకు భారీగా సాగిన ర్యాలీర్యాలీకి భారీగా తరలివచ్చిన కొత్తగూడెం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దీక్ష దివస్ కార్యక్రమం ఇంచార్జ్ రాజ్యసభ సభ్యులు వృద్ధి రాజ్ రవిచంద్ర పాల్గొన్నారు. దీక్షా దివాస్ బైక్ ర్యాలీలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు , మాజీ ఎమ్మెల్యేలు హరిప్రియ నాయక్ , మేచ్చా నాగేశ్వరరావు . బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ ,, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నరు.

## చిన్నారిని ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు.

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి.మంద అశోక్





మధిర మున్సిపాలిటీ పరిధిలో బంజారా కాలనీ నందు ఓరుగంటి విజయ్ కుమార్ -చిట్టి దంపతుల కుమార్తె నూతన వస్త్రాలంకరణ వేడుకకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు హాజరై చిన్నారిని ఆశీర్వదించి నూతన వస్త్రాలను కానుకగా అందించారు.

## విద్యుత్‌శాఖఆధ్వర్యం లో పొలం బాట




ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

మధిర రూరల్ సెక్షన్ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో సిద్ధినేనిగూడెం గ్రామంలో రైతులకు విద్యుత్ వినియోగించు సమయంలో ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవలసిన తగు జాగ్రత్తలు అదేవిధంగా మోటార్లకు తప్పనిసరిగా కెపాసిటర్లు అమర్చుకోవాలని వ్యవసాయ ట్రాన్స్ఫారముల కాల పరిమితి పెరిగేలా తీసుకోవలసిన తగు జాగ్రత్తలు తెలియజేస్తూ పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధిర రూరల్ సెక్షన్ ఏ ఈ ఎస్ మైథిలి ఎస్ ఎల్ ఐ పరిమి సత్యనారాయణ ఏఎల్ఎంలు బాబు సాహెబ్ నాగరాజు కృష్ణ మరియు సూరంశెట్టి నాగభూషణం తో పాటు సిద్ధినేనిగూడెం గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగావీరభద్రుని వార్షిక కల్యాణం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం నాలుగు శతాబ్దాల ఘన చరిత్రకు నిలయంగా.సరిహద్దు రాష్ట్రాల భక్తులకు కొలిచిన బంగారంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయ వార్షిక కల్యాణోత్సవం ఘనంగా జరిగింది. పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం నిర్వహించిన మహన్యాస పూర్వక రుద్రాభిషేకం,ఆలయ వార్షిక కల్యాణం, భారీ అన్న ప్రసాద కార్యక్రమాలకు భక్తులు వేలాదిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, నిర్వాహకులు యలమందల శ్రవణ్ కుమార్,యలమందల భానుప్రకాశ్‌లు భద్రకాళీ,వీరభద్రస్వామి వార్ల కల్యాణ క్రతువును నిర్వహించారు.అనంతరం గ్రామస్తులు,భక్త జనకోటి సహకారంతో కీ.శే.మద్ది రామయ్య దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంబీకులు, వంశస్తుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.సాయంత్రం కళ్యాణమూర్తుల గ్రామోత్సవం నిర్వహించి,రాత్రి వేళ పాగోళ్లు,నారసాల సంబురం నిర్వహించారు. అబ్బురపరిచేలా సాగిన నారసాల సంబురంలో గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో యలమందల ప్రతాప్, వీరభద్రస్వామి, గ్రామస్తులు మద్ది భాస్కర్ రెడ్డి, మద్ది సత్యనారాయణ రెడ్డి, కంద్రపు వెంకటరెడ్డి,పొన్నపు సత్యనారాయణ రెడ్డి, యలమందల జగదీష్,చింతల రాంబాబు,బండి బాబి,చింతల వెంకటేశ్వర్లు,బోరా పెద్దిరెడ్డి,పొన్నపు సంతోష్‌రెడ్డి,పాగాకిషోర్.తదితరులు పాల్గొన్నారు.





# కెసిఆర్ వ్యక్తి కాదు.. ఒక చరిత్ర... చరిత్రను చెరపాలని చూడడం మూర?త్వం అవుతుంది

**శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్... కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక**



తెలంగాణలో నివసించే ఏ రాష్ట్ర ప్రజలైనా మా వాళ్లే అని ప్రాంతాలకుతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత కెసిఆర్ దే అని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు.గండిమైసమ్మ లోని బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మేడ్చల్ జిల్లా దీక్షా దివాస్ కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు.సమైక్య ప్రభుత్వాల పాలనలో అడుగడుగునా వివక్షతకు గురైన ప్రాంతం తెలంగాణ. స్వరాష్ట్ర సాధనతోనే తెలంగాణ దశ, దిశను మార్చేందుకు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించిన రోజు నవంబర్ 29, 2009 ను స్మరించుకుంటూ నిర్వహించే కార్యక్రమం దీక్షా దివాస్. దీక్షా దివాస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గండి మైసమ్మ లోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు శంబిపూర్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమానికి దీక్షా దివస్ కార్యక్రమ ఇంచార్జ్, ముఖ్యఅతిథిగా శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ తో పాటుగా బిఆర్ఎస్ మల్కాజ్గిరి పార్లమెంటు ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి , జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద్ , మల్లారెడ్డి , మాధవరం కృష్ణారావు , మర్రి రాజశేఖర్ రెడ్డి , ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీక్షా దివస్ ప్రారంభ సూచికగా తెలంగాణ తల్లి విగ్రహంతో పాటు అమరవీరుల స్థూపానికి పూలను వేస్తూ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర జాతిపిత అయిన కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన స్వామి గౌడ్ మాట్లాడుతూ.... 60 ఏళ్ల కాలంలో అన్ని రంగాలలో వివక్షతకు గురైన తెలంగాణ ప్రాంతం స్వరాష్ట్ర సాధన తోనే అభివృద్ధి చెందుతుందని భావించిన తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్ "తెలంగాణ వచ్చుడో... కెసిఆర్ సచ్చుడో" అనే నినాదంతో తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను ఏకం చేస్తూ ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించిన రోజే ఈ దీక్షా దివస్ అని అన్నారు. గత 60 ఏళ్ల కాలంలో అన్ని రంగాలలో వివక్షకు గురై ధ్వంసమైన తెలంగాణ ప్రాంతాన్ని కేంద్రం మెడలు వంచి రాష్ట్రాన్ని సాధించడమే కాక, కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్ల కాలంలోనే దేశ తలసరి ఆదాయాన్ని మించిన ఆదాయంతో అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. కెసిఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు భయపడిన నాటి యూపీఏ ప్రభుత్వం డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైందని తెలియజేస్తూ అప్పటి హోం శాఖ మంత్రి చిదంబరం ద్వారా అర్ధరాత్రి ప్రకటన చేయించారు. ఏది ఏమైనా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. కానీ నేటి కాంగ్రెస్ పాలకులు మాత్రం తెలంగాణ చరిత్రలో కెసిఆర్ ని తెలంగాణ ప్రజలు మర్చిపోయే విధంగా అభివృద్ధి చేస్తామంటూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. కెసిఆర్ ఒక వ్యక్తి కాదు ఒక చరిత్ర.... తమ పాలనతో వ్యక్తిని మరిపించవచ్చు కానీ, చరిత్రను మర్చిపోయాలా చేస్తాం అనడం మూర?త్వమే అవుతుందన్నారు.అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... సమైక్య పాలకుల చేతిలో అడుగున వివక్షకు గురైన తెలంగాణ ప్రాంతం స్వరాష్ట్ర సాధన తోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి కేంద్రంతో కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు, తెలంగాణ దార్శనికుడు కెసిఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి అభివృద్ధి ధ్యేయంగా, ప్రజా సంక్షేమమే అభివృద్ధి మంత్రంగా రాష్ట్రాన్ని దేశ తలసరి ఆదాయంతో సమానంగా అభివృద్ధి చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇక్కడ ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూడా మా వాళ్లేనంటూ సంక్షేమం, అభివృద్ధిలో కుల,మత, ప్రాంతాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాలలో జలసిరులు నింపి సస్యశ్యామలం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.అభివృద్ధిలో దేశంలోనే అగ్రపదాన నిలిచిన హైదరాబాద్ నగరాన్ని అండర్ పాసులు, ఫ్లై ఓవర్ లు, మెట్రో విస్తరణతో మరింత అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్ మార్గదర్శకత్వం లోని టిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 11 నెలలలో వారు చేసిన అభివృద్ధి శూన్యమని, ఇప్పటికిప్పుడు ఎన్నికలు వచ్చిన పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలలో ఒక్కరు కూడా గెలిచే పరిస్థితి లేదని, ఎన్నికలు ఎప్పుడైనా బిఆర్ఎస్ పార్టీకే ప్రజలు తమ మద్దతును తెలియజేసేందుకు సిద్దంగా ఉన్నారని అన్నారు.బాధ్యత గల ప్రతిపక్ష పార్టీగా ప్రభుత్వంతో కొట్లాడి ప్రజా సంక్షేమాన్ని ప్రజలకు అందించాల్సిన బాధ్యత బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలతో పాటు కాలనీలలో ప్రజా సమస్యలను ప్రజా ప్రతినిధుల వద్దకు తీసుకువచ్చి ప్రజలకు అండగా నిలవాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. కాబట్టి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించి రానున్న జిహెచ్ఎంసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా మరో మారు రెపరెపలాడే విధంగా పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన జిహెచ్ఎంసి కార్పొరేటర్లు, మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మధిరలో పట్టపగలే దొంగలు హల్ చల్..

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్
ప్రతినిధి..మంద అశోక్






కారులో వచ్చి చోరీలకు పాల్పడుతున్న దొంగలు.నిన్న పట్టపగలే మూడు ఇళ్లల్లో చోరికి యత్నం ఆత్కూర్లో లక్ష్మన్నర చోరీ మడుపల్లి లో రెండు లక్షల విలువ చేసే బంగారం,రూ 30 వేల రూపాయలు చోరీ..!మదిర టౌన్ లో ఆర్టీసీ డిపో వెనక గల శ్రీనగర్ కాలనీలో రెండు ఇళ్లల్లో చోరీ కి యత్నం..సీసీ కెమెరాల్లో రికార్డ్ అయిన దృశ్యాలు.మధిరలో పట్టపగలు దొంగలు బీభత్సం సృష్టించారు. నిన్న ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పలు గృహాల్లో చోరీ చేసేందుకు ప్రయత్నం చేశారు. ఈ విషయం సీసీ కెమెరాలు నమోదయింది. ఉదయం 11 గంటలకు మధిర శ్రీ నగర్ కాలనీలో రెండు ఇళ్లల్లో చోరీకి ప్రయత్నం చేశారు. ఆ తర్వాత ఆత్కూర్లో ఒక ఇంట్లో చొరబడి లక్ష్మన్నర చోరీ చేశారు. ఆ తర్వాత మడుపల్లి లో వేమిరెడ్డి నారాయణరెడ్డి ఇంట్లో త్వరపడి రెండు లక్షల రూపాయలు విలువ చేసే బంగారం 30000 రూపాయలు నగదు చోరీ చేసినట్లు బాధితులు తెలిపారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సమావేశం

**రైతుల పండుగ ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ నవంబర్ 29**




గండీడ్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో పిఎసిఎస్ చైర్మన్ గిరిమోని లక్ష్మీనారాయణ అధ్యక్షతన. ప్రభుత్వం చేపట్టిన రైతుల పండుగ సందర్భంగా సమావేశం నిర్వహించి. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఒక సంవత్సరం పూర్తి కావస్తున్న సందర్భంగా ప్రభుత్వం తలపెట్టిన సంక్షేమ పథకాల గురించి. గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ. మా ప్రభుత్వం చేతల ప్రభుత్వం.వరి ధాన్యం కొనుగోలు.సన్న వడ్లకు 500 రూ బోనస్.2 లక్షల లోపు రైతులకు రుణమాఫీ.2 లక్షల లోపు మిగిలిపోయిన సుమారు 41 వెయ్యి రైతులకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లోని.మిగిలిపోయిన రైతులకు. నవంబర్ 30 తారీఖున అమిస్తాపూర్ సభలో ముఖ్యమంత్రి.గౌ.శ్రీ రేవంత్ రెడ్డి అనౌన్స్ చేయనున్నారని. అదేవిధంగా. డిసెంబర్ మాసంలో ఎకరాకు 7500 రైతు భరోసా ఇస్తున్నారని.తెలిపారు.పిఎసిఎస్ చైర్మన్ గిరిమోని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ. రైతులందరూ.తమ వరి ధాన్యాన్ని. సహకార సంఘాల ద్వారా ప్రభుత్వానికి అమ్ముకోవడం వలన రైతులకు మేలు జరుగుతుందని. బయటో బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటే రైతులు నష్టపోతారని. ప్రభుత్వం సన్నబడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తుంది. ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు..మహ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేఎం నారాయణ మాట్లాడుతూ..ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలపడం మనందరి బాధ్యతగా భావించి. ప్రతి ఒక్కరూ ప్రజలకు సంక్షేమ పథకాల గురించి తెలియపరచాలని. సూచించారు. చాలామంది ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి తెలియజేయడం లేదు కనుక కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ గ్రామాలలో ప్రజలకు సంక్షేమ పథకాల గురించి వివరించాలని తెలిపారు. సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ రాబోయే స్థానిక సంస్థలలో విజయం చేకూర్చే విధంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలు పకడ్బందీగా. ప్రభుత్వ పథకాల గురించి. ప్రజలకు వివరిస్తూ పనిచేయాలని. కోరారు. రెండు మండలాల లోని ఎస్టి హాస్టల్. కేజీబీవీ స్కూల్ ను సందర్శించి. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో. గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి. మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే ఎమ్ నారాయణ.కమతం విష్ణువర్ధన్ రెడ్డి.వెన్నాచేడు మాజీ సర్పంచులు.పుల్లారెడ్డి. బి.గోపాల్మాజీ ఎంపిటిసి బాలయ్య. విష్ణువర్ధన్ రెడ్డి. ఏదుల శంకరయ్య. పిట్ల లింగయ్య. ఈసా బాస్రా. లక్ష్మారెడ్డి గూల్ల శివ. రైతుల పాల్గొన్నారు.

## డిసెంబర్ 1 వ తేదీ నుండి బిజెపి ఆధ్వర్యంలో జరిగే బైక్ ర్యాలీని విజయవంతం చేద్దాం

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు
విష్ణువర్ధన్ రెడ్డి
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో







బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వైపల్యాలను ఎండగడుతూ నియోజకవర్గంలో బైక్ ర్యాలీలు, ప్రెస్ మీట్ లు బహిరంగ సభలు నిర్వహించాలని తెలపడం జరిగింది.అందులో భాగంగానే బిజెపి ముఖ్య నాయకుల సమావేశం దేపల్లి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో ఏబీ కాంప్లెక్స్ లో,నిర్వహించడం జరిగింది.ఈయొక్క సమావేశానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందె బాబయ్య రావడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం వైపల్యాలను ఎండగడుతూ నియోజకవర్గం మొత్తం బైక్ ర్యాలీలు, బహిరంగ సభలు ఏర్పాటుచేసి ప్రజలకు తెలియజేయాలని అన్నారు.డిసెంబర్ 1 వ తేదీ నుండి 5 వ తేదీ వరకు చేపడుతున్న కార్యక్రమానికి భవిష్యత్ ప్రణాళికను ఏర్పాటు చేసుకొని పని విభజన చేసుకొని విజయవంతం చేద్దామని అన్నారు.అందె బాబయ్య మాట్లాడుతూ అతి త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు డిసెంబర్ 1 వ తేదీ నుండి 5 వ తేదీ వరకు పూర్తి చేసుకొని స్థానిక సంస్థల ఎన్నికలపై పూర్తి స్థాయి లో ద్రుష్టి పెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్లమెంట్ కో కన్వీనర్ అండాపురం నర్సింహా గౌడ్, జిల్లా నాయకులు వెంకటేష్ గుప్త, స్టేట్ కౌన్సిల్ సభ్యులు మనోహర్ రెడ్డి, బీజేవైఎం నాయకులు ప్యాట అశోక్, వెంకనోళ్ల వెంకటేష్, మల్ చలం మురళి,మరియు వివిధ మండలాల అధ్యక్షులు ఆపైస్థాయి నాయకులు పాల్గొనడం జరిగింది.

## కంప్యూటర్ లో అప్లోడ్ చేపిస్తున్న ఎన్యుమారేటర్

ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ నవంబర్ 29

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే లో భాగంగా గండీడ్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ ఆఫీస్ లో సర్వే పామ్స్ కంప్యూటర్ లో అప్ లోడ్ చేపిస్తున్న రుసుంపల్లి గ్రామ ఎన్యుమరేటర్ పగిడ్యాల్ బోరు కృష్ణయ్య కంప్యూటర్ ఆపరేటర్లు కర్రె మహేందర్, వేపూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.





# త్వరలోనే మారానున్న స్టేషన్ ఘనపూర్ రూపు రేఖలు

**ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి**



స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి రానున్న మెరుగైన విద్యా,వైద్య సేవలు...100పడకల అస్పత్రి, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్,డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణ స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే కడియం.డిసెంబర్ 15 లోగ టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలి.డిసెంబర్ చివరి వారంలో సీఎం రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా శంకుస్థాపనలు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని ఘనపూర్ మండల కేంద్రంలో నిర్మించనున్న 100పడకల అస్పత్రి,జఫర్ గడ్ మండలం కొనాయిచలంలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్,స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్, ఇంటిగ్రేటెడ్ వెజ్%ఒ% నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ స్థలాలను జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...100పడకల అస్పత్రి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో 100పడకల అస్పత్రి నిర్మాణానికి ఆర్టీసీ కి చెందిన 4ఎకరాల స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ఆర్టీసీ స్థలాన్ని అస్పత్రి నిర్మాణానికి బాధలయించారాని తెలిపారు.దీనికి సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అస్పత్రి నిర్మాణానికి సంబందించి అన్ని రకాల వసతులు ఉండే విధంగా డిజైన్ చేయాలని,నేషనల్ హైవే నుండి అస్పత్రికి వెళ్లే రోడ్డు,అంతర్గత సిసి రోడ్లు,డ్రైనేజి ని దృష్టిలో పెట్టుకొని ప్రతిపాదనలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.అస్పత్రి భవన నిర్మాణానికి 45.50కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని,వీలైనంత తొందరలో డిజైన్,ఎస్టిమేషన్ పూర్తి చేయాలని డిసెంబర్ 15లోగ టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్,జఫర్ గడ్ మండలం కొనాయిచలం గ్రామ రెవెన్యూ పరిధిలోని 21ఎకరాల స్థలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ ను నిర్మించనున్నట్లు తెలిపారు.అత్యాధునిక వసతులతో,కార్పొరేట్ స్థాయి హంగులతో ఏర్పాటు కాబోతుందని అన్నారు.200కోట్ల రూపాయలతో ఈ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మించనున్నట్లు వివరించారు. స్థలానికి సంబందించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని,డిజైన్,ల్యాండ్ లేవలింగ్ వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని వీలైనంత తొందరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఇంటిగ్రేటెడ్ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్,ఇంటిగ్రేటెడ్ డివిజనల్ ఆఫీస్ నిర్మాణానికి 26కోట్ల రూపాయలతో పరిపాలన అనుమతులు వచ్చాయని అన్నారు.పాత భవనాల కూల్చివేత,ల్యాండ్ లేవల్,అంతర్గత సిసి రోడ్లు,డ్రైనేజీ వంటి వాటిని కలుపుకొని ఎస్టిమేషన్ చేయాలని అన్నారు. డిసెంబర్ మొదటి వారంలోగా టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు అయిందని,వచ్చే విద్యా సంవత్సరం నుండే ప్రారంభించాలని తెలిపారు.డిగ్రీ కళాశాల నిర్మాణానికి స్థలాన్ని గుర్తించాలని,అలాగే కళాశాల ఏర్పాటుకు తాత్కాలిక భవనాన్ని సైతం గుర్తించాలని అన్నారు.ఫ్లైఓవర్ కుడి పక్కన ఉన్న స్థలంలో ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణానికి,ఎడమ పక్కన వెటర్నరీ అస్పత్రి నిర్మాణానికి సాధ్యసాధ్యలను పరిశీలించాలని సంబంధిత అధికారులును ఆదేశించారు.132/33%ఖఎ% సబ్ స్టేషన్ లో విద్యుత్ శాఖ డీఈ ఆఫీస్ నిర్మాణం తో పాటు 3సబ్ స్టేషన్ల నిర్మాణానికి సంబందించి టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు.విటన్నింటిని డిసెంబర్ చివరి వారం లేదా జనవరి మొదటి వారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు.కావున ఆలోపే డిజైన్,ఎస్టిమేషన్,టెండర్లు పూర్తి కావాలని స్పష్టం చేశారు.స్టేషన్ ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్ మెయిన్ కెనాల్ మారమ్మత్తులు,సిసి లైనింగ్ చేయడానికి ఈ నెల 27వ తేదీన 148.76కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ మెయిన్ కెనాల్ ద్వారా లింగాల ఘనపూర్,రఘునాథపల్లి,స్టేషన్ ఘనపూర్,జఫర్ గడ్ మండలాలకు రెండు పంటలకు సాగు నీరు అందించవచ్చని తెలిపారు.10ఏళ్ళు అధికారంలో ఉన్న కొంత మంది వ్యక్తులు అధికారులను నిందించే ప్రయత్నం చేస్తున్నారని,కలెక్టర్ స్థాయి అధికారులను నిందించడం దుర్మార్గమని అన్నారు.రాష్ట్రంలోనే అత్యధిక వరి ధాన్యం దిగుబడి,ధాన్యం కొనుగోలు జనగామ జిల్లాలో జరిగిందని,కొనుగోలు జరిగిన 3రోజుల్లోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం,బోనస్ అందించడం కలెక్టర్,అడిషనల్ కలెక్టర్ పనితీరుకు నిదర్శనమని అభినందించారు.ముఖ్యమంత్రి గారి ప్రత్యేక చొరవతోనే అభివృద్ధి పనులకు త్వరితగతిన అనుమతులు వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు నియోజకవర్గ ప్రజలు,అధికారుల సహకారం ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్,ఆర్డివో,డీపీవో,ఆర్అండ్ బీ ఎస్ఈ,ఎన్పీడిసిఎల్ డీఈ,పంచాయతీ రాజ్ ఈఈ, డీఈలు,ఏఈలు,ఇతర అధికారులు,నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకులాన్ని పరిశీలించిన బీపీ నాయక్

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్



పరిశుభ్రత వాతావరణం, మెరుగైన పౌష్టికాహారం, నాణ్యమైన విద్య ప్రభుత్వ ధ్యేయం విద్యార్థులను కన్నబిడ్డల వలే చూడాలి.గురుకులాల మేలుకొరకే డైట్ మరియు కాస్మోటిక్ చార్జీల పెంచిన ప్రభుత్వం విద్యార్థుల పైన రాజకీయం చేయడం విద్యా వ్యవస్థను నాశనం చేయడమే ప్రతిపక్షాలు రాజకీయాలకు వేరే అంశాలు ఎంచుకోవాలి. బోనకల్ మండల కేంద్రంలో గల పాఠశాలలను గురుకులాలను తనిఖీ చేయాలంటూ సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వారి పిలుపుమేరకు, స్థానిక మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ వసతి పాఠశాల కళాశాల మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించిన కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్ ఈ సందర్భంగా పాఠశాల కిచెన్, స్టోర్ రూమ్ లతో పరిసర ప్రాంతాలను, సదుపాయాలను పరిశీలించారు. మధ్యాహ్నపు వంటను పరిశీలించి, వంట మనుషులతో మాట్లాడి ప్రతిరోజు పాటిస్తున్న శుభ్రత పైన ఆరా తీశారు. అనంతరం పిల్లలందరితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకులాలతో విద్యార్థులతో ప్రతిపక్షాలు రాజకీయం చేస్తూ పిల్లల తల్లిదండ్రులలో అభద్రతాభావం కలిగించి గందరగోళాన్ని సృష్టిస్తున్నారని అన్నారు. ఇది మంచి సంప్రదాయం కాదని హితువు పలికారు. విద్యార్థులకు గురుకులాలకు ఉపయోగపడే విధంగా డైట్ మరియు కాస్మోటిక్ ఛార్జీలు పెంచి ప్రభుత్వం స్టూడెంట్ ఫ్రెండ్లీగా నడుచుకుంటే ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు కొందరు కుట్రలు పన్నుతున్నారని అందుకు కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు విషయాలను ప్రచారం చేస్తూ అతి పెద్ద నేరానికి పాల్పడుతున్నారు. వారి పట్ల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.స్థానిక పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యత బాగున్నాయని, రక్షిత మంచినీటి విషయంలో కొంతమేరకు మెరుగైన సదుపాయాలు అందించాల్సి ఉందని, ఇదే విషయాన్ని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లే విధంగా నివేదికలు తయారు చేస్తామని అన్నారు. అనంతరం పిల్లలతో పలు విషయాల మీద చర్చిస్తూ అధైర్య పడకుండా మధ్యాహ్న భోజనం చేయాలని ప్రశాంతత వాతావరణంలో చదువులు కొనసాగించాలని కోరారు. మిగతా గురుకులాలను పాఠశాలను పార్టీ నాయకులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తామని అన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:




సెంటినరీ బాపిస్ట్ చర్చ్ హనుమకొండ సంఘం కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున సెమీ క్రిస్మన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మరియు సీనియర్ పాస్టర్ రివరన్.డా.జీ.జె నిరంజన్ బాబు తో కలిసి వేదికను పంచుకున్న ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోసెస్ ఆనంద్ కుమార్,శ్రవణ్,పులి అనిల్,పాస్టర్ ఐజాక్, జాన్ మార్కండేయ,జోషప్ ప్రభాకర్,విజయ్ స్వరూప్,జాన్సన్ ప్రసాద్,కొరియన్,మైకేల్,మార్టిన్ రూతన్ ఈ సందర్భంగా వేదికను ఉద్దేశించి మోసెస్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ..మా ఆహ్వానాన్ని మన్నించి పిలువగానే వచ్చి సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఎమ్మెల్యే గెలిచిన తరువాత నాకు ఎప్పుడు కుడా కృతజ్ఞత అవకాశం రాలేదు ఓటు వేసి గెలిపించిన క్రైస్తవ్యులకు ప్రతి ఒక్కరికి ఈ వేదిక ద్వారా ధన్యవాదములు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన 11 నెలల్లోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి అండతో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మన జిల్లా కు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు అని అన్నారు.క్రైస్తవ్యుల యొక్క ప్రధాన సమస్యలు ఎమ్మెల్యే తెలుసు అని వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తారు అని అన్నారు.డిసెంబర్ 6 నాడు జిల్లా కలెక్టర్ తో మీటింగ్ ఉంది అని అందులో సమస్యలు పరిష్కారం అన్నే విధంగా చూస్తాం అని అన్నారు.ప్రజా ప్రభుత్వం లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని కోరారు.ఎమ్మెల్యే బాపిస్ట్ చర్చ్ నాయకులు,పాస్టర్స్,యూత్ సభ్యులు ఘనంగా సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సెమీ క్రిస్మస్ కేక్ కట్ చేసి ముందుగా అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## మాలల సింహగర్జన జయప్రదం చేయండి



**ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట నవంబర్ 29**

హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో డిసెంబర్ 1న హైదరాబాదులో జరిగే మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని మాల మహానాడు మండల నాయకులు పిలుపునిచ్చారు.వారు శుక్రవారం మాలల సింహ గర్జనకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేపట్టరాదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కుట్రలను భగ్నం చేయాలని కోరారు. మాలల అభ్యున్నతి కోసం జాతి కోసం ప్రతి ఒక్క మాల వ్యక్తి సభకు హాజరు కావాల్సిందిగా కోరారు. కొంతమంది నాయకులు తమ స్వలాభం కోసం వర్గీకరణ అనే అంశాన్ని తెరమీదకి తీసుకొచ్చి కుటిల రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ఎస్సీ ఉప కులాలను విడగొట్టి రాజకీయ పబ్బం గడపాలని చూస్తున్నారని అన్నారు. మండలంలోని మాలలు అందరూ ఏకమై సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బలిజే నరసింహరాములు, కాలేశ్వరం నరసింహ రాములు, కర్ణాకర్, సమ్మయ్య, సురేష్, సాంబరాజు, ప్రతాప్, వెంకట్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట నవంబర్ 29

హన్మకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రం సెంటర్ కూడలిలో బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ ఆధ్వర్యంలో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆమరణ నిరాహార దీక్ష చేసి నేటికీ 15ఏళ్లు పూర్తయిన సందర్భంగా దీక్షా దివస్ లో భాగంగా బిఆర్ఎస్ నాయకులు కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా కొమ్ముల శివ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ అహర్నిశలు కృషి చేశారని ఆంధ్ర పాలకులు చేస్తున్న దోపిడీని పసిగట్టి మన నీళు నిధులు నియామకాలు ఆంధ్ర ప్రజలు ఏ విధంగా దోచుకు తింటున్నారు అని గుర్తించి 2001లో టిఆర్ఎస్ పార్టీని ఆవిర్భవించి 14 సంవత్సరాల సుదీర్ఘ పోరాట చేసి 2009 నవంబర్ 29 కేసీఆర్ ఆమరణ నిరాహారదీక్షకు పూనుకొని కాంగ్రెస్ ప్రభుత్వం మెడలోంచి సోనియా గాంధీ చేత ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ప్రకటన డిసెంబర్ 9 చేయించిన ఘనత కేసీఆర్ కు దక్కుతుంది అని తెలంగాణ రాష్ట్రాన్ని 2014 జూన్ 2న ప్రత్యేక రాష్ట్రంగా అవతరించి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి పది సంవత్సరాలు సుదీర్ఘంగా ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలతో కూడిన పాలన తెలంగాణ ప్రజలకు అందించారు కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పరిచిన రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలు అమలు చేస్తానని చెప్పి ఇప్పటివరకు ప్రజలకు చేసింది ఏమి లేదని ఎద్దేవా చేశారు ఇకనైనా మాయ మాటలు మరచి ప్రజాపాలన చేయాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షులు పొడి శెట్టి గణేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బలిజ నరసింహారాములు,ఎం డి రాజ్ మహమ్మద్, కోలామచ్చం, మారపల్లి నమిత సదానందం, నమ్తి బాజీ అశోక్,గజ్జి రమేష్ పొడిశెట్టి శివ,గుండారపు మహేందర్, కుతాటి రమేష్, మిరగుత్తి కర్ణాకర్ జిల్లా యూత్ నాయకులు పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి, అరకిల్ల వెంకట్, బాసాని సాంబమూర్తి, పురాణం రమేష్,ఎండి రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# విజయ వంతంగా వక్తృత్వ పోటీలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన సిఐ రాజు వర్మ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సమాజంలో అంతరించి పోతున్న మానవత్వ విలువలను పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో మార్పు తీసుకు రావాలనే లక్ష్యంతో మీకోసం మేమున్నాం టీమ్ ఆధ్వర్యంలో చర్ల మండల స్థాయి లో సామాజిక సేవలు బిమానవత్వ విలువలు బిమన భాగస్వామ్యం అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు.చర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన ఈ పోటీల్లో మండలం లో 13 పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు.పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు చర్ల సీఐ రాజు వర్మ మొదటి బహుమతి ప్రదానం చేశారు.ద్వితీయ బహుమతి ని చర్ల యంపీడీఓ ఈదయ్య, తృతీయ బహుమతి మీకోసం మేమున్నాం కమిటీ తరపున మురళి, ప్రకాష్, ఆంజనేయులు, అంద చేశారు. కన్సోలేషన్ బహుమతి ని పున్నం రామకృష్ణ, భవ్య లు అందచేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన సీఐ రాజు వర్మ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల చదివే నాటి నుంచే ఓ లక్ష్యం పెట్టుకుని చదువుతో పాటు క్రీడల్లో, సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు.ఎవరైనా యూపీఎస్ పరీక్షలకు సిద్ధం అవుతారో వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.పలువురు వక్తలు మీకోసం మేమున్నాం సహాయక కమిటీ ఆధ్వర్యంలో నిరహిస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు.ఈ సమావేశంలో మీకోసం మేమున్నాం కమిటీ చైర్మన్ నీలి. ప్రకాష్, అరవింద్, గొట్టిపాటి.శ్రీనివాస్ లు పాల్గొన్నారు.వక్తృత్వ పోటీలకు డీపీ దాస్ లక్ష్మణ్, కొంగూరు.నరసింహారావులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

# వరంగల్ లో ఘనంగా దీక్షదివస్ సంబురాలు

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



వరంగల్ తూర్పు లోని నాని గార్డెన్స్ లో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అధ్యక్షతన జరిగిన దీక్షదివస్ కార్యక్రమం.ప్రత్యేక ఆకర్షణగా నిలిచినా కేసీఆర్ భారీ కటౌట్. పాలాభిషేకంతో కెసిఆర్ కి ధన్యవాదములు తెలిపిన ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి,మాజీ మంత్రి దయాకర్ రావు,మాజీ ఎమ్మెల్యేలు నన్నపునేని నరేందర్,పెద్ది సుదర్శన్ రెడ్డి,చల్లా ధర్మారెడ్డి.కళాకారుల ధూంధాం,కేసీఆర్ గారి జీవిత చరిత్ర, అతిధుల స్పీచ్ లతో దద్దరిల్లిన సమావేశం ప్రాంగణం.దీక్షదివస్ సందర్భంగా వరంగల్ నాని గార్డెన్స్ లో ఈ రోజు ఘనంగా దీక్షదివస్ కార్యక్రమం నిర్వహించారు.అమరవీరులకు నివాళులు అర్పించిన తెలంగాణ తల్లికి పూలమాల వేసి కేసీఆర్ భారీ కటౌట్ పాలాభిషేకం,పూలభిషేకం చేసి కార్యక్రమం ను ప్రారంభించారు.ఈ కార్యక్రమం కు దీక్షదివస్ వరంగల్ ఇంచార్జ్ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ముఖ్య అతిథిగా మరియు ప్రత్యేక ఆహ్వానితులుగా మాజీ మంత్రి దయకర్ రావు,మాజీ ఎమ్మెల్యేలు నన్నపునేని నరేందర్,పెద్ది సుదర్శన్ రెడ్డి,చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు.ఈ విధంగా నరేందర్ మాట్లాడతూ తెలంగాణ తెచ్చిన మహానుభావుడు బిఆర్ఎస్ పార్టీ అంటానే ప్రజల పక్ష పార్టీ ఆనాడు తెలంగాణ ఉద్యమం లో ఎన్ని కేసులు పాలై ఈ రోజు రాష్ట్రం సాధించుకున్నాం. రానున్న రోజుల్లో కూడా ప్రతి కార్యకర్తకు గులాబీ జెండా తోడుగా అండగా వుంటది,ఇప్పుడు ఉన్నా ప్రతి కార్యకర్త నిజమైన నీఖరసైనా కార్యకర్త పార్టీ పదవులు పొంది పార్టీ కి నష్టం చేసి పోయిన నాయకులు ఈ రోజు వల్ల పరిస్థితి ఎలా ఉందో వారికే అర్థం అవుతుంది.ఈ రోజు ఇంత మంది నా బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల మధ్య ఈ కార్యక్రమం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది అని నరేందర్ పేర్కొన్నారు.

# తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌నే కనుమరుగు చేయాలని చూసింది

నేడు పాలమూరు జిల్లాలో జరిగే రైతు సదస్సు బహిరంగ సభను విజయవంతం చేయాలి.కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



దీక్షా దివాస్ పేరుతో గత రోజులను గుర్తు చేసుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ ఎద్దేవా చేశారు.గతంలో తెలంగాణను ఇచ్చిన కాంగ్రెస్‌ను కనుమరుగు చేయాలని బీఆర్ఎస్ చూసిందని, అందుకోసం బీజేపీతో కలిసిందని మండిపడ్డారు. కేవలం రాజకీయ ప్రయోజనం తప్పితే ప్రజా ప్రయోజనం, రాష్ట్ర ప్రయోజనం లేని బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. అమరుల త్యాగాలను మరచిన బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఓడించారని దుయ్యబట్టారు. లగచర్ల ప్రజల అభిప్రాయం మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గడం ద్వారా ప్రజా ప్రభుత్వం ఎట్లా ఉంటదో చూపిస్తుందన్నారు. బీఆర్ఎస్ పాలనలో భూసేకరణ పేరుతో ఎంతమంది రైతుల ఉసురు పోసుకున్నారో ప్రజలకు తెలుసన్నారు. ప్రజల మనసులు తెలుసుకోకుండా పాలన చేయడం..ప్రతిపక్షంలో ఉద్యమకారులమనిపించుకోవడం, మళ్లీ అవకాశమొస్తే ఏ విధంగా దోచుకోవాలనే ఎత్తుగడతోనే బీఆర్ఎస్ పనిచేస్తుందని ప్రజలు గ్రహించారని మీ ఎత్తుగడలు ఇక పనిచేయవన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించేందుకే, సోనియాగాంధీ ఆకాంక్షల సాధనకు సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న కృషికి సహకరించాలని, లేదంటే బీఆర్ఎస్ కాలగర్భంలో కలిసిపోక తప్పదన్నారు.నేడు పాలమూరు జిల్లాలో జరిగే రైతు సదస్సు బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు బల్మూర్ మండలం నుంచి రైతులు,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అయన అన్నారు.

# 18 వ మహా పడిపూజ కరపత్రం ఆవిష్కరణ






## ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మండలంలోని పీపల్ పహాడ్ గ్రామములో శ్రీ రంగనాథ స్వామి అయ్యప్ప సేవా సమితి సన్నీ దానంలో 18 వ మహా పడిపూజ కార్యక్రమం 12/12/2024 గురువారం రోజున ఉదయం 8 గంటలకు నిర్వహించ బడునని సేవా సమితి వారు తెలియజేశారు.18 వ మహా పడి పూజ కార్యక్రమం కలకొండ శ్రీనివాస్ గుప్తా నిర్వహిస్తున్నారని సేవా సమితి వారు తెలియ జేశారు.మహా పడిపూజ కార్యక్రమములో అయ్యప్ప స్వాములు పాల్గొని స్వామివారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించగలరని గురు స్వామి కలకొండ శ్రీనివాస్ గుప్త తెలియజేశారు. అదేవిదంగా మహా పడిపూజా కార్యక్రమం కరపత్రం గురు స్వాముల ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో పీపల్ పహాడ్ సన్నిధానం గురు స్వాములు నల్లెంకి శ్రీనివాస్ గౌడ్ గురు స్వామి గట్టు మల్లేష్ గురు స్వామి టేకుల దామోదర్ రెడ్డి గురుస్వామి నల్లెంకి శేఖర్ గురుస్వామి చిదిగుళ్ల లింగస్వామి గౌడ్ బద్దం మహేందర్ రెడ్డి గుణముని రవి నందగిరి వెంకటేష్ కాంసెట్టి సంతోష్ శిల్వేరు సాయి తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండగ లో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలి



/ ముత్యాల నాగరాజు మండల వ్యవసాయ అధికారి చౌటుప్పల్
ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్

తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ప్రతిష్టత్మకంగా 28,29 మరియు 30 తేదీలలో రైతుల పండగను మన పండుగ తెలంగాణ పండుగగా వ్యవసాయ ప్రదర్శనల ద్వారా అమిస్తాపూర్ మహబూబ్ నగర్ జిల్లాలో జరుగుతుంది.30వ తేది చౌటుప్పల్ నుండి ఉదయం 6గంటలకి బస్టాండ్ దగ్గర నుండి బస్ బయల్దేరుతుంది కావున ఆసక్తి గల రైతులు ఉచితంగా బస్సులో అమిస్తపూర్ మహబూబ్ నగర్లో జరిగే వ్యవసాయ ప్రదర్శనశాలను సందర్శి%శీ%చవచ్చు.అదే విధంగా 30వ తేది మధ్యాహ్నం 3 గంటలకి తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి రైతు పండుగ మహసభను అమిస్థాపూర్ మహబూబ్ నగర్ జిల్లా నుండి ప్రస్తావిస్తారు.కావున ఇట్టి కార్యక్రమాన్ని కుంట్లగూడెం రైతువేదిక నందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా (దృశ్య శ్రవణ మాధ్యమం) ప్రజా ప్రతినిధులు రైతులతో వ్యవసాయానికి సంంధించిన పలు అంశాలపై చర్చిస్తారు. కావున ఈ కార్యక్రమాన్ని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చౌటుప్పల్ మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు కోరారు.

ఇట్లు
ముత్యాల నాగరాజు
మండల వ్యవసాయ అధికారి
చౌటుప్పల్జి

# సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి



/సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ )ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిసెంబర్ 30వ తేదీన నల్లగొండలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య అన్నారు. చౌటుప్పల్ సిపిఐ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన సిపిఐ భారత స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ పరాయి పాలనకు వ్యతిరేకంగా దేశ స్వాతంత్రం కోసం అనేకమంది వీరులను ఉద్యమంలో నడిపిన చరిత్ర సిపిఐ పార్టీ ది అని అన్నారు. నైజాం నిరంకుశ పాలనను అంతమొందించుటకు తెలంగాణ పోరాటం ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగినదని అన్నారు..పేద ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు ఎత్తిపడుతూ ప్రజా పోరాటంలో ముందున్న పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలలో పోరాటాలలో అనేకమంది తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటాలు చేశారని, అనేక పార్టీలు వస్తూ పోతూ ఉంటాయని కమ్యూనిస్టు పార్టీ మాత్రం శాశ్వతంగా నిలిచిపోతుందని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి పగిళ్ల మోహన్ రెడ్డి కొండూరి వెంకటేష్ రోషనగారి అంజయ్య కాకి పాండు టంగుటూరి రాములు దొడ్డి నరసింహ బద్దుల సుధాకర్ సంగపంగా బుచ్చయ్య కుంటి పాపయ్య కడవేరి కౌసల్య దాసరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి ప్రతినిది నవంబర్ 29 (ప్రజాగొంతుక) :



భర్త వేధింపులు భరించలేక మహిళా ఆత్మహత్య చేసుకున్న

ఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ లోని చోటుచేసుకుంది . ఈ ఘటనకు సంబంధించి ఆమె సోదరుడు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్రవంతి (35) భర్త నర్సింగ్ రావుతో కలిసి చందానగర్ పరిధిలోని శంకర్ నగర్ లో నివాసం ఉంటుంది. గత కొన్నాళ్లుగా ఆమె భర్త నర్సింగరావు ఆమెను వేధింపులకు గురిచేస్తున్నాడు.దీంతో మనస్తాపానికి గురైన స్రవంతి గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది.ఆత్మహత్యకు ముందు ఆమె సోదరుడు సుధీర్ కి ఫోన్ చేసింది.అతను డ్రైవింగ్ లో ఉండడంతో స్రవంతి కాల్ ను లిఫ్ట్ చేయలేదు. అనంతరం సుధీర్ తిరిగి మూడు సార్లు కాల్ చేసిన లిఫ్ట్ చేయలేదు. అయితే అప్పటికే స్రవంతి ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం అందడంతో సుధీర్ ఘటనా స్థలానికి చేరుకుని తన కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. తన బావ నర్సింగ్ రావు వేధింపులు తాళలేక తన సోదరి ఆత్మహత్యకు పాల్పడినట్లు సుధీర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఘటనా స్థలానికి చేరుకున్న చందానగర్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు స్రవంతి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న చందానగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## బిఆర్ఎస్ నాయకులు చేస్తుంది దీక్ష దివాస్ కాదని దొంగ దీక్ష అని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:

శుక్రవారం సంగెం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...బిఆర్ఎస్ నాయకులు సెంటిమెంట్ రాజకీయాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.నిరాహార దీక్ష పేరుతో ఫ్లూయిడ్స్ దీక్ష చేసి అద్భుతంగా నటించి ప్రజలను మోసం చేసిన దొంగ కెసిఆర్ అని తెలిపారు.దొంగ దీక్షతో ఉద్యోగాలను రెచ్చగొట్టి యువతను బలిదానాల వైపు నడిపిన దుర్దినమని,ఆత్మబలి దానాలు చేసిన బిడ్డలకు కనీస గుర్తింపు లేకుండా పోయిందని తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు చేసుకోండి

కొడాలి శ్రీనివాస్ ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ఉపాధ్యక్షులు కొడాలి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆయన దుమ్ముగూడెం మండలంలో పర్యటించి మండలంలో కొనసాగుతున్న పార్టీ సభ్యత్వ నమోదును పరిశీలించి, మొదటి దశ సభ్యత్వ నమోదుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా గతంలో పార్టీలో పని చేసి సభ్యత్వ నమోదు చేసుకున్న అభిమానులు, కార్యకర్తలు వారి యొక్క సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకొని, కొత్త సభ్యులను కూడా చేర్పించి తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకురావాలని అభిమానులను కోరారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు కొమరం దామోదర రావు, కోనేరు రాము పార్టీ సీనియర్ నాయకులు, పాతూరి ప్రసాద్,, శ్రీ నివాస్ రావు, డి.వెంకటేశ్వర్లు, దండుగుల రాధాకృష్ణ, కెల్లా వేణు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత.

వలిగొండ నవంబర్ 29 ప్రజా గొంతుక ప్రతినిధి.



వలిగొండ మండలం లోని మొగిలిపాక గ్రామానికి చెందిన శ్యామల నర్సింహా అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సతి రెడ్డి పరామర్శించి మృతదేహానికి పూలమాలవేసి.శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం బాధిత కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మొగిలిపాక రాంబాబు యాస నిశాకర్ రెడ్డి, యాస అంజిరెడ్డి, వెలిసోజు నరేంద్ర చారీ, మహంకాళి సిద్దయ్య, శ్యామల వెంకటేష్, చెన్నారం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ



గోపాల్ పేట్ :- గ్రామాల్లో జరిగిన ఉపాధి పనులపై నేటి నుంచి సామాజిక తనిఖీలు చేస్తామని మండల ఏపీవో నరేందర్ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆయన ఉపాధి సిబ్బందితో సమావేశమై తనిఖీపై చర్చించారు. 2023 - 24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పనులను మీద సామాజిక తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు ఉపాధి పనుల్లో ఖర్చు చేసిన 5 కోట్ల 69 లక్షల రూపాయల సంబంధించిన తనిఖీలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ నాయక్ ఏపీ కర్ణాకర్ ఎస్.ఆర్.పి మత్తయ్య పంచాయతీ కార్యదర్శిలు టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలుడు అదృశ్యం.



ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 29: చిక్కిరి శ్రీకాంత్

మైనర్ బాలుడు 16 సంవత్సరాల అదృశ్యమైన ఘటన మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.మహేశ్వరం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోళ్ల పడకల్ గ్రామం మహేశ్వరం మండలం రంగారెడ్డి జిల్లా కి చెందిన పుల్లమొల్ల జంగమ్మ వైఫ్ ఆఫ్ లేట్ రామచంద్రయ్య,వయస్సు: 48 సంవత్సరాలు,కులం:మాదిగ,వృత్తి లేబర్,ఫోన్ నెంబర్:6309287355 కుమారుడు పుల్లమొల్ల చరణ్ కుమార్(పుల్లమల్ల శివకుమార్)వయస్సు:16 సం,గత సంవత్సరం 9వ తరగతి పూర్తి చేసాడు,తరువాత తన చదువుకు స్వస్తి చెప్పి గ్రామంలోని తిరుగుతూ ఉన్నాడు.పదిహేను రోజుల క్రితం సుమారు 10:00 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లి ఇంకా తిరిగి రాలేదు.వివరాలు 5'అడుగుల ఎత్తు,బ్రౌన్ కాంప్లెక్స్,ఓవల్ ముఖం,గోధుమ రంగు చొక్కా మరియు నలుపు రంగు ప్యాంటు ధరించి అతను తెలుగు భాష మాట్లాడగలడు.ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహేశ్వరం పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్.....

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:




ఓరుగల్లు వాసులకు మరో విభజన హామీని నెరవేర్చిన కేంద్ర ప్రభుత్వం...వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 45 వ డివిజన్ పరిధిలోని అయోధ్య పురంలో కేంద్ర ప్రభుత్వం నిర్మించబోయే రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ప్రాంతాన్ని పరిశీలించి,అనంతరం మడికొండ చౌరస్తాలో గౌరవ భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి,అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్.ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ..కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ప్రకటించడం చాలా సంతోషంగా ఉంది,ప్రస్తుతం నిర్మిస్తున్న రైల్వే వ్యాగన్ మ్యానుఫ్యాక్చర్ యూనిట్ ను అప్ గ్రేడ్ చేసి కోచ్ ఫ్యాక్టరీ గా మారుస్తూ ఉత్తర్వులు జారీ చేయడం వల్ల వేలాది మందికి ప్రత్యక్షంగా,పరోక్షంగా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు రానున్నాయి,ఇప్పటికే గిరిజన వర్సిటీ ఏర్పాటు చేసిన కేంద్రం ప్రభుత్వం తాజాగా కోచ్ ఫ్యాక్టరీ ని కూడా మంజూరు చేయటం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.ఈ కార్యక్రమంలో క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ధర్మారావు,మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు,తక్కల్లపల్లి రాజేశ్వరరావు,మహబూబాబాద్ మాజీ ఎంపీ సీతారాం నాయక్,జలగం రంజిత్,కరుణాకర్,వెంకట్రావు,గడ్డం మహేందర్,పిట్టల రమేష్,దువ్వ నవీన్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిజం కోర్సు కు ఎన్నికైన మోత్కూర్ సురేష్.

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్



వికారాబాద్ జిల్లా దోమ మండలం మోత్కూరు గ్రామానికి చెందిన 5 న్యూస్ రిపోర్టర్ 2024 -26 కు సంబంధించినపొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ బాచుపల్లి లో మాస్ కమ్యూనికేషన్ జర్నలిజంకు ఎంట్రెన్స్ రాయడం జరిగింది. ఈ ఎంట్రన్స్ లో గత నెల రోజుల క్రితం రిసల్ట్ విడుదల చేసి, కౌన్సిలింగ్ జరిగింది. కౌన్సిలింగ్లో తనకి సీటు రావడం వల్ల అడ్మిషన్ అయ్యారు. మాస్ కమ్యూనికేషన్ జర్నలిజం( ఎం సి జె ) రెండు సంవత్సరాల కాల వ్యవధి ఉంటుందని సురేష్ తెలిపారు. ఇందులో ముఖ్యమైన అంశాలను నేర్చుకోవడం సమాజానికి ఉపయోగపడాలనేదే తన లక్ష్యం అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి ఈ జర్నలిజం అని సురేష్ తెలిపారు. జర్నలిజంలో సీటు రావడం తనకు చాలా సంతోషమని తెలిపారు. ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవడానికి ప్రయత్నం చేస్తానని భవిష్యత్తులో మంచి జర్నలిస్టుగా ఎదగాలంటే, ఈ జర్నలిజం కోర్సు పూర్తి చేయాలని ఉద్దేశంతో సీటు సాధించానని సురేష్ గారు తెలిపారు. తనకు %జ%5 న్యూస్ లో 6 సంవత్సరాల అనుభవం ఉందని చెప్పారు. ఇంకా నేర్చుకోవాల్సింది చాలా ఉందని, ఈ కోర్సు చేయడం వల్ల తనకు అనుభవం కలుగుతుందని కూడా తెలిపారు. గత ఆరు సంవత్సరాల నుండి తనకు సహకరించిన రాజకీయ నాయకులకు, గ్రామ, మండల, తాలుక, జిల్లా ప్రజలకు, తనతో ఉంటున్న విలేకరులకు, మీడియా మిత్రులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మీ సపోర్ట్ , సహకారం ఇదే విధంగా భవిష్యత్తులో కూడా ఉండాలని ఆశించారు సురేష్...

## భాదితురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



గోపాల్ పేట్ :- మండల కేంద్రంనికి చెందిన పలుస బాలమ్మ (79) ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి మండలాల ఇంచార్జ్ సత్య శీలా రెడ్డి తెలుపగా వారు ఎమ్మెల్యే మెగా రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అభయ హస్తం ద్వారా బాధితులు కుటుంబానికి 5000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న, కేతేపల్లి వెంకటయ్య, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్, బ్యాదరి శాంతయ్య, కొంకలి వెంకటేష్, కర్రోళ్ల శ్రీ రాములు, సామెలు, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులు

ప్రజాగొంతుక న్యూస్ /చౌటుప్పల్



పులిమామిడి రమాదేవి ఎస్ఏ ఇంగ్లీష్ జెడ్ పి హెచ్ ఎస్ తంగడపల్లి ఉద్యోగ విరమణకార్యక్రమం పాఠశాల లో జరిగినది. ఈ కార్యక్రమం పాఠశాల జిహెచ్ఎం డి భార్గవి అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథి గా స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీ శైలం ఎంఈఓ గురువరావు నోడల్ అధికారి నర్సింగరావు మాజీ పి ఆర్టియు అధ్యక్షులు మోటే సత్తయ్య మాజీ నల్గొండ అధ్యక్షులు కోమటి రెడ్డి నర్సింహారెడ్డి కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ కె శివ కుమార్ పి ఆర్ టి యు మండల అధ్యక్షులు కె.ఆర్ మాధవరెడ్డి కార్యదర్శి శెట్టి శ్రీనివాస్ క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు పి సురేందరరెడ్డి జి ఏ ఆర్ గౌరవధ్యక్షులు నర్సయ్య నాయకులు శంకరరెడ్డి, శ్రీరాములు రవికుమార్ వెంకటయ్య ప్రసాద్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు రమాదేవి ని ఘనంగా సన్మానించారు. 28 సంత్సరాలు గా విద్యార్థుల కు సెవలందించి ఎంతో మంది భావిభారత పౌరులనందించారాని కొనియాడారు. ఉపాధ్యాయులే సమాజానికి మార్గదర్శికులని దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటుందని కుల మతాలు లేని సమాజాన్నిఉపాధ్యాయులే నిర్మిస్తారని అతిథులు తెలియజేశారు.

## చెరువులో గుర్తు తెలియనివ్యక్తి మృతి

శేరిలింగంపల్లి ప్రతినిది నవంబర్ 29 (ప్రజాగొంతుక) :



చెరువులో పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి ఎస్సై నాగేశ్వర్ రావు తెలిపిన వివరాల ప్రకారం.. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి తండా చెరువులో మృతదేహం పడి ఉన్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో మృతదేహాన్ని వెలికి తీశారు. మృతుడి వయస్సు సుమారు 30 నుంచి 40 సంవత్సరాల మధ్యలో ఉంటుందని, రౌండ్ నెక్ క్రీమ్ కలర్ టీ-షర్ట్, కాకి కలర్ ప్యాంట్ ధరించి ఉన్నాడని, కుడి చేతికి సిల్వర్ కలర్ కడియం, ఎడమ చేతికి రబ్బర్ బ్యాండ్ ఉన్నట్లు తెలిపారు. మృతదేహం ముఖం, మోచేతులపై చెరువులో చేపలు తిన్నట్లు కనిపిస్తోందని, అతడి ఎత్తు 5.5 అడుగులు ఉంటుందని తెలిపారు. అయితే ఈత కోసం వెళ్లి మృతి చెందాడా..? లేక ఎవరైనా హత్య చేసి చెరువులో పడేశారా..? అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఎవరికైన మృతుడి ఆచూకీ తెలిస్తే చందానగర్ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని కోరారు.

## గ్రామపంచాయతీ బిల్డింగ్ నిర్మాణానికి 20 లక్షల రూపాయలు మంజూరు

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



మధిర మండల పరిధిలోని రొంపి మళ్ల గ్రామపంచాయతీ బిల్డింగ్ నిర్మాణానికి 20 లక్షల రూపాయల నిధులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఒకప్పుడు మల్లారం పంచాయతీలోని భాగంగా ఉన్న రొంపిమళ్ల నూతన పంచాయతీలగా రూపాంతరం చెందింది. గ్రామపంచాయతీ భవనం లేక ఇబ్బంది పడుతున్న గ్రామస్తుల సౌకర్యార్థం అడిగిన వెంటనే మధిర నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క 20 లక్షల రూపాయలను మంజూరు చేయడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయటం పట్ల ఆ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాసరావు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు.

# ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల నూతన కమిటీ మరియు మహాజన సోషలిస్ట్ పార్టీ నూతన కమిటీ

పెంట నోళ్ళ నరసింహ మాదిగ ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 29 చిక్కిరి శ్రీకాంత్



మహాజన నేత మంద కృష్ణ మాదిగన్న ఆదేశాల మేరకు ఈరోజు మహేశ్వరం మండల ఇంచార్జ్%శ్రీ% లు బక్కని రవి మాదిగ, బుర్ర రవి మాదిగ గారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంట నోళ్ళ నరసింహ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగాల్ల బాబు మాదిగ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్టగల్లా ప్రసాద్ మాదిగ గారు హాజరై మహేశ్వరం నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ నిర్వహించడం జరిగిందిఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండలం నూతన కమిటీఅధ్యక్షులు : ఎర్ర గణేష్ మాదిగ అదికారప్రదినితి అదిరాల స్వామి మాదిగ,ఉపాధ్యక్షులు: మచంపల్లి మల్లేష్ మాదిగ కార్యదర్శి కొంగారి భిక్షపతి మాదిగ, నియమించడం జరిగిందిమహాజన సోషలిస్ట్ పార్టీ ( ఎం ఎస్ పి ) మహేశ్వరం నూతన కమిటీ అధ్యక్షులుగా : ఎర్ర కృష్ణ మాదిగ ఉపాధ్యక్షులు: నదికూడ అర్జున్ మదిగ గాలను నియమించడం జరిగింది త్వరలో పూర్తి కమిటీని ప్రకటిస్తాం.ఈ కార్యక్రమంలో తొంట జంగయ్య మాదిగ, ఎర్ర నవీన్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, తొంట రవి మాదిగ, అర్జున్ మాదిగ, జగన్ మాదిగ మాదిగా ఎంప్లాయిస్ ఫెడరేషన్, శంకరయ్య మాదిగ, రాకేష్ మాదిగ, పోట్టగల బాలరాజ్ మాదిగ, ఏర్ర రాజు, ఎర్ర సంజీవ, ఎర్ర శేఖర్, సురేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు

# రైతు సంక్షేమం, అన్నదాతల అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ ప్రజాప్రభుత్వంకప్పాటి పాండురంగా రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 29 చిక్కిరి శ్రీకాంత్



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం శుక్రవారం విలేఖరులకు అందిజేసిన పత్రికా ప్రకటనలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, మీడియా కోఆర్డినేటర్ కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా నిలిచేలా వారి సంక్షేమం, అభ్యున్నతికి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే వివిధ పథకాల కింద రూ.54,280 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చుచేసింది అని తెలిపారు. “అధికారం చేపట్టిన వెంటనే రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేసింది. కేవలం 27 రోజుల్లోనే దాదాపు 22.22 లక్షల మంది రైతుల కుటుంబాలకు దాదాపు రూ.17,869 కోట్ల రుణమాఫీ చేసింది. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు పథకాన్ని నిరాటంకంగా కొనసాగించింది. ఉచిత విద్యుత్తుకు ఈ ఏడాది రూ.10,444 కోట్లు సబ్సిడీ కింద చెల్లించింది. అధికారం చేపట్టిన తొలి మూడు నెలల్లోనే రైతుభరోసా నిధులను పంపిణీ చేసింది.యాసంగి సాగుకు పెట్టుబడి సాయంగా ఎకరానికి రూ.5 వేల చొప్పున మొత్తం 1,57,51,000 ఎకరాలకు రూ.7,625 కోట్లను 69,86,519 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. పంటలు నష్టపోతే రైతులకు పరిహారం అందేలా పంటల బీమా పథకాన్ని పునరుద్ధరించింది. ప్రీమియం చెల్లించేందుకు రూ.1,300 కోట్లు కేటాయించింది. ఎవరైనా రైతులు ఏ కారణంతో మరణించినా రూ.5 లక్షల బీమా పరిహారం బాధిత కుటుంబానికి అందిస్తోంది. రైతు బీమాకు ప్రీమియం కింద రూ.1,455 కోట్లు చెల్లించింది. గత యాసంగి సీజన్‌లో దాదాపు 9 లక్షల మంది రైతుల నుంచి రూ.10,547 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేసింది. వారికి కేవలం మూడు రోజుల్లోనే డబ్బులు చెల్లించింది. ప్రస్తుత వానాకాలం సీజన్ నుంచి సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో ఆయా రకాల సాగు పెరిగింది. వానాకాలం సీజన్‌లో 66.77 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయగా గతంలో ఎన్నడూ లేనివిధంగా 153 లక్షల టన్నుల దిగుబడి వచ్చింది. రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించేందుకు, వారితో అధికారులు నేరుగా మాట్లాడి క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకునేందుకు రైతు నేస్తం పథకాన్ని ప్రభుత్వం అమలు చేసింది అని పాండురంగా రెడ్డి తెలిపారు.

# విజయవంతంగా ముగిసిన మాథ్స్ టాలెంట్ టెస్ట్






గణితంలో ప్రతిభ చూపే విద్యార్థి అన్ని రంగాల్లో ముందు ఉంటాడు.... మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య...
ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

బోనకల్ మండల స్థాయిలో 10వ తరగతి చదివే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బోనకల్ మెయిన్ రోడ్ లోని బోనకల్ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మాథ్స్ టాలెంట్ టెస్ట్ విజయవంతంగా ముగిసిందని టీఎంఎఫ్ బోనకల్ మండల టాలెంట్ టెస్ట్ కన్వీనర్ గంటెల ఝాన్సీ రాణి తెలిపారు.గణిత టాలెంట్ టెస్ట్ కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఈఓ దామాల పుల్లయ్య మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచి గణితంపై మక్కువ పెంచుకొని అభ్యాసం చేస్తే భవిష్యత్తు అంతా విజయాల బాట పట్టవచ్చని పేర్కొన్నారు. అనంతరం టాలెంట్ టెస్ట్ కన్వీనర్ ఝాన్సీ రాణి మాట్లాడుతూ టాలెంట్ టెస్ట్ విజయవంతం చేసిన గణిత ఉపాధ్యాయులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ టాలెంట్ టెస్ట్ కు ప్రత్యేక అబ్జర్వర్ గా విచ్చేసిన జడ్.పి.హెచ్.ఎస్ బోనకల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గోపీచంద్ ఆధ్వర్యంలో ఎటువంటి లోటుపాటు లేకుండా విజయవంతంగా ముగిసిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి ఎం ఎఫ్ బోనకల్ మండల యూనిట్ సభ్యులు కొమ్ము శ్రీనివాసరావు రామారావు, పద్మ,తదితరుల పర్యవేక్షణలో విజవంతంగా ముగిసింది. విజేతలకు 500,200,100 రూపాయల ఆర్థిక సహకారమును గణిత ఉపాధ్యాయులు ఆచార్యులు అందించగా పాల్గొన్న ఉపాధ్యాయులకు అల్పాహారాన్ని బ్రాహ్మణపల్లి గణిత ఉపాధ్యాయు రాలు పద్మ అందించడం జరిగింది. టాలెంట్ టెస్ట్ విజేతల వివరాలు.ప్రభుత్వ పాఠశాలలు ఇంగ్లీష్ మీడియం విభాగంలో ప్రథమ స్థానం – వై సాయి జస్వంత్ జడ్పీహెచ్ఎస్ బోనకల్ ద్వితీయ స్థా నం– పి శ్రీవల్లి జడ్పీహెచ్ఎస్ రావినూతల కన్సోలేషన్ – జి ఉమాశ్రీ జడ్పీహెచ్ఎస్ బ్రాహ్మణపల్లి ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియం విభాగంలో.ప్రథమ స్థానం – జస్వంత్ జడ్పీహెచ్ఎస్ చిరునోముల ద్వితీయ స్థానం – కే వెంకట శివ జడ్పీహెచ్ఎస్ చిరునోముల కన్సోలేషన్ – బి ఉష్ఠశ్రీ జడ్పీహెచ్ఎస్ మోటమర్రిగురుకుల పాఠశాలల విభాగంలో ప్రథమ స్థానం – ఎం జె పి స్కూల్ నుండి బి తేజ ఈ కార్యక్రమలో పాల్గొన్న వివిధ పాఠశాల గణిత ఉపాధ్యాయులు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలను సందర్శించిన మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్

ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల విద్యాసంస్థల కార్యదర్శులు, ఉన్నతాధికారులు ఏం చేస్తున్నట్లు – శ్రీరాములు అందెలప్రభుత్వాలు మారుతున్నాయి కానీ విద్యావ్యవస్థ మాత్రం మారడం లేదు – శ్రీరాములు అందెల
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 29 చిక్కిరి శ్రీకాంత్



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్నటువంటి కందుకూరు మండల గురుకుల పాఠశాలను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, నిత్యం ఏదో ఒక గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారంతో కొందరు, అనారోగ్యంతో ఇంకొందరు, మరి కొందరు ఆత్మహత్యకు పాల్పడుతూ మరణిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలో 51 విద్యార్థులను పొట్టన పెట్టుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, గురుకులాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రత్యేకంగా సమీక్షించాలి, క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలను తెలుసుకొని తక్షణమే పరిష్కరించాలి, ప్రతి గురుకులాలలో మంచినీటి సరఫరా కోసం ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయాలి, స్నానపు గదులు, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచేలా ఆదేశించాలి. జిల్లాలో ఉన్నటువంటి అన్ని గురుకుల పాఠశాలలకు జిల్లా కలెక్టర్ స్థానికంగా ఉన్నటువంటి నాయకులతో కలిసి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని శ్రీరాములు కోరారు. అనంతరం ప్రిన్సిపల్ తమ గురుకుల పాఠశాల యొక్క ఇబ్బందులను, పరిస్థితులను శ్రీరాములుకి తెలియజేశారు ఎన్నిసార్లు జిల్లా కలెక్టర్ కి, అడిషనల్ కలెక్టర్ కి, మున్సిపల్ కమిషనర్ కి విన్నపించిన తమ సమస్యలు తీరడం లేదని ప్రిన్సిపల్ తన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి గారు, కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్ గారు, సహకార బ్యాంకు డైరెక్టర్లు పెత్తుల పుల్లారెడ్డి, తోట ప్రతాప్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు రామ్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, మంత్రి మహేష్ ముదిరాజ్, జిల్లా బీజేవైఎం నాయకులు ఇల్లందుల సాయి సంతోష్, యాతం వెంకటేష్, కీసర శ్రీకాంత్ రెడ్డి, గడ్డం శ్రీకాంత్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, పవన్ కుమార్, ప్రవీణ్ గౌడ్, మల్లెల మహేందర్, శివప్రసాద్ బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# నూతన సాంకేతిక వ్యవస్థ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి.

వార్షిక తనిఖీల్లో భాగంగా చిలిపి చేడ్ పోలీస్ స్టేషన్ తనిఖీ. జిల్లా ఎస్పీ శ్రీ. డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్.
ప్రజా గొంతుక (మెదక్ ప్రతి నిధి)చిల్పచేడ్ :




ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని జిల్లా ఎస్పీ. డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్ గారు సూచించారు. ఈ రోజు వార్షిక తనిఖీ లో భాగంగా చిలిపి చేడ్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ .డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్, మాట్లాడుతూ,శాంతి భద్రతలు కాపాడటంలో బ్లూ కోట్స్ సిబ్బంది ముందుండి డయల్ 100 కాల్స్ పై తక్షణమే స్పందించాలని సమాజంలో శాంతి భద్రతలు కాపాడటంలో బ్లూ కోట్స్ సిబ్బంది తక్షణమే స్పందించి బాధితలకు న్యాయం చేయాలనిఅలాగే సిసి కెమెరాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ అన్ని గ్రామాల మరియు పట్టణ ప్రజలు, ప్రజా ప్రతినిధులు ముందుకు వచ్చి తమ గ్రామాలలో విధిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సిసి కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని, బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చుని అన్నారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి, మరియు పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణ0లో 5%౦% అమలు చేసిన తీరును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5%నా% విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాల ను తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రజలతో సత్సంబంధాలను, మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరగాలపై వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ సిఐ శ్రీ.జాన్ రెడ్డి, చిలిపి చేడ్ ఎస్.ఐ. శ్రీ.నర్సింలు , పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోనీ ముఖ్యమంత్రి అధికారులు ...?

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



ఈనెల 30న రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్,పిడిఎస్ యూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే ప్రభుత్వ పాఠశాలల బందును విజయవంతం చేయండి.పాఠశాలల బందు పోస్టరు విడుదల చేసిన విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థుల ప్రాణాలు పోతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులు పట్టించుకోవడంలేదని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు శుక్రవారం రోజున ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ పిడిఎస్యు విద్యార్థి సంఘల ఆధ్వర్యంలో హనుమకొండ నగరంలోని రాంనగర్ లోనీ ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో వామపక్ష విద్యార్థి సంఘాల సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి ప్రణీత్ పి డి ఎస్ యు రాష్ట్ర నాయకురాలు కావ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత నెల రోజుల నుండి ఫుడ్ ఫాయిజన్ తో విద్యార్థుల ప్రాణాలు పోతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతుందన్నారు విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకుండా దొడ్డు బియ్యంతో నాశరకమైన కూరగాయలతో భోజనం పెడుతున్నారన్నారు గురుకుల,సంక్షేమ హాస్టల్లు,జిల్లా పరిషత్,ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాపితంగా విద్యార్థులు ఫుడ్ ఫయిజాన్ తోఅస్వస్థకు గురవుతున్నారు.వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి అలాగే ఫుడ్ ఫాయిజన్ తో మృతి చెందిన విద్యార్థుల మృతి కూడా ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఈనెల సెప్టెంబర్ 30న జరిగే రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ పాఠశాలల బంద్ ను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు విద్యార్థులకు పాఠశాలల యజమాన్యాలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు స్టాలిన్ పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు వినయ్ అరుణ్ బాలకృష్ణ వంశీ పవన్ శ్రీపతి వినయ్ పవన్ కళ్యాణ్ జస్వంత్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# అధికారం ఎవరికి శాశ్వతం కాదు అధికార మదంతో వేధించే వారికి బుద్ధి చెప్తాం






బి ఆర్ఎ.స్ కార్యకర్తలు మరొకసారి ప్రజల పక్షాన పోరాటానికి సిద్ధం కావాలి దీక్ష దివస్ స్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్ దివాకర్ రావు దుర్గం చిన్నయ్య ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా

శుక్రవారం బిఆర్ఎస్ నిర్వహించిన స్వరాష్ట్ర కలను నిర్దేశించిన రోజు దీక్షా – దివస్ కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దీక్ష దివస్ కార్యక్రమాలలో ముందుగా 'కేసీఆర్ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దీక్షకు దిగిన కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసినారు ఉద్యమంలో అసువులు బాసిన తెలంగాణ ఉద్యమ అమరవీరుల చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మంచిర్యాల జిల్లా ఇన్చార్జి తుల ఉమా ముఖ్య అతిథిగా హాజరైనారుఅనంతరం జిల్లా బి ఆర్ ఎస్ అధ్యక్షు బాల్క సుమన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ఏప్రిల్ 27, 2001న గులాబీ జెండాను ఎగరవేసిన నాయకులు కేసీఆర్ తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని మలుపు తిప్పి, ఉద్యమ చరిత్రపై చెరిగిపోని సంతకం చేసిన మహానాయకులు నవంబర్ 29, 2009న కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజు.స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే శుభదినం.ఆనాడు కేసీఆర్ సచ్చుడో…తెలంగాణ తెచ్చుడో" అని తెగువ కనబరిచిన నాయకుడికి కోట్ల మంది ప్రజలు ముక్త కంఠంతో అండగా నిలబడ్డారు.అప్పుడున్న సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో ప్రతి వర్గం, ప్రతి మనిషి బతుకు ఛిద్రం అయ్యింది.మళ్లీ ఈ రోజు అవే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అవే నిర్బంధాలు, అవే అణచివేతలు, అవే దుర్భర పరిస్థితుల నేపథ్యం కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కనిపిస్తున్నాయి.ఆనాడు ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన స్ఫూర్తితో నేడు మళ్లీ రెండు జాతీయ పార్టీల మెడలు వంచాల్సిన పరిస్థితి ప్రతి పౌరునిపై ఉంది.కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే తెలంగాణ మళ్లీ అదే అంధకారమనే పరిస్థితి వచ్చింది. ఒక్క వర్గం కాదు.. సంపన్న వర్గాల నుంచి అట్టడుగు వర్గాల వరకు అందరూ బాధపడుతున్నారు.అందుకే దీక్షా దివస్ నుంచి స్ఫూర్తి పొంది.. కాంగ్రెస్ కబంధహస్తాల నుంచి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను కాపాడుకోవటానికి మరో సంకల్ప దీక్ష చేపట్టాల్సిన తరుణం ఆసన్నమైంది.ఈ రోజు ప్రజలంతా కేసీఆర్ నాయకత్వాన్ని, ఆ నాటి పాలనను కోరుకుంటున్నారు. దాని కోసం పార్టీ శ్రేణులు కలిసికట్టుగా ముందుకు వెళ్లాల్సిన సందర్భం.తెలంగాణపై కేసీఆర్ ఏ విధంగా చెరగని ముద్ర వేశారో మళ్లీ గుర్తు చేసుకుంటూ.. రెండు జాతీయ పార్టీలకు బుద్ధి చెప్పేందుకు కదం తొక్కుదాం.కాంగ్రెస్ పార్టీకి ప్రజల పక్షాన ఆలోచన లేదు. నిర్బంధం నియంతృత్వం మీద ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదు.రాష్ట్రంలో విధ్వంసం తప్ప వికాసం లేదు. జిల్లాలో విద్వేష రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు.బీఆర్ఎస్ కార్యకర్తలు అందరూ మరొకసారి ప్రజల పక్షాన పోరాటానికి సిద్ధం కావాలి. కొమురం భీం చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రజల కోసం బలమైన గొంతుకగా నిలవాలి.ఒకప్పుడు కల్లోలిత ప్రాంతంగా ఉన్న మంచిర్యాల జిల్లాలో పదేళ్లు ప్రశాంతమైన పరిపాలన అందించాం. ఇప్పుడు జిల్లాలో సబండ వర్గాల ప్రజలు బిక్కుబిక్కుమంటూ బ్రతుకుతున్నారు.అధికారం ఎవరికి శాశ్వతం కాదు. అధికార మదంతో వేధించే వారికి బుద్ధి చెప్తాం.స్థానిక సంస్థల ఎన్నికలకు జిల్లా పార్టీ శ్రేణులు అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తులా ఉమా మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు బెల్లంపల్లి మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు

## 18సంవత్సరాలుగా నిస్వార్థంగా సేవలందిస్తున్న రెండవ ఏఎన్ఎంలను బేషరతుగా రెగ్యులరైజ్ చేయాలి



రెండవ ఏఎన్ఎం పోస్టుల పెంచాలి ప్రిపరేషన్ సెలవులు ఇవ్వాలిరంగారెడ్డి జిల్లా వైద్య అధికారి వెంకటేశ్వరరావు కలిసి వినతి పత్రం అందజేసినఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, ఏఎన్ఎం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సువర్ణ,ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో

రంగారెడ్డి జిల్లా వైద్య అధికారి వెంకటేశ్వరరావు వారిని శుక్రవారం శివరాంపల్లిలోని కార్యాలయంలో కలిసి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, ఏఎన్ఎం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సువర్ణ, కార్యదర్శి జయమ్మ కలిసి వినతిపత్రం అందజేశారు.డిసెంబర్ 2 నుండి 28 వరకు రెండవ ఏఎన్ఎంలు రాత పరీక్షలకు ప్రిపరేషన్ సెలవులు ఇవ్వాలని సూచించారు,ప్రస్తుతం ఉన్న పోస్టులను పెంచడం ద్వారా మరింత మంది అభ్యర్థులకు అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.పోటీ పరీక్షల ప్రక్రియకు సంబంధించిన ప్రశ్నలు వృత్తికి అనుగుణంగా ఉండాలని అభ్యర్థించారు.పర్వతాల మాట్లాడుతూ,18 సంవత్సరాలుగా నిస్వార్థంగా సేవలందిస్తున్న రెండవ ఏఎన్ఎంలను బేషరతుగా రెగ్యులరైజ్ చేయాల్సిన ప్రభుత్వమే ఇప్పుడు రాత పరీక్షలు నిర్వహించడం అన్యాయం అని విమర్శించారు."45 సంవత్సరాలు దాటిన అభ్యర్థులు పోటీ పరీక్ష రాయడం కష్టం. వారి అనుభవాలను పరిగణనలోకి తీసుకుని రాత పరీక్షల పద్ధతిని సవరిస్తే న్యాయం జరుగుతుంది" అని తెలిపారు.వృత్తిలో అనుభవం, కష్టసాధన ఆధారంగా రెండవ ఏఎన్ఎంలకు పద్ధతులు సులభతరం చేయాలని, రాత పరీక్షల్లో వృత్తి సంబంధిత అంశాలు మాత్రమే అడగాలని సూచించారు.ఇప్పటికే బాధిత ఏఎన్ఎంలు ఈ విధానంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం మెరుగైన నిర్ణయం తీసుకోవాలని,కోరుతున్నారు.ఈ అంశంపై సానుకూలంగా స్పందించి, రైతు, ప్రజా సంక్షేమంతో పాటు ఉద్యోగుల హితం కోసం ప్రభుత్వ చర్యలు అవసరం అని నాయకులు అభిప్రాయపడ్డారు. పోటీ పరీక్షలను సులభతరం చేస్తూ, వృత్తి స్థాయిని పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆశాభావం వ్యక్తమైంది.

## డిసెంబర్ 7 లోపు స్మశాన వాటిక విరాళాలు వాపస్ ఇవ్వాలి

మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావుకు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు గడువు
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల శుక్రవారం గోదావరి




నదీ తీరంలో స్మశాన వాటిక నిర్మాణం పేరుతో వసూలు చేసిన విరాళాలను తిరిగి ఇవ్వాలని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావుకు పరోక్షంగా హితవుపలికారు. డిసెంబర్ ఏడవ తేదీ లోపు ఎవరి డబ్బులు వారికి తిరిగి చెల్లించాలని గడువు ఇచ్చారు. శుక్రవారం రోడ్డు విస్తరణ పనులను పరిశీలించి వ్యాపారస్థులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, స్మశాన వాటిక నిర్మాణం కోసం అనేక మంది నుంచి సుమారు 90 లక్షల చందాలు వసూలు చేసి నెలలు గడుస్తున్నాయన్నారు. స్మశాన వాటిక నిర్మించలేని నేత వసూలు చేసిన విరాళాలను దాతలకు తిరిగి ఇవ్వడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని నిలతీశారు. ఏడవ తేదీ లోపు దాతల డబ్బులు తిరిగి ఇవ్వకపోతే 8,9 తేదీల్లో చందాలు వసూలు చేసిన వారిపై, మధ్య వర్తులుగా ఉన్న వారిపై ప్రజలు పోలీసులకు ఫిర్యాదు చేస్తారని హెచ్చరించారు. అంతే కాకుండా లక్షకు రెండు లక్షలు జరిమానా రూపంలో వసూలు చేస్తామని స్పష్టం చేశారు. లక్ష దాతలకు మిగతా లక్ష కొత్తగా ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న వైకుంఠ దామంకు విరాళంగా ఇస్తామని తెలిపారు. ఎన్ని శక్తులు అడ్డుకోవాలని చూసిన మంచిర్యాల నియోజకవర్గ ము అభివృద్ధి, సంక్షేమం ఆగబోదని తేల్చిచెప్పారు. ప్రతిపక్షాలు అభివృద్ధి ని చూసి ప్రశంసించాలి తప్ప అసత్య ప్రచారం చేసి పరువు తీసుకోవద్దని సూచించారు. రెండేళ్లలో 20 ఏండ్ల అభివృద్ధి ని చూపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆరెస్ పార్టీలను ప్రజలు తిరస్కరించారని ఎద్దేవా చేశారు. అవును బీఆరెస్ జెండాలు తీయించాంకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న సంధర్భంగా అధికారికంగా సంబరాలు జరుపుకుంటున్న తరుణంలో బీఆరెస్ పార్టీ జెండాలు ఏర్పాటు చేయడం సహేతుకం కాదని ప్రేమ్ సాగర్ రావు అన్నారు. మంచిర్యాల, నస్పూర్ పురపాలక సంఘాల పరిధిలో డివైడర్లు, సర్కిళ్ల వద్ద , రోడ్డు పక్కల జెండా తోరణాలు, జెండాలను ఉద్దేశ్యపూర్వకంగా ఏర్పాటు చేశారని ఆరోపించారు. పది రోజులపాటు విజయోత్సవ సంబరాలు జరుపుకుంటున్నామని అందుకు ఏర్పాట్లు చేసుకున్నామని అన్నారు. పోలీస్, మున్సిపల్ అధికారుల అనుమతి లేకుండా జండాలు ఏర్పాటు చేయడంతో అధికారులు వాటిని తొలగించారని చెప్పారు. అనంతరం స్మశాన వాటిక నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.

## మరో ఉద్యమానికి సిద్ధం..! మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరం నియోజకవర్గం

శంషాబాద్ దీక్షా దివస్ కార్యక్రమానికి హాజరు
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 29 చిక్కిరి శ్రీకాంత్



దీక్షా దివస్ … నవంబరు 29న బీఆర్ఎస్ జరుపుకునే దీక్షా దివస్ మలి దశ తెలంగాణ ఉద్యమాన్ని కీలక మలుపుతిప్పి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు బాటలు వేసిన రోజని, మరో మారు దీక్ష దివస్ తో మరోసారి పోరాటానికి సిద్ధమై కేసీఆర్ ప్రభుత్వాన్ని మూడోసారి తెచ్చేందుకు యుద్ధానికి సిద్ధమేనని మహేశ్వరం నియోజకవర్గ ప్రజలు తెలిపారు. శంషాబాద్ దీక్షా దివస్ కార్యక్రమం సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం నుండి తదితర ప్రాంతాల నుండి పలువురు యువకులు పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరయ్యారు. స్థానిక మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పిలుపుమేరకు దీక్షా దివస్ కార్యక్రమం విజయవంతం అయిందని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' అని నినాదమిచ్చి రాష్ట్ర సాధన కోసం మృత్యువును సైతం ముద్దాడేందుకు కేసీఆర్ తెగించిన రోజు దీక్ష దివస్ అని.. తెలంగాణ ప్రజలే శ్వాసగా, తెలంగాణ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా ఉద్యమం సాగించి.. స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన సందర్భం అని.. ఇన్నేళ్ళు గడిచినా ఆ నాటి పరిస్థితులు ఇంకా తమ ముందు కదలాడుతూనే ఉన్నాయని.. కేసీఆర్ చిత్తశుద్ధి, నిబద్ధత వల్లే రాష్ట్రం సాధ్యమైందని పేర్కొన్నారు. గత పది ఏళ్లలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకొచ్చారని కెసిఆర్ నాయకత్వాన్ని రాష్ట్ర ప్రజలు మరోసారి బలపరిచేందుకు సిద్ధంగా ఉన్నారని ప్రతి గులాబీ సైనికుడు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ నేతృత్వంలో నియోజకవర్గంలో రాజలేని పోరాటాలకు సిద్ధం అవుతున్నామని పేర్కొన్నారు..

## రైతు వేదికలో నిర్వహించు రైతు పండుగకు రైతులకు ఆహ్వానము.

**ప్రజా గొంతుక(మెదక్ ప్రతినిధి):**

తేదీ 30- 11- 2024 రోజున రైతు పండుగ మహబూబ్నగర్ జిల్లాలో నిర్వహించడం జరుగుతున్నది. ఈ రైతు పండుగకు గౌరవనీయులైన మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు హాజరై మధ్యాహ్నం నాలుగు గంటలకు రైతులను ఉద్దేశించి మాట్లాడుతారు.ఇట్టి లైవ్ ప్రోగ్రామ్ను రాష్ట్రం లోని అన్ని రైతు వేదికల ద్వారా టెలికాస్ట్ చేయబడుతుంది, కావున మెదక్ జిల్లా గౌరవ ప్రజాప్రతినిధులకు మరియు రైతులందరికీ ఇట్టి ప్రోగ్రామ్కు పెద్ద సంఖ్యలొ హాజరవుటకు ఆహ్వానం పలుకుతూ సంబంధిత మండల రైతు వేదికల లో నిర్వహించు రైతు నేస్తం మరియు ఈ రైతు పండుగకు తేదీ 30 - 11 - 2024 మధ్యాహ్నం 1-30 గంటలకు సంబంధిత మండల రైతు వేదికకు హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను,మన జిల్లా నుండి 15 మండలాలు,15 బస్సు ల ద్వారా 750 రైతులు మహబూబ్నగర్ తరలిస్తున్నట్లు చెప్పారు.కూల్చారం ,కౌడిపల్లి ,చిలిచేడు నర్సపూర్ 2,శివంపేట ,తూప్రాన్ శంకరంపేట్ ,రామాయంపేట పాపన్నపేట ,అల్లదుర్గ్ రేగోడ్ , 21 రైతు వేదిక లో లైవ్ స్ట్రీమింగ్ నిర్వహించబడునని చెప్పారు,గోవింద్జిల్లా వ్యవసాయ అధికారి.మెదక్.

## జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా సుమారు రూ: 19 లక్షల ,86,750/- రూపాయల విలువ గల ఆల్ప్రాజోలం 3 కిలోల 988 గ్రాములు, ఎండు గంజాయి 455.293 -కిలోల, గంజాయి చాక్లెట్లు 33 కిలోల 450 గ్రాములు దహనం.

అసాంఘీకకార్యకలాపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం జిల్లా వ్యాప్తంగా స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసుల ద్వారా విస్తృత స్థాయిలో తనిఖీలు.జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిధి)





శుక్రవారం జిల్లా ఎస్.పి,.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్, జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్ లలో నమోదైన 12 కేసుల్లో నిందితుల నుండి సీజ్ చేసిన ప్రభుత్వ నిషేధిత ఆల్ప్రాజోలం 3 కిలోల 988 గ్రాములు, ఎండు గంజాయి 455.293 -కిలోలను, గంజాయి చాక్లెట్లు 33 కిలోల 450 గ్రాములు యన్.డి.పి.యస్. చట్ట ప్రకారం న్యాయస్థాన అనుమతి తీసుకుని, న్యాయాధిపతుల ముందు కేసు ప్రాపర్టీని యఫ్.యస్.ఎల్. కొరకు శాంపిల్ తీసి మిగిలిన మొత్తాన్ని జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు తేది: 29.11.2024 నాడు సంగారెడ్డి జిల్లాలోని పాశమైలారం పారిశ్రామిక వాడలలోని మెడీకేర్ పరిశ్రమలో ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ దహనం చేయడం జరిగిందని, దహనం చేసిన నిషేధిత ఆల్ప్రాజోలం మరియు గంజాయి, గంజాయి చాక్లెట్లు విలువ సుమారు 19 లక్షల ,86,750/- రూపాయలు ఉంటుందని జిల్లా ఎస్.పి. .డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్, వివరించారు. జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్, మరియు కమిటీ సభ్యులైన అదనపు ఎస్పీ అడ్మిన్, ఎస్.మహేందర్ , సాయుధ ధల డిఎస్పీ,. రంగ నాయక్, డీసీఆర్బీ సిఐ శ్రీ.మధు సూదన్ గౌడ్ , మెదక్ రూరల్ సిఐ, రాజశేఖర్ రెడ్డి, మెడీకేర్ పరిశ్రమ మేనేజర్ శివారెడ్డి గార్ల ఆధ్వర్యంలో ఇట్టి దహనం చేయడం జరిగింది,ఈ సందర్భంగాస ఎస్ పి మాట్లాడుతూ.. యన్.డి.పి.యస్. యాక్ట్ లోని నియమ నిబంధనల ప్రకారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదు చేయనడిన 12 కేసులలో నిల్వ ఉన్న ఆల్ప్రాజోలం మరియు గంజాయి, గంజాయి చాక్లెట్లు ఈ రోజు దహనం చేయడం జరిగిందని తెలియజేసారు. కొందరు అక్రమార్జనలో భాగంగా అక్రమ ఆల్ప్రాజోలం తయారీ, గంజాయి సాగు, విక్రయిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి దించుతున్నారన్నారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం జిల్లా వ్యాప్తంగా స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసుల ద్వారా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని, హెచ్చరించారు. ఇకపై మత్తుకు బానిసలై గంజాయి లాంటి మత్తు పదార్ధాలను సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని హెచ్చరించారు

## రైతు పండుగలో పాల్గొన్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



ప్రజా పరిపాలన విజయోత్సవ వేడుకల రెండవ రోజు రైతు పండుగలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ పండుగకు ముఖ్య అతిథులుగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి,హాజరయ్యారు.రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు,లాభదాయకమైన పంటలు గురించి అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.మూడు రోజుల పాటు జరిగే ఈ పండుగలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఆదర్శ రైతులు పంచుకున్న అనుభవాలు రైతులకు,ఉపయుక్తమయ్యాయి.పండుగలో పంటల ఉత్పత్తిని మెరుగుపరచడం, వ్యవసాయ రంగ అభివృద్ధిపై చర్చలు,నిర్వహించారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ద్వారా రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా మద్దతు అందిస్తుందని హామీ ఇచ్చారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకోసం ఆధునిక సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావడంలో ప్రభుత్వ ప్రయత్నాలను వివరించారు.నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నీటిని సమర్థవంతంగా వినియోగించుకుని రైతులు పంట దిగుబడులను పెంచుకోవాలని,సూచించారు.కార్యక్రమంలో,పాల్గొన్నవారు,మండల అధ్యక్షులు కృష్ణా రెడ్డి, చలివేంద్రంపల్లి రాజు, నాయకులు చంద్రశేఖర్, గోవర్ధన్ గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమం రైతులలో ఉత్సాహం నింపుతూ, వ్యవసాయ రంగంలో అభివృద్ధి దిశగా కొత్త మార్గాలు చూపించేలా నిలిచింది.

## కుష్టు వాది గ్రహస్తుల గుర్తింపు అవగాహన కార్యక్రమం....

శరీరంపై వచ్చే మార్పులను గుర్తించాలి.. ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 29 /భద్రాద్రికొత్తగూడెం జిల్లా





రామవరం )వ్యాధిని గుర్తిస్తే ప్రభుత్వ సహకారంతో చికిత్స అందించాలి...శరీరం పై వచ్చే మార్పులను గుర్తించి ప్రభుత్వ సహాయంతో చికిత్సను అందించేందుకు కృషి చేయాలని డిప్యూటీ పారామెడికల్ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు శుక్రవారంకొత్తగూడెం పట్టణంలో రామవరం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జాతీయ కుష్టు వ్యాధి గుర్తింపు అవగాహన సదస్సును నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఐ వెంకటేశ్వర్లు డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 02-12-2024 నుండి 15-12-2024 14 రోజులపాటు కుష్టువాది గ్రస్తుల గుర్తింపును ఇంటింటి సర్వే చేపట్టనున్నారని ఎవరైనా వ్యాధికి గురైఉంటే తగిన చికిత్సను ప్రభుత్వ సహకారంతో పూర్తి వైద్యం అందిస్తామని అన్నారు. ఇంటింటి సర్వే చేస్తున్నటువంటి ఆశా వర్కర్లు ఏ ఎన్ ఎం నర్సులు ప్రతి ఒక్కరూ సర్వే నిర్వహించే సమయంలో వ్యాధిని ఎలా గుర్తించాలి శరీరం పైన ఏ విధమైనటువంటి మార్పులు జరుగుతాయో నిర్ధారణ ఏ విధంగా జరపాలని సూచించారు. 15 రోజులపాటు ఇంటింటి సర్వే నిర్వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో హెడ్ నర్స్ శంకరమ్మ సూపర్వైజర్ శ్రీనివాస్ ఏఎన్ఎం మరియు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## మండల స్థాయి గణిత శాస్త్ర ప్రతిభ పోటీలు

ప్రజాగొంతుక,చౌడాపూర్:





విద్యాశాఖ ఆదేశానుసారం డిసెంబర్ 22వ తేదీన,గణితశాస్త్ర దినోత్సవం సందర్భంగా చౌడాపూర్ మండల స్థాయి గణిత శాస్త్ర ప్రతిభ పోటీ పరీక్ష ను మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరికల్ లో నిర్వహించడం జరిగింది.ఈ పోటీ పరీక్షలో మండలంలోని ఆరు ఉన్నత పాఠశాలలకు చెందిన 30 మంది ఇంగ్లీష్ మీడియం,తెలుగు మీడియ%శీ% విద్యార్థులు పాల్గొన్నారు.మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుక్రవారం రోజున మండల రెవెన్యూ అధికారి వెంకటాచారి మరియు మండల విద్యాధికారి రామ్ చందర్ బహుమతులు అందజేశారు. తెలుగు మీడియం కు మొదటి బహుమతి మరికల్ పాఠశాలకు చెందిన శివలింగం,రెండవ బహుమతి చాకల్ పల్లి పాఠశాలకు చెందిన శ్రీజ,మూడవ బహుమతి కొత్తపల్లి పాఠశాలకు చెందిన ఇందు.ఇంగ్లీష్ మీడియం కు మొదటి బహుమతి చౌడాపూర్ పాఠశాలకు చెందిన విష్ణు మోహన్, రెండవ బహుమతి మరికల్ పాఠశాలకు చెందిన విశాల్,మూడవ బహుమతి కొత్తపల్లి అశ్రమ పాఠశాలకు చెందిన ఉమేష్ పవార్ బహుమతులు అందుకున్నారు.ఈ సందర్భంగా మండల రెవెన్యూ అధికారి వెంకటాచారి మరియు మండల విద్యాధికారి రా%శీ%చందర్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ భారతదేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త,గొప్ప మేధావి పది సంవత్సరాల వయస్సులోనే గణితం పట్ల ప్రతిభ కనబరిచారు.అందుకే ఆయన పుట్టిన రోజున గణిత శాస్త్ర దినోత్సవంగా జరుపుకుంటున్నాం.ఆర్యభట్ట,భాస్కరాచార్యులు తర్వాత అంతటి మేధావిగా చెప్పుకోదగ్గ వ్యక్తి శ్రీనివాస రామానుజన్.గణితాన్ని కష్టంతో కాకుండా ఇష్టంతో చేస్తే చాలా సులభంగా వస్తుంది.ప్రతి ఒక్కరికి గణితం ఎంతగానో ఉపయోగపడుతుంది.

ఆయన ఏప్రిల్ 26 -19 20 లో మరణించాడు.అలాంటి మహానుభావుల అడుగుజాడల్లో విద్యార్థులు నడుచుకొని మంచి స్థాయిలో ఎదగాలని తెలియజేశారు.వచ్చే వారం లో జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహిస్తారు.కనుక ఇంకా మంచిగా ప్రతిభ కనపరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సర్వమంగళ,ఉపాధ్యాయులు సరస్వతి,మల్లయ్య,రాజు,అంజిలయ్య,రమేష్,రాజేష్,శ్రీను,శశికాంత్,గోపాల్,మల్లప్ప,శైలజ ,వెంకటయ్య,హమ్మయ్య,పాండురంగ చారి,శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ చేసిన పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది

దీక్షా దివస్ కార్యక్రమానికి 45 వ వార్డు నుండి ర్యాలీ గా బయలుదేరిన బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన పోరాటం ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని



బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ అన్నారు. జిల్లా కేంద్రం లోని బతుకమ్మ చౌరస్తా వద్ద జిల్లా బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్ష దివస్ బహిరంగ సభకు సూర్యాపేట 45 వ వార్డు నుండి 100 మంది కార్యకర్తలతో ర్యాలీ గా బయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భంగా గండూరి కృపాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను చైతన్యవంతులను చేసి కెసిఆర్ మహోన్నతమైన ఉద్యమం నడిపించారని అన్నారు. 2009 వ సంవత్సరం నవంబర్ 29 వ తేదిన కెసిఆర్ చేసిన ఆమరణ దీక్షతో కేంద్రంలోని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై ప్రకటన చేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు కెసిఆర్ అలుపెరుగని పోరాటం చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కెసిఆర్ పదేళ్ల పాటు అభివృద్ధి పథంలో తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపి దేశంలోనే అత్యధిక ధాన్యం దిగుమతి అయ్యే రాష్ట్రం గా తెలంగాణ ను అభివృద్ధి చేశారని, కరెంటు కోతలు లేని రాష్ట్రం గా తెలంగాణను నిలబెట్టి, రైతులకు ఉచిత విద్యుత్ ను అందించిన ఘనత కెసిఆర్ దే అన్నారు. కెసిఆర్ పాలన తిరిగి రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు నూకల వెంకట రెడ్డి, పొన్నాల మట్టా రెడ్డి, మేడిగ రమేష్, రవ్వ రాంబాబు, గోపగాని పాపయ్య, పోతు సాగర్, తండు కృష్ణ, చిద్రాల భూపతి, ఎండి లతీఫ్, కుక్కడపు రాములు, కుక్కడపు భిక్షం, కందిబండ జ్యోతి, శోభ, లింగంపల్లి మల్లయ్య, బెలికిరి సంజయ్, భూరెడ్డి వెంకటరెడ్డి, భోగోజు ప్రభాకర చారి, యన్నం వెంకటరెడ్డి, వోరుగంటి సుదర్శన్, ఈగ యాదగిరి, మురారిశెట్టి జోగయ్య, జడిగల శేఖర్, అనిల్, మృదులాగర్ కళ్యాణ్, ఎండి ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## యువత చత్రపతి శివాజీని స్ఫూర్తిగా తీసుకోవాలి.

చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ.
ప్రజా గొంతుక న్యూస్/ఓదెల







పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కనగర్తి గ్రామంలో ఆ గ్రామ యువత ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ధర్మశాస్త్ర పీఠాధిపతి శివానంద స్వామీజీ,బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శివాజీ భవానిదేవి భక్తుడు, శివాజీ తన సామ్రాజ్యంలోని అన్ని మతాలను సమానంగా చూసేవాడు. కేవలం గుళ్ళు మాత్రమే కాకుండా ఎన్నో మసీదులు కట్టించాడు. శివాజీ సైన్యంలో మూడొంతులు ముస్లిములు,ఎందరో ముస్లిములు ఉన్నత పదవులు నిర్వహించారు.శివాజీ తన సైనిక సంస్థను సృష్టించడంలో గొప్ప నైపుణ్యాన్ని ప్రదర్శించాడు, అది మరాఠా సామ్రాజ్యం అంతరించే వరకు కొనసాగింది. అతని వ్యూహం తన భూభాగంలోని తన భూ బలగాలు, నావికా బలగాలు, కోటల శ్రేణిని పెంచుకోవడంపై ఆధారపడింది.శివాజీ నిస్వార్థంగా ప్రజలకు సేవచేయడం, తాను చేస్తున్న పనిపట్ల అంకితభావం, మచ్చలేని వ్యక్తిత్వం ఆయన అనుచరులకు, ప్రజలకు ఆదర్శంగా నిలిచాయి. భారతదేశాన్ని ఎందరో రాజులో ఏలినప్పటికీ ఈ లక్షణాలే శివాజీని గొప్పరాజుగా చేసాయి.యుద్ధతంత్రాలలో మాత్రమే కాకుండా పరిపాలనా విధానంలో కూడా శివాజీ భారతదేశ రాజులలో అగ్రగణ్యుడు. మంత్రిమండలి, విదేశాంగ విధానం, పటిష్ఠమయిన గూఢచారి వ్యవస్థ ఏర్పాటు చేశాడు. ప్రజలకోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి, వ్యక్తిగత విలాసాలకు ఎటువంటి వ్యయం చేయక ప్రజల సంక్షేమం కోసమే పాటు పడ్డాడు. నేటి యువత చత్రపతి శివాజీని స్ఫూర్తిగా తీసుకొని అన్ని రంగాలలో విజయాలు సాధించాలని అతని అడుగుజాడలలో నడవాలని వారు యువతకు మార్గ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేష్ రెడ్డి, శిలారం పర్వతాలు ,తంగెడ రాజేశ్వరరావు, సోమారపు లావణ్య ,కాజీపేట శివాజీ ,పోల్సన్ సంపత్ రావు, ఒల్లె తిరుపతి, కారంగుల శ్రీనివాస్, మేకల శ్రీనివాస్ ,కావేటి రాజగోపాల్, వేల్పూరు రమేష్, పింజెర్ల రాకేష్ ,ఎర్రోళ్ల శ్రీకాంత్, ఉప్పు కిరణ్ ,పూదరి అరుణ్, ఈర్ల శంకర్, రేండ్ల వేణు, కందుల శ్రీనివాస్ ,పలువురు పాల్గొన్నారు.

# సాధన మానసక వికలాంగుల ఆశ్రమాము సందర్శన.




జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి : మాధవి లతవలిగొండ
నవంబర్ :30 ప్రజా గొంతుక ప్రతినిధి.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకులసోమరం గ్రామంలో గల సాధన మానసిక వికలాంగుల ఆశ్రమాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాధవి లత.సందర్శించి ఆశ్రమంలో వసతిని పరిశీలించి ఆశ్రమంలో వసతులను మెరుగుపర్చడానికి తగు సూచనలు చేసారు. మానసిక వికలాంగుల కు పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.డీ అబ్దుల్ మజీద్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ నకిరేకంటి మొగులయ్య, నోముల స్వామి, ప్యానల్ అడ్వకేట్ దంతూరి సత్తయ్య, సూపరింటెండెంట్ జి. గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణగల్ఫ్ బాధితులకు కల్వకుంట్ల కుటుంబం క్షమాపణ చెప్పాలి

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు డిమాండ్ ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గల్ఫ్ బాధితులకు కల్వకుంట్ల కుటుంబం క్షమాపణ చెప్పాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వాడి కృష్ణారావు అన్నారు నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుచు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణ ప్రాంతం నుండి గల్ఫ్ పోవలసిన అవసరం ప్రజలకు ఉండదని నమ్మబలికి ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నమ్మించి ప్రజలను మోసం చేశాడనిఅన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉత్తర తెలంగాణ నుంచి అత్యధికంగా గల్ఫ్ దేశాలకు ప్రజలు వలస వెళ్లారని దీన్ని దృష్టిలో ఉంచుకొని గల్ఫ్ పాలసీ తీసుకొస్తామని ఆనాడు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీవిషయం ప్రజలందరికీ తెలుసు అని కృష్ణారావు అన్నారు కోరుట్ల నియోజకవర్గం లో అత్యధికంగా వివిధ గల్ఫ్ దేశాల్లో మరణించగా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నరసింగరావు వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ అధికారిక ఉత్తరం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బాధితుల సమస్యను తెలియజేశామని దీంతో స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బాధితులు అందరికీ న్యాయం చేస్తామని ఇచ్చిన హామీ మేరకు కోరుట్ల నియోజకవర్గంలో మరణించిన గల్ఫ్ బాధిత కుటుంబాలకు 5 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా మంజూరు చేశారని జువ్వాడి కృష్ణారావు అన్నారు . స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ గల్ఫ్ బాధితుల గురించి ఏనాడూ పట్టించుకోలేదని గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తండ్రీకొడుకులు అధికారాన్ని అనుభవించి ప్రజలను మోసం చేశారని అన్నారు గల్ఫ్ పోయే పరిస్థితి ఉత్పన్నం కాదు ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ నాయకులు 2014 నుండి అధికారం అనుభవించిన పది సంవత్సరాల లో మరణించిన కుటుంబాల ఇళ్లకు వెళ్లి ప్రతి కుటుంబానికి కల్వకుంట్ల సంజయ్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావులు క్షమాపణ చెప్పాలని జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు గల్ఫ్ లో మరణించిన మొహ్మద్ నబి కుటుంబానికి ఎక్స్గ్రేషియా పత్రలను అందజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పన్నాల అంజిరెడ్డి జిల్లా బి సి సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం కౌన్సిలర్ సంగ లింగం పోతుగంటి శంకర్ గౌడ్ చేపూరి కృష్ణారెడ్డి అభి పడాల లచ్చయ్య సదుల వెంకటస్వామి నల్ల రామరాజ్ ఎంబేరి సత్యనారాయణ చల్ల పురుషోత్తమ్ చిట్యాల లక్ష్మీనారాయణ తెడ్డు విజయ్ దశరథం పల్లపు అశోక్ బొల్లె అక్షయ్ తోట్ల మహేష్ బుస రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# జాతీయ స్థాయి అన్ని క్రీడలలో త్రినిటి విద్యార్థులు సత్తా చాటాలి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




68వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ వారు నిర్వహించిన మల్కంబ్ క్రీడ యొక్క రాష్ట్రానికి ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులకు జాతీయస్థాయి మల్కంబ్ కొరకు ప్రతిభావంతులను గుర్తించడానికి కల్వకుర్తి మండలం రఘుపతి పేట నందు ఎన్నికల ప్రక్రియలో అండర్ 14, 17 మరియు 19 బాలురు బాలికలకు అదే విధంగా అండర్ 14, 17 మరియు 19 బాలుర బాలికల టీం ఛాంపియన్షిప్ స్పర్ధలు నిర్వహించడం జరిగింది. వీటిలో త్రినిటీ బాలబాలికలు కనబరిచిన ప్రతిభ అండర్ 14 బాలికలు టీం ఛాంపియన్ షిప్ రెండవ స్థానం అండర్ 17 బాలికల విభాగం టీం ఛాంపియన్షిప్ రెండవ స్థానం అండర్ 19 టీం ఛాంపియన్షిప్ మొదటి స్థానం అదేవిధంగా అండర్ 14 బాలుర టీం ఛాంపియన్షిప్ రెండవ స్థానం అండర్ 17 బాలుర టీం ఛాంపియన్షిప్ మూడవ స్థానంతో పాటు వ్యక్తిగత స్పర్తల నందు అండర్ 14 బాలికల విభాగంలో కె అక్షిత మూడవ స్థానం బ్రౌన్జ్,అండర్ 17 బాలికల విభాగంలో ఎన్ లోహిత మూడవ స్థానం బ్రౌన్జ్, 19 బాలికల విభాగంలో ఎం సహస్ర మొదటి స్థానం బ్రౌన్జ్, అండర్ 17 బాలుర విభాగంలో ఎస్ శ్రీహర్ష మూడవ స్థానం బ్రౌన్జ్ మెడల్స్ గ్రహించిన విద్యార్థినీ విద్యార్థులను త్రినేటి పాఠశాల యందు మండల విద్యాధికారి గురువారావు గారు మెడల్స్ మరియు ఛాంపియన్షిప్ బహుకరిస్తూ విద్యార్థినీ విద్యార్థులతో పాటు తల్లిదండ్రులను ఉద్దేశించి చదువుతోపాటు వ్యాయామం, పౌష్టికాహారం తప్పనిసరి అని ఈ రోజులలో చాలా పాఠశాలలు విద్య మీదనే ఏకాగ్రత చేస్తూ మెదడు ఇచ్చిన ఆజ్ఞలను శరీర భాగాలు అనుకరించలేని పరిస్థితులు విద్యార్థినీ విద్యార్థులకు వచ్చిందని కానీ త్రినిటీ విద్యాసంస్థ చదువుతోపాటు క్రీడలు ముఖ్యంగా అతి కష్టమైన మల్కంబ్ నేర్పడం అభినందనీయమైనదని దీనికి తల్లిదండ్రుల ప్రోత్సాహాన్ని అభినందిస్తున్నానని, మునుముందు అన్ని క్రీడలలో జాతీయ స్థాయిలో త్రినిటీ విద్యార్థులు నిలబడాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో పి. ఈ . టి సంఘ కార్యదర్శి కృష్ణమూర్తి గారు, ఎస్ జి ఎఫ్ మండల అధ్యక్షులు బిక్కు నాయక్ గారు, త్రినిటీ విద్యాసంస్థల ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల గారు, కోచ్ గోపాల్, మహేష్, కిరణ్, సుమతి, కృష్ణమోహన్ పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమం త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కే వి బి కృష్ణారావు అధ్యక్షతన జరిగింది

# తెలంగాణ లో మరో ఉద్యమానికి సిద్ధం..!

బీఆర్ఎస్ యువ నేత నందారం అశోక్ యాదవ్ శంషాబాద్ దీక్షా దివస్ కార్యక్రమంలో హాజరు
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



దీక్షా దివస్ నవంబర్ 29న బీఆర్ఎస్ నిర్వహించిన ఈ వేడుక ప్రత్యేక రాష్ట్ర సాధనలో కీలక ఘట్టంగా నిలిచింది. దీన్ని పురస్కరించుకుని షాద్‌నగర్ బీఆర్ఎస్ యువ నేత నందారం అశోక్ యాదవ్, అనేక మంది యువకులతో కలిసి శంషాబాద్ దీక్షా దివస్ కార్యక్రమానికి హాజరయ్యారు.నందారం అశోక్ యాదవ్ మాట్లాడుతూ, "తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో" అనే నినాదంతో కేసీఆర్ చేసిన ధీక్ష తెలంగాణ ఉద్యమాన్ని ప్రాణం పోసిందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కేసీఆర్ చిత్తశుద్ధి, నిబద్ధత వల్ల సాధ్యమైందని, ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించారని పేర్కొన్నారు.గత పది సంవత్సరాల్లో తెలంగాణ అన్ని రంగాల్లో ఎదగగలిగిందని, ప్రజల మద్దతుతో కేసీఆర్ సారథ్యంలో మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడేందుకు పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.కార్యక్రమంలో,పాల్గొన్నవారునందారం అశోక్ యాదవ్ నేతృత్వంలో షాద్‌నగర్ పట్టణంలోని చటాన్‌పల్లి తదితర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున యువకులు హాజరయ్యారు.మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ పిలుపు మేరకు దీక్షా దివస్ కార్యక్రమం విజయవంతమైందని యువ నేత తెలిపారు.గులాబీ సైనికులు అంజయ్య యాదవ్ నాయకత్వంలో తమ నియోజకవర్గంలో ప్రజల సమస్యలపై అండగా నిలుస్తామని, ఉద్యమాలకు సిద్ధమవుతామని తెలియజేశారు.ఈ వేడుక రాష్ట్ర ప్రజలకు ఉద్యమ చరిత్రను గుర్తు చేస్తూ, బీఆర్ఎస్ ప్రభుత్వ విజయాలపై చర్చించే వేదికగా నిలిచింది. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రజలు మూడోసారి ప్రభుత్వం ఏర్పాటుకు తమ పూర్తి మద్దతు అందిస్తారని నందారం అశోక్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

# చెప్పిందిఒకటి.చేసిందొకటి



కొండంత రాగం తీసి ఇదేమిటి ఇలా చేశారు ... ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 29 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

(కొత్తగూడెం)గుర్తింపు సంఘం ఏఐటియుసి స్ట్రక్చలర్ సమావేశంపై సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల ప్రస్తావనే రాలేదని కొండం రాగం తీసి ఇదేంటి ఇలా చేశారు అని కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షులు రాసూరి శంకర్ తీవ్ర విమర్శించారు శుక్రవారంసింగరేణి ఏరియా సివిల్ వాటర్ సప్లై కాంట్రాక్ట్ కార్మికులతో జరిగిన సమావేశంలోఆయన మాట్లాడాతు నాలుగు సంవత్సరాల నుంచి కార్మికులు ఎంతో ఉత్కంఠగా ఎంతో ఎదురుచూస్తున్నటు వంటి కాంట్రాక్ట్ కార్మికులకి తిరిగి వారికి అన్యాయం జరిగే విధంగానే తూతూ మంత్రంగానే సింగరేణి డైరెక్టర్ లెవెల్ స్ట్రక్చర్ సమావేశం జరిగిందని కొండంత రాగం తీసి ఏదో పాట పాడినట్లు పాట పాడినట్లుగా సామెతల ఉందని ఆరోపించారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను ఎంతగానో ఊరించి ఊరించి ఎక్కడ వేసిన గొంగళి అన్న విధంగా సింగరేణి డైరెక్టర్ లెవెల్ స్ట్రక్చర్ మీటింగ్లో కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించిన జీతభత్యాలు వారికి సంబంధించిన అనేక విషయాల మీద నాయకులు నిన్న జరిగినటువంటి డైరెక్టర్ మీటింగ్ లో కనీసం కాంట్రాక్ట్ కార్మికుల ఊసు కూడా ఎత్తలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గెలిచినటువంటి యూనియన్ స్థానిక ఎమ్మెల్యే సిపిఐ ఎమ్మెల్యే కూనవేని సాంబశివరావు గారు ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర సిపిఐ అధ్యక్షులు అయినటువంటి సాంబశివ గారు కనీసం సింగరేణిలో పనిచేస్తున్న 32,000 మంది కాంటాక్ట్ కార్మికుల భవిష్యత్తుని తెలిసిన గాని ఈ స్ట్రక్చర్ మీటింగ్లో ఎలాంటి చర్చను లేవనెత్తుకపోవటం చాలా బాధాకరమని ఆయన వాపోయారు. ఇప్పటికైనా సింగరేణి వ్యాప్తంగా ఉన్నటువంటి కాంట్రాక్ట్ కార్మికులు ఎవరో వస్తారు ఏదో చూస్తారు అని ఎదురు చూడ ఐకమత్యంతో అందరూ ఏకమై మన సమస్యలను మనమే పరిష్కరించుకుందాం అని కాంట్రాక్ట్ కార్మికులకు పిలుపునిచ్చా.రాబోయే రోజులలో కార్మికులందరినీ ఏకం చేసి 22 జీవో ఉద్యోగ భద్రత, ఐ ఎస్ ఐ వైద్యం, విద్య వీటన్నింటి మీద పోరుబాట పట్టే సమయం ఆసన్నమైందని కార్మికులనుద్దేశించి ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి మేడిపల్లి కరుణాకర్,కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు గూడలి యాకయ్య, కోశాధికారి అనిల్, సంఘం బాధ్యులు భాష బోయిన రవికుమార్, పెద్ద ఎత్తున కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని దీక్షా దివాస్ సభలో పాల్గొన్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్.

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి





స్వరాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో కీలకమైన మలుపు తిప్పిన రోజు కేసీఆర్ ఆమరణ నిరాహారదీక్ష చేపట్టిన రోజు నవంబర్ 29.కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడోనని నినదించి 11 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి ఉద్యమాన్ని విజయ తీరాలకు మరల్చిన కల్వకుంట చంద్రశేఖర్ రావు స్వరాష్ట్ర ఉద్యమ చరిత్రగా నిలిచారు..తెలంగాణ ఎదుర్కొంటున్న జీవన్మరణ సమస్యలకు స్వరాష్ట్ర సాధనే పరిష్కారమని అసెంబ్లీ సాక్షిగా చెప్పి డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేసి టీఆర్ఎస్ పార్టీని స్థాపించారు..2001 నుండి తెలంగాణ వచ్చేవరకు ఎన్నో ఉద్యమాలు కార్యక్రమాలు కట్టలు తెగుతున్న ప్రజా ఆగ్రహాన్ని ప్రజా సంఘాల, ఉద్యమ కారులతో కలిసి ప్రభుత్వాన్ని రాజకీయ ప్రక్రియగా మర్చి కేంద్రం మెడలు వంచి స్వరాష్ట్ర లక్ష్యాన్ని నేరవేర్చిన నాయకుడు కేసీఆర్ .తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు తెలంగాణ అంటే భీడు భూములు, వలసలు, ఆకలి చావులు..!కెసిఆర్ ఆ రోజు ఒక మాట చెప్పింద్రు ఈ ఉద్యమాన్ని అనేక మంది చేసింద్రు కాని విఫలమయ్యారు..! అధికారంలో ఉన్న ఆంధ్ర పాలకులు అనచివేసిద్రు అప్పటికే 1969 ఉద్యమంలో చేదు అనుభవం 371 మంది ఉద్యమకారులను పొట్టన పెట్టుకుంది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం...!ఇక చేసే ఉద్యమం శాంతియుతంగా ముందుకు పోవాలని.. మడమ తిప్పకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొవలనే ఉద్దేశంతోనే అనేక ఉద్యమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని,అందులో భాగంగానే మానవహారం, చలో ఢిల్లీ, రాజీవ్ రహదారి దిగ్బంధం, వంటావార్పు, రైలు రోకో కార్యక్రమం, సకలజనుల సమ్మె, అందులో భాగంగానే నవంబర్ 29 దీక్షా దివస్ .తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడానికి దీక్షా దివస్ ఒక మలుపు తిప్పింది.. ఇది చరిత్ర లో లిఖించదగిన విషయం..!తెలంగాణ లో ఏ చరిత్రకారుడు చరిత్ర రాయాలన్నా ఈ సంఘటనను మినహాయించి ఒక అక్షరం రాయలేరన్నారు..ఆనాడు కెసిఆర్ పార్లమెంట్ సభ్యులుగా ఉండి 2006 లో తెలంగాణ పై ప్రజల అభిప్రాయం తెలుసుకుందామని తన పదవికి రాజీనామా చేసిందు కేసీఆర్ రాజీనామా చేసి, కరీంనగర్ గడ్డమీద పార్లమెంటు స్థానంలో రెండు లక్షల మెజారిటీతో గెలిచిన చరిత్ర కేసీఆర్ ది ..,!2008 లో తెలంగాణ కోసం 16 మంది ఎమ్మెల్యే 4 ఎంపీలు, 4 ఎమ్మెల్సీలు పదవులను రాజీనామా చేశారు ,తరువాత 2010 లో కూడా మళ్ళీ పదవులను త్యాగం చేయడం జరిగిందని గుర్తు చేశారు...!ఎన్నో అబద్దపు హామీలు, 420 గ్యారంటీలూ మాటలు చెప్పి కాంగ్రెస్ వాళు అధికారంలోకి వచ్చారు. తెలంగాణలో ఏ వర్గాన్ని నమ్మించి గొంతు కోశారు న్నారు..!ఆనాటి కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తితో మళ్లీ తెలంగాణలో మరో పోరాటం చేయాల్సిన పరిస్థితి వచ్చిందని.! కేసీఆర్ దీక్ష స్ఫూర్తిగా మరోసారి కాంగ్రెస్ పార్టీ మీద పోరాటం చేయాలని కార్యకర్తకు సూచించారురేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకూ పోరాటం చేయాల్సి ఉంటుందన్నారు..!రాబోయే నాలుగేళ్ల ప్రజల కోసం పోరాటం చేద్దాం. ప్రతి వేదికలో తెలంగాణ పక్షాన పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, పుట్ట మధుకర్, దాసరి మనోహర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజాపక్షం దినపత్రిక సంచార పుస్తకాలయం ప్రారంభించిన జువ్వాడి నర్సింగరావు




ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

కోరుట్ల పట్టణ పాత మున్సిపల్ కార్యాలయం ముందు శుక్రవారం నవచేతన విజ్ఞాన సమితి ప్రజాపక్షం దినపత్రిక సంచార పుస్తకాలయం బస్సు విచ్చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావులు విచ్చేసి ప్రజా పక్షం దినపత్రిక సంచార పుస్తకాలయం సంచార రథాన్ని ప్రారంభించారు .ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మమ్మల్ని ఆహ్వానించినా ప్రజాపక్షం రిపోర్టర్ అలీ ని అభినందిస్తూ పుస్తకాలు చదవడం వల్ల కొత్త విషయాలు తెలుసుకోవచ్చునని కావున ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగారావు తో పాటు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఏలేటి మహిపాల్ రెడ్డి కౌన్సిలర్ ఏంబేరి నాగభూషణం నాయకులు అన్నం అనిల్ చిట్యాల లక్ష్మీనారాయణ పసుల కృష్ణ ప్రసాద్ ఎడ్ల రమేష్ కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ సీనియర్ పాత్రికేయులు గంగుల రాంగోపాల్ సామల్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బీజేవైఎం నాయకుల ముందస్తు అరెస్టు



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

బీజేవైఎం రాష్ట్ర శాఖ ధర్నా కార్యక్రమం పిలుపు మేరకు ధర్నాకు బయల్దేరిన కోరుట్ల బీజేవైఎం నాయకులను అరెస్టు చేశారు. ఇందులో కోరుట్ల పట్టణ అధ్యక్షుడు కళల సాయిచంద్, ప్రధాన కార్యదర్శులు గోనెల రాజశేఖర్, మద్రిపెల్లి నవీన్, ఉపాధ్యక్షుడు ధమ్మా సంతోష్, ఏడమనపెల్లి సాయి, బీజేవైఎం మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి రాజు, తదితర నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. అరెస్ట్ అయినా వారిని బిజెపి ఫ్లోర్ లీడర్ మాడవి నరేష్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్లపల్లి సాగర్ లు కలిసి పరామర్శించారు.

## గురుకుల ఆర్ట్ ఫలితాలు విడుదల చేయాలి



గత సం"రం జరిగిన గురుకుల రిజల్ట్స్ అన్ని వచ్చాయి కానీ ఆర్ట్ రిజల్ట్స్ గురించి ప్రభుత్వం స్పందించాలి చాకలి శ్వేత గురుకుల అభ్యర్థి

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో చాకలి శ్వేత గురుకుల అభ్యర్థి పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు. 2023 ఆగష్టులో జరిగిన గురుకుల టీజీటీ,పీజీటీ అన్ని శాఖల ఫలితాలు వచ్చాయి.కానీ అందులో ఆర్ట్,క్రాఫ్ట్,మ్యూజిక్ రిజల్ట్స్ పెండింగ్ ఉన్నాయని అన్నారు. ఈ నెల నవంబర్ 20 న క్రాఫ్ట్, మ్యూజిక్ రిజల్ట్స్ కూడా వచ్చాయి..ఆర్ట్ రిజల్ట్స్ మాత్రమే రాలేవు. ఆర్ట్ పరీక్ష రాసిన వాళ్ళని గుర్తించి ప్రభుత్వం వెంటనే స్పందించి తొందరగా విడుదల చేయగలరని ఎంతో మంది గురుకుల అభ్యర్థులు కోరుతున్నారు.

## తెలంగాణ గణిత ఫోరం గరిడేపల్లి విద్యార్థినీ విద్యార్థులకు మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహణ

విజేతలైన విద్యార్థులకు మెమెంటోలు ప్రశంసాపత్రాలు అందజేసిన ఎంఈఓ చత్రు నాయక్ ప్రజాగొంతుక న్యూస్ హుజూర్ నగర్




దశరథ మెమోరియల్ సహకారంతో తెలంగాణ గణిత ఫోరం గరిడేపల్లి ఆధ్వర్యంలో శుక్రవారం టిఎమ్ఎఫ్ మండల అధ్యక్షులు మీసాల నరసింహారావు,ప్రధాన కార్యదర్శి పంతంగి శ్రీనివాస్,గణిత ఉపాధ్యాయులు విద్యార్థులకు మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ మరియు జడ్.పి.హెచ్.ఎస్ వెలిదండ హెడ్ మాస్టర్ కనకయ్య జడ్పీహెచ్ఎస్ కీతవారిగూడెం ఇన్చార్జి హెడ్ మాస్టర్ నర్సిరెడ్డి పాల్గొని విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు మెమెంటోలు,ప్రశంసా పత్రాలు అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ గణిత శాస్త్రం శాస్త్రీయ అధ్యయనాలలోనూ పరిశోధన మరియు విశ్లేషణలకు మానవ పురోగతిలో సహాయపడుతుందన్నారు.

## క్రీడా పోటీలకు అన్ని విధాలుగా సహకరిస్తా: మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్



ప్రజా గొంతుక /తలకొండపల్లి,

తలకొండపల్లి మండలంలోని విద్యార్థులు, యువతకు క్రీడా అవకాశాలు అందించడంలో అన్ని విధాలుగా సహకరిస్తానని తలకొండపల్లి మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. తలకొండపల్లి మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో ఇటీవల ఏబీవీపీ తలకొండపల్లి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో ఆయన మద్దతు అందించారు. ఏబీవీపీ సభ్యుల కోరుక మేరకు శ్రీనివాస్ యాదవ్ తన సహాయాన్ని అందజేయడం జరిగింది.శుక్రవారం, ఈ క్రీడా కార్యక్రమాల విజయవంతం పట్ల కృతజ్ఞతగా, ఏబీవీపీ తలకొండపల్లి శాఖ సిఎల్ శ్రీనివాస్ యాదవ్‌ను ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.సీఎల్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.తనకు పదవి ఉన్నా లేకపోయినా ప్రజలతో కలిసి ఉండటం తన ధర్మమని చెప్పారు.యువతకు, విద్యార్థులకు సహాయం అందించడమే తన లక్ష్యమని, ప్రత్యేకంగా క్రీడల రంగంలో వారు ముందుకు రావాలని సూచించారు. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించడంపై యువత శ్రద్ధ పెట్టాలని ఆయన ప్రోత్సహించారు.ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ, శ్రీనివాస్ యాదవ్ తరహా నేతల సహకారం ఎల్లప్పుడూ విద్యార్థులకు అత్యంత అవసరం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర్ కార్యదర్శి యంగిరాజు, కట్టుమల్ల విజయ్ కుమార్, ఇస్లావత్ వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం యువతను మరింత ప్రోత్సహించేందుకు దోహదపడిందని, సిఎల్ శ్రీనివాస్ యాదవ్ తన మద్దతును కొనసాగిస్తారని అందరూ ఆశాభావం వ్యక్తం చేశారు.

## లగచర్లలో ఫలించిన గిరిజన పోరాటం:



మాజీ జెడ్పీటీసీ దశరథ్ నాయక్ ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

వికారాబాద్ జిల్లా లగచర్లలో గిరిజనులు చేసిన దీర్ఘకాల పోరాటం విజయవంతమైందని కడ్తాల్ మాజీ జెడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్ ప్రకటించారు. "మా భూములు మాకు కావాలి" నినాదంతో గిరిజనులు చేపట్టిన ఉద్యమం ఫలితంగా, రేవంత్ సర్కార్ భూసేకరణను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నదని పేర్కొన్నారు.లగచర్ల, హకీంపేట, పోలేపల్లి గ్రామ ప్రజల నిరంతర పోరాటానికి ఫలితంగా, ఫార్మా పరిశ్రమ కోసం చేపట్టిన భూసేకరణను రద్దు చేయాలని సర్కార్ నిర్ణయించిందని చెప్పారు.ఈ నిర్ణయం ప్రజా పోరాట శక్తికి తార్కాణమని, గిరిజనుల హక్కులను కాపాడేందుకు సాగిన ఈ ఉద్యమం ఆదర్శంగా నిలిచిందని అభిప్రాయపడ్డారు.దశరథ్ నాయక్ మాట్లాడుతూ, "ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్న రేవంత్ సర్కార్‌కు తెలంగాణ ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారు" అని,హెచ్చరించారు.పరిపాలనలో ఉన్న లోపాలను ప్రజలు ప్రశ్నిస్తూనే ఉంటారని, ఈ పోరాటం దీనికి నిదర్శనమని తెలిపారు.తెలంగాణ ప్రజల సంక్షేమం, హక్కుల పరిరక్షణే ప్రభుత్వ విధానాల లక్ష్యంగా ఉండాలని డిమాండ్ చేశారు.లగచర్ల గిరిజనుల విజయానికి మద్దతుగా నిలిచిన నాయకులు, గ్రామ ప్రజలను దశరథ్ నాయక్ అభినందించారు.భూసేకరణ వంటి ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై గిరిజనుల పోరాటం రాష్ట్రవ్యాప్తంగా చైతన్యాన్ని కలిగించిందని ఆయన పేర్కొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి.తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి.



ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

సుల్తానాబాద్ పట్టణంలో ఉన్న ప్రభుత్వ హై స్కూల్ బాలికల పాఠశాలను ఎం ఈ ఓ ఆరేపల్లి రాజయ్య తో కలిసి సందర్శించిన సుల్తానాబాద్ తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి.తాసిల్దార్ మధుసుదన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, సుల్తానాబాద్ పట్టణంలో ఉన్న ప్రభుత్వ బాలికల హై స్కూల్ ను సందర్శించి అందులో నిర్వహిస్తున్న మిడ్ డే మీల్స్ వంటకాలను పరిశీలించామని, వంటకాలతో అవసరమైన వస్తువుల నాణ్యత పరిశీలించి,వారికి తగిన సూచనలు చేసామని, విద్యార్థులకు నాణ్యమైన భోజనము వండి పెట్టాలని వారానికి రెండుసార్లు కోడిగుడ్లు పెట్టాలని మిడ్ డే మీల్స్ నిర్వాహకులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశామని తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి అన్నారు .ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య ,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మహా అన్నదాన కార్యక్రమం... పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి ప్రతినిది నవంబర్ 29 (ప్రజాగొంతుక) :

హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియ సాయిబాబా ఆలయంలో ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వాములకు నిర్వహించే నిత్యాన్నదానం కార్యక్రమంలో శుక్రవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ప్రతి సంవత్సరం వేలాదిమంది స్వాములకు నిత్యాన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్నా నిర్వాహకులపై శేరిలింగంపల్లి ప్రజలపై ఆ హరిహర పుత్రుడి దీవెనలు ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ లేబర్ సెల్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి,బాలింగ్ యాదగిరి గౌడ్,కృష్ణ ముదిరాజ్,ప్రవీణ్ గౌడ్,శేఖర్ ముదిరాజ్,ప్రవీణ్,పద్మ రావు,లక్ష్మణ్,ఆంజనేయులు యాదవ్,శ్రీనివాస్ గౌడ్,సాయి యా ర్జున్,శ్రీనివాస్ రెడ్డి,బాలరాజు ముదిరాజ్, రాజ్, అశోక్, భాస్కర్, బాలకృష్ణ, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ పెబ్బేర్ లో ఫిర్యాదుల పేటిక ఆవిష్కరణ

ప్రజా గొంతుక పెబ్బేరు




ఈరోజు వనపర్తి జిల్లా %+జణా% శ్రీమతి శుభలక్ష్మి విద్యార్థినులకు ఆత్మ రక్షణ పెట్కన , అమ్మాయిల వ్యక్తి గత ఇబ్బందుల పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.అమ్మాయిలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన ప్రిన్సిపాల్ కు కానీ అందుబాటులో ఉన్న మహిళా ఉపాధ్యాయులకు తెలియజేయాల్సిందిగా పేర్కొన్నారు. అమ్మాయిలు చెప్పుకోలేని సమస్యలు ఏవెట్కనా వుంటే ఫిర్యాదుల పేటికలో ఒక ఉత్తరం రూపంలో రాసి వేయాల్సిందిగా చెప్పారు. ఆ తర్వాత గ్రీవియెన్స్ బాక్స్ ను ఆవిష్కరించారు. ఆ తర్వాత ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి.నరేశ్ కుమార్ మాట్లాడుతూ 21 వ శతాబ్దంలో అమ్మాయిలు అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నారని...ఆదర్శ పాఠశాలలో ఆత్మనిర్బర భారత్ లో భాగంగా జరుగుతున్న కరాటే తరగతులను సద్వినియోగం చేసుకోవాలని...ఏమయినా సమస్యలు వుంటే ఉపాధ్యాయులకు చెప్పాలని..తక్షణమే వాటిని పరిష్కరిస్తామని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంగమ్మ , విజయ లక్ష్మి , సుమిత్ర ,నాగమణి ,కమలాకర్ లు పాల్గొన్నారు

## శేరిలింగంపల్లి డివిజన్ నెహ్రూ నగర్, గోపినగర్ లలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాదయాత్ర

శేరిలింగంపల్లి ప్రతినిది నవంబర్ 29 (ప్రజాగొంతుక) :



శేరిలింగంపల్లి డివిజన్ నెహ్రూ నగర్, గోపినగర్ లలో నూతనంగా చేపట్టిన డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులు తదితర సమస్యలపై ఎలక్ట్రికల్ బృందం, జలమండలి , జిహెచ్ఎంసి సంబంధిత అధికారులతో కలిసి శుక్రవారం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక వాసులు కార్పొరేటర్ రాగం కు పలు సమస్యలను వివరించారు.అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ..గోపి నగర్, నెహ్రూ నగర్ లలో సీసీ రోడ్లు దాదాపుగా పూర్తవ్వగా మిగిలిన చోట్ల ఎమ్మెల్యే గారితో, అధికారులతో చర్చించి త్వరలోనే సీసీ రోడ్డు పనులు ప్రారంభించి పూర్తి చేయిస్తానని తెలిపారు. డివిజన్ సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్టు తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో కాలనీల వారిగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రోడ్డుకు అడ్డుగా ఉన్న ఎలక్ట్రికల్ స్తంభాలను తొలగించి క్రమపద్ధతిగా ఏర్పాటు చేసి, కరెంట్ వైర్లను ఇండ్లపై వేలాడకుండా సరైన విధంగా సమకూర్చాలని ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారికి కార్పొరేటర్ గారు ఆదేశించారు. స్థానికవాసులు సీసీ రోడ్డు వేసే సమయంలో సంబంధిత అధికారులకు వారి బృందానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్, ఎలక్ట్రికల్ నల్లగండ్ల సెక్షన్ లైన్ ఇన్స్పెక్టర్ శ్యామ్, కాన్స్టిట్యూన్సీ జనరల్ సెక్రటరీ యాదా గౌడ్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ పర్వీన్ బేగం, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపి నగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, నెహ్రూ నగర్ యూత్ ప్రెసిడెంట్ గఫ్ఫర్, బాపునగర్ హనుమాన్ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ ముదిరాజ్, నర్సింహా, మహేందర్ సింగ్, దస్తగిర్, తుకారామ్, షైక్ రాజాక్, గఫుర్, సాయి కిరణ్ గౌడ్, రంజిత్, యాకయ్య, మల్లేశం, ఉపేందర్, శంకర్ సింగ్, సర్వేష్, విజయ్, హరీష్, ఫకృద్దీన్, రమేష్, రవి, రియాజ్, ఖాజా, ఇజాజ్, ఇలియాజ్ మహిళలు దివ్య, నిరూప, గౌసియా బేగం, మేరీ, పుష్ప, అనుపమ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం ప్రోగ్రాం సందర్బంగా ముందస్తు బందోబస్తు చర్యలను పరిశీలించిన పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్.

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి



డిసెంబర్ 04న ముఖ్యమంత్రి కార్యక్రమంలో గ్రూప్-4తో , వివిధ పరీక్షల ద్వారా రిక్రూట్ అయిన 9వేల మంది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రలను అందజేయనున్నారు. దానిలో భాగంగా పెద్ద కల్వలలో సీఎం సభ ఏర్పాట్లకు సంబందించి రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి సభ వేదిక ప్రాంతం, స్టేజ్ ఏర్పాటు, హెలిప్యాడ్, విఐపి, జనరల్ పార్కింగ్ స్థలాలు, ఎక్కడ ఎక్కడా బ్యారికేటింగ్ ఏర్పాట్లు, ప్రజలు సభకు వచ్చే మార్గాలను సందర్శించి, పలు ప్రాంతాల నుండి బహిరంగ సభకు వచ్చే వాహనాలకు, ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, పర్యటన సజావుగా సాగేలా కట్టుదిట్టమైన ముందస్తు బందోబస్తు చర్యలు చేపట్టాలని అధికారులతో పోలీస్ కమిషనర్ చర్చించి పోలీస్ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ,ఏసీపీ జి. కృష్ణ, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఎస్ఐ లక్ష్మణ్ రావు, మల్లేష్ లు పాల్గొన్నారు.

## విధుల యందు, క్రమశిక్షణ, అంకితభావానికి మారుపేరు బీసీ సంక్షేమ శాఖ అధికారి నాగరాజ్ గౌడ్

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిది)



శుక్రవారం మెదక్ పట్టణం మాయ గార్డెన్ లో బీసీ సంక్షేమ అధికారిగా మెదక్ జిల్లాలో పనిచేసే నేడు పదవీ విరమణ పొందుతున్న నాగరాజ్ గౌడ్ పదవీ విరమణ ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ అధికారి నాగరాజుగౌడ్ ప్రభుత్వ ఉద్యోగంలో చేరి అంచలంచలుగా ఎదుగుతూ తన విధి నిర్వహణతో పాటు బీసీ సంక్షేమ శాఖను ప్రథమ స్థానంలో నిలిపేందుకు అవిరాల కృషి చేశారని కొని ఆడారు. అధికారులు బదిలీపై వస్తూ ఉంటారు, వెళ్తూ ఉంటారు కొందరు మాత్రమే విధుల యందు క్రమశిక్షణ అంకితభావంతో పనిచేస్తారని, వారిలో బీసీ సంక్షేమ శాఖ అధికారిగా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పనిచేసి నేడు పదవి విరమణ పొందుతున్న నాగరాజుగౌడ్ ఉంటారని ప్రశంసించారు. పదవీ విరమణ శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆహ్లాదంగా గడపాలని ఆకాంక్షించారు.అంతకుముందు కలెక్టర్ శాలువాలు మెమొంటోలు పూల బొకేలతో బీసీ సంక్షేమ అధికారి నాగరాజు గౌడ్ ను ఘనంగా సత్కరించారు,పదవీ విరమణ పొందుతున్న నాగరాజుగౌడ్ గారికి టీఎన్జీవోస్, కలెక్టరేట్ వివిధ శాఖల అధికారులు బీసీ సంక్షేమ శాఖ ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై శాలువాలు పూల బొకేలతో ఘనంగా సత్కరించారు,ఈ పదవీ విరమణ సన్మాన సభ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, జాముల నాయక్ , మత్స్య శాఖ అధికారి,టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నరేందర్, కార్యదర్శి రాజ్ కుమార్, సంబంధిత బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్టిసి వనభోజన మహోత్సవం

పరిగి డిపో మేనేజర్ కరుణ శ్రీ



కుల్కచర్ల ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా పరిగి పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఎండి సజ్జనర్ ఆదేశాల అనుసారంగా పరిగి డిపో మేనేజర్ కర్ణ శ్రీ సమక్షంలో డిపోఎంప్లాయిస్ వారి యొక్క ఫ్యామిలీ ఆధ్వర్యంలో కార్తిక మాసన్నీ పురస్కరించుకొని ఆర్టీసీ కార్మికుల వనభోజన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కరుణ శ్రీ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు కలిసికట్టుగా పనిచేసే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీకి మంచి లాభాలు తీసుకొని వచ్చి అవార్డులు రివార్డులు పొందాలని సూచించారు.ఈ వనభోజనం మహోత్సవ కార్యక్రమం జనవరి లో ఘనంగా నిర్వహించి కార్మికులకు ఆటల పోటీలు సంస్కృతిక కార్యక్రమాలు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని మరొక్కసారి గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్టిఐ సోమల ఆఫీస్ సూపర్డెంట్ నర్సింగ్ రావు,అకౌంట్ సెక్షన్ విజయకుమార్, ముక్కు కుర్దుస్ ఖాన్,జీవీకె.రెడ్డి, కండక్టర్ చంద్రయ్య,కేపీ.కుమార్, కంట్రోలర్ గణేష్,విజయ్,బాబు, పార్వతమ్మ ర,ఘుపతి,మరియు కండక్టర్లు డ్రైవర్లు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన బియ్యాన్ని పరిశీలించిన జిల్లా సివిల్ సప్లై అధికారి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం సూది రెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జిల్లా సివిల్ సప్లై అధికారి రుక్మిణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకానికి ఉపయోగిస్తున్న బియ్యాన్ని వారు పరిశీలించి, పాఠశాలలో ఉన్న బియ్యం నిల్వలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ పాఠశాల ఉపాధ్యాయుల పనితీరును అభినందించారు. అనంతరం పాఠశాలలోని వంటశాలను, విద్యార్థులకు ఉపయోగిస్తున్న భోజనశాలను, మంచినీటి సరఫరాను పరిశీలించి, విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో భోజనాలు పెట్టాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. ఈ పర్యటనలో సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ జి. రాజులు తోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెక్కంటి బెక్కంటి శ్రీనివాసరావు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రత్నకుమారి, స్టాఫ్ సెక్రటరీ చిలకమర్తి శ్రీనివాసు,ఫిజికల్ డైరెక్టర్ కేజీయ, ఉపాధ్యాయులు విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

## దీక్షా దివస్ ల్ గర్జించిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో దీక్షా దివస్ కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ త్యాగాలకు చిరునామా కెసిఆర్ అని,ఉద్యమాల పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు.ఆంధ్ర పెత్తందారుల కోసము పనిచేస్తున్న వ్యక్తి రేవంత్ రెడ్డి అని తెలంగాణ పోరాటయోధుడు, తెలంగాణ దశ దిశను మార్చింది కెసిఆర్ అని అన్నారు.2009 నవంబర్ 29న ఆమర నిరాహార దీక్షతో తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో అనే నినాదంతోని కేంద్ర ప్రభుత్వం సైతం దిగివచ్చి తెలంగాణ ప్రకటన చేయించిన మహా గొప్ప వ్యక్తి,అదే మార్గంలో శాంతియుతంగా రాష్ట్రాన్ని సాధించిరాష్ట్రం కోసం ప్రాణాలను కూడా లెక్కచేయకుండా పోరాటం చేసిన ఆయన స్ఫూర్తి నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం చాలా ఉందని అన్నారు.కేసీఆర్ పరిపాలన 10 సంవత్సరాల అభివృద్ధి దేశానికి ఆదర్శంగా నిలిచిందని, ప్రతిపక్షంలో ఉన్న, అధికారపక్షంలో ఉన్న, తెలంగాణ ప్రాంతం మీద తెలంగాణ ప్రజల మీద మనకే ప్రేమ ఉంటుంది.మనకే బాధ్యత ఉంటుందని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు.

## జడ్సీ ఆదేశాల మేరకు రహదారి పరిశీలన



**శేరిలింగంపల్లి ప్రతినిధి నవంబర్ 29 (ప్రజాగొంతుక) :**

శేరిలింగంపల్లి జోన్ శేరిలింగంపల్లి సర్కిల్ నల్లగండ్ల హుడా లే ఔట్ కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు రాక్ గార్డెన్ రహదారిని పరిశీలించాలని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు శుక్రవారం సర్కిల్ ఇంజనీర్ విభాగానికి చెందిన అధికారుల బృందం రోడ్డును పరిశీలించింది. శేరిలింగంపల్లి సర్కిల్ డీఈ విలాక్షి ఆధ్వర్యంలోని ఇంజినీరింగ్ విభాగపు అధికారులు రహదారి స్థితిగతులను అంచనా వేశారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీవాసులు రోడ్డు దెబ్బతినడం, రహదారి మధ్యలో మట్టి వల్ల పడుతున్న సమస్యలను వారు సదరు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. హుడా కాలనీ లే ఔట్ రహదారి 100 ఫిట్ల రోడ్డు అయినప్పటికీ.. రహదారి సరిగా లేకపోవడం వల్ల ఎదురవుతున్న సమస్యలను ఇంజినీరింగ్ బృందానికి తెలియజేశారు. ఈ సందర్భంగా డీఈ విలాక్షి మాట్లాడుతూ..రాక్ గార్డెన్ రహదారి మరమ్మత్తులపై జడ్సీ ఉపేందర్ రెడ్డి ప్రత్యేక కేర్ తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ విలాక్షితో పాటు ఏఈ రషీద్,వర్క్ ఇన్స్ పెక్టర్ లక్ష్మణ్,నల్లగండ్ల హుడా కాలనీవాసులు ఉన్నారు.

# ఎర్ర జెండా పోరాటంతో లగచర్లలో భూసేకరణ ప్రతిపాదనను వెనక్కి తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**ఆరు గ్యారెంటీ లతో పాటు ఏడవ గ్యారంటీని వెంటనే అమలు చేయాలి ఎన్నికల హామీలు అమలు చేయకపోతే ఎర్ర జెండా చూస్తూ ఊరుకోదు రానున్న రోజుల్లో వామపక్షాలతో కలిసి బలమైనపోరాటాలు నిర్వహిస్తాంఎర్ర జెండా రోజులు మళ్లీ వచ్చాయి సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన భారీ బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**







ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ఎర్ర జెండా పోరాటాల ఫలితంగా రేవంత్ ప్రభుత్వం భూ సేకరణను లగచర్ల లో వెనక్కి తీసుకుంటూ నోటిఫికేషన్ ఇచ్చిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా మూడవ మహాసభల సందర్భంగా గాంధీ పార్కులో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం లగచర్ల గ్రామంలో గిరిజన రైతుల భూములను ఫార్మా కంపెనీల కోసం బలవంతంగా తీసుకోవడానికి వ్యతిరేకిస్తూ ప్రజలు పోరాటం చేశారని ఆ పోరాటాలను అంచివేస్తూ దొరికిన వారిని దొరికినట్లు అక్రమంగా అరెస్టు చేస్తూ ఇబ్బందులకు గురి చేసిన సందర్భంగా ఎర్ర జెండా పార్టీలు కదిలి ఆ గ్రామాలలో పర్యటించాయని ప్రభుత్వం వామపక్ష పార్టీలకు అనుమతి ఇవ్వాలని కోరామని అనుమతి ఇవ్వకుంటే రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని చేసిన హెచ్చరికల మూలంగా ప్రభుత్వం లగచర్ల లో వామపక్ష పార్టీల పర్యటనకు అనుమతి ఇచ్చిందన్నారు. పర్యటన సందర్భంగా అనేక విషయాలను గిరిజన రైతుల నుండి తెలుసుకొని అక్కడి సమస్యలను ముఖ్యమంత్రి కలిసి వివరించామని అన్నారు. ఎర్రజెండా పోరాటం మూలంగా ప్రభుత్వం ఫార్మా కంపెనీని వెనక్కి తీసుకోవడం ఎర్రజెండా పార్టీల పోరాటాల ఫలితంగా నని అన్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనేరాష్ట్రంలోస్వేచ్ఛ ఉంటుందనిసచివాలయానికి ఉన్నగేట్లనుతొలగించారనిరాష్ట్ర ప్రజలకు ఏడవ గ్యారెంటీ అయినా స్వేచ్ఛను ప్రజలకు అందిస్తారని చెప్పినేడు మాత్రం కెసిఆర్ ప్రభుత్వం అనుసరించిన విధానాలను రేవంత్ ప్రభుత్వం అనుసరిస్తుందని ఆరోపించారు. ప్రశ్నించే గొంతులనుఅక్రమంగా అరెస్టు చేస్తూ వారిపై కేసులు పెడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 11 మాసాలు అవుతున్న నేటికీ ఇచ్చిన అన్ని వాగ్దానాలు అమలు చేయలేదన్నారు. రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ,రైతు భరోసా,వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12,000, మహిళలకు 2500,పేదల ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయల సహాయం వంటి హామీలు నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. హామీల అమలుకు బలమైన పోరాటాలు నిర్మిస్తామని హెచ్చరించారు. పోరాట చరిత్ర సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెడుతుందని ఆరోపించారు. అంబానీ, ఆదాని ని లకు రాయితీలు ఇస్తూ పేదలపై అనేక భారాలు మోపుతున్నారని విమర్శించారు. లాభాలలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. దేశంలో ఉన్న మెజార్టీ ప్రజలు ఆకలితో అలమటిస్తుంటే అంబానీ ఆధానీల ఆస్తులు మాత్రం వేల కోట్లకు పెరుగుతున్నాయని అన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజలపై ధరల భారం పడుతుందన్నారు. మహిళలకు రక్షణ కరువైందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు మహిళలు పట్ట పగలు కూడా నడిచే పరిస్థితి లేదన్నారు. గ్రామీణ ప్రాంతాలలోసరైనటువంటితిండి లేక మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు, మధ్యతరగతి ప్రజలు పెరిగిన అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరల మూలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అంతకుముందు కుడకుడ రోడ్డులోని భాగ్యలక్ష్మి రైస్ మిల్ నుండి కొత్త బస్టాండ్ మీదిగా శంకర్ విలాస్ సెంటర్, పాత వ్యవసాయ మార్కెట్, పోస్ట్ ఆఫీస్ మీదుగా గాంధీ పార్కువరకు ప్రజా ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ ప్రజా ప్రదర్శనలో విచిత్ర వేషాలు, రైతు వేషాలు, డప్పు కళాకారుల విన్యాసం, కోలాట ప్రదర్శనలు, ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన విప్లవ గేయాలు చూపరులకు, ప్రజలకు విశ్లేషంగా ఆకట్టుకున్నాయి. మూడవ జిల్లా మహాసభ సందర్భంగా మూడు పెద్ద జెండాలను ప్రదర్శన ముందుఉంచారు. ఈ సందర్భంగా సూర్యాపేట మండలం ఇమాంపేట గ్రామానికి చెందిన పది కుటుంబాలు వివిధ పార్టీలకు రాజీనామా చేసి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సమక్షంలో సిపిఎం పార్టీ ప్రజా సంఘాల్లో చేరారు. వారికి ఆయన జండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కో లిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, నాగారపు పాండు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల రవితదితరులు పాల్గొన్నారు.

## 30వ తేదీన స్కూల్స్ బంద్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




తెలంగాణ స్కూల్స్‌కు నవంబర్ 30వ తేదీన (శనివారం) బంద్‌కు పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని స్కూల్స్ బంద్ ఉంటాయి ఎస్ఎఫ్ఐ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ ప్రకటించింది. తెలంగాణ ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఫుడ్‌పాయిజన్ ఘటనలపై ప్రభుత్వ వైఖరికి నిరసనగానే ఈ బంద్ చేస్తున్నట్టు తెలిపింది.వెంటనే తెలంగాణలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో, హాస్టళ్లు, గురుకులాల్లో ఈ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసింది.

## మండల స్థాయి కాంపిటీషన్లోగురుదేవ్ విద్యాలయం విద్యార్థినికి ప్రధమ బహుమతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంమీకోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో చర్ల మండలంలోని 11 ఉన్నత పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు సామాజిక సేవలు – మానవత్వ విలువలు మన భాగస్వామ్యం అనే అంశం పై వకృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో నవంబర్ 29 న జరిగిన మండల స్థాయి ఫైనల్ కాంపిటేషన్ లో ప్రథమ బహుమతి గ్రహీతగా మన గురుదేవ్ విద్యాలయం విద్యార్థిని భూహ్యావరపు మాధురీ నిలిచింది. ప్రధానోపాధ్యాయులు హెచ్.జి.వి.ప్రసాద్,అకడమిక్ కో ఆర్డినేటర్స్ ఎమ్.వి. సుబ్రమణ్యం,జి. శ్రీనివాస్ తెలుగు ఉపాధ్యాయురాలు ఎస్.విశాల విద్యార్థిని కి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## విద్యార్థిని విద్యార్థులకు స్నాక్స్ ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ బృందం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు స్టడీ అవర్ సాయంత్రం పూట హెడ్మాస్టర్ సల్వాది దుర్గయ్య తో పాటు ఉపాధ్యాయుల బృందం కలిసి పదవ తరగతి లో 70 మంది విద్యార్థినీ విద్యార్థులకు స్నాక్స్ ఇవ్వడం ప్రతి రోజు జరుగుతున్నదని స్కూల్ హెడ్మాస్టర్ తెలియజేశారు. విద్యార్థుల దృష్టిలో పెట్టుకొని వారికి సాయంత్రం పూట స్నాక్స్ ఇవ్వడం జరుగుతుందని దీనికి సహకరిస్తున్నటువంటి ఉపాధ్యాయ బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు

## రైతుల తిరుగుబాటుతో దిగొచ్చిన రేవంత్ ప్రభుత్వం

లగచర్ల భూములపై సర్కారు వెనుకడుగు అనాలోచిత నిర్ణయాలతో... సర్కార్ కు భంగపాటు తప్పదు
బీఆర్ఎస్ పోరాటం,రైతుల తిరుగుబాటుతో దిగొచ్చిన రేవంత్ ప్రభుత్వంఇది బీఆర్ఎస్,బాధిత రైతుల విజయం
మండల బిఆర్ఎస్ మాజీ కార్యదర్శి
గుండుమల్ల నర్సిములు



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి తిరుమలాపూర్ గుండుమల్ల పెద్ద నర్సిములు ప్రజా గొంతుక దినపత్రిక తో మాట్లాడుతూ ఈ విదంగా అన్నారు.రాష్ట్రంలో అనాలోచిత నిర్ణయాలతో రేవంత్ ప్రభుత్వం ప్రజల చేతుల్లో అబాసపాలైందని హెద్దెవా చేశారు.ఫార్మాసిటీ పేరుతో పేద ప్రజల భూములను దోచుకునేందుకు ప్రయత్నించిన రేవంత్ సర్కారుకు బీఆర్ఎస్ పార్టీ, బాధిత రైతులు ఎదురు తిరగడంతో ఎట్టకేలకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం దిగొచ్చిందని అన్నారు.లగచర్ల భూములను తీసుకోవడంలేదని ప్రభుత్వం ప్రకటించడం రైతుల విజయమని పేర్కొన్నారు. ఇది ముఖ్యంగా పేద ప్రజల తిరుగుబాటుకు నిదర్శనమని అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా రేవంత్ సర్కార్ ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టి, ప్రజల మన్ననలను పొందాలని సూచించారు.లగచర్ల ఘటనలో అమాయక రైతులపై, రైతులకు మద్దతు తెలిపిన నాయకులపై నమోదైన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని సూచించారు.అదేవిధంగా జైల్లో ఉన్న నాయకులను, రైతులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజల పక్షాన పోరాటం చేసేందుకు,ప్రజల సమస్యలపై స్పందించేందుకు ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ నాయకులు ఎప్పుడు నమ్ముకున్న వారికి అండగా ఉంటారనే విషయం మరో మారు రుజువైందని అన్నారు.

## పోలీస్ కృష్ణయ్య ముదిరాజ్ వర్ధంతి గోడ పత్రికల ఆవిష్కరణ



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడుడిసెంబర్ ఒకటవ తేదీన తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కీర్తిశేషులు పోలీస్ పుట్టకొక్కుల కృష్ణయ్య ముదిరాజ్ 15వ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలని కోరుతూ నల్లగొండ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు వెలుగు రవి ముదిరాజ్ శుక్రవారం గుర్రంపోడు మండల కేంద్రంలోని రహదారి బంగ్లాలో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్క ముదిరాజ్ పోలీస్ కృష్ణయ్య అడుగుజాడల్లో నడుస్తూ ముదిరాజ్ జాతి సమగ్ర అభివృద్ధి కొరకు కృషి చేయాలని, డిసెంబర్ ఒకటవ తేదీన అన్ని గ్రామాలలో, మండల జిల్లా కేంద్రాలలో పోలీస్ కృష్ణయ్య విగ్రహాలు ఏర్పాటు చేయాలని వర్ధంతి జయంతులను ప్రభుత్వం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు వెలుగు యాదయ్య,వెలుగు వెంకటాద్రి, వెలుగు జలంధర్,నకినమోని సతీష్,మహేష్,నరసింహ, రాంబాబు,చాడ కొండలు,తూటిపల్లి హరికృష్ణ, చాడ యాదయ్య,గణేష్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణ రెడ్డి కి ఘనంగా వీడ్కోలు...

**ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి :**

కరీంనగర్ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న గోలి రామకృష్ణారెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దొంత ప్రభాకర్ అధ్యక్షతన పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు అధికారులు వివిధ సంఘాల నాయకులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ఆయన వృత్తి జీవితంలో చేసిన సేవలను కొనియాడారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ,సామాజిక చట్రం నిలబడాలంటే సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల పాత్ర కీలకమని తెలిపారు. వారు బోధన ద్వారా విద్యార్థుల్ని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ద గలుగుతారని తెలిపారు. నేడు రాష్ట్రంలో విద్యారంగం అనేక సమస్యలను ఎదుర్కొంటుందని అయితే పిఆర్టియు సంఘం పక్షాన ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం నుండి ఉపాధ్యాయులు తమకు రావలసిన ప్రయోజనాలను రాబట్టుకోవాలంటే ఉపాధ్యాయ లోకం ఐక్యమై తమ బలాన్ని ప్రదర్శించాలని , ఎన్నికలు అందుకు మంచి వేదిక కాగలదని సూచించారు. ఉపాధ్యాయులంతా తనకు అండగా నిలిస్తే వారి సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తానని తెలిపారు. సన్మాన గ్రహీత గోలి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. తాను నిరుపేద కుటుంబం నుండి క్రమశిక్షణతో ఎదిగి వృత్తి జీవితాన్ని ఎలాంటి మచ్చ లేకుండా పూర్తి చేసుకోవడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం ,ఎంఈఓ వెంకటేశ్వర రావు ,ఎంఎన్ఓ సునీత రాణి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పోలు మౌనిక , మాజీ జెడ్పిటిసి వంగా రవీందర్, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు మండల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీహరి ,రిటైర్డ్ లెక్చరర్ కల్లూరి సోమిరెడ్డి ,సోషల్ ఫోరం జిల్లా కార్యదర్శి సతీష్ ప్రకాష్ మరియు వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు తౌటం సంతోష్ ,శ్రీనివాస రెడ్డి, రవీందర్, అశోక్ కుమార్ బిక్షపతి ,కొమురయ్య, ప్రసాద్ తో పాటు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.






# అహల్య పట్టణం లో భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో
## విద్యార్థులకు కబడ్డీ, క్యారంబోర్డు ,చెస్ పోటీలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:షేక్ షాకీర్: హాలియా: నవంబర్: 29

విశ్వహిందూ పరిషత్ -భజరంగ్ దళ్ సంస్కార్ సప్తాహం ఉత్సవాలలో భాగం గా అహల్య పట్టణం లో భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు కబడ్డీ, క్యారంబోర్డు , చెస్ పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు ముఖ్య అతిదులు హనుమాన్ శక్తి జాగరణ సమితి రాష్ట్ర అధ్యక్షులు రాయప్రోలు మురళీ గురుస్వామి,బీజేపీ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్,బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి విశ్వహిందూ ప్రముఖులు తోట బాను ప్రసాద్, మేడేపల్లి మోహన్ రావు,శ్రీ శివరాములు ,మరియు అహల్య ఖండ సహ కార్యవాహ బొమ్మపాల కోటేష్, నర్సింహా పాల్గొని బహుమతులు ప్రదానం చేయడం జరిగింది మరియు అహల్య ఖండ విహెచ్పి కార్యకర్తలు :- సతీష్, ప్రశాంత్, పుణీత్, శశి, మొదలగువారు ,పూర్తి సమయాన్ని ఇచ్చి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు




# డిసెంబర్ 2న మిర్యాలగూడ పట్టణంలో
## నిర్వహిస్తున్న సిపిఎం బహిరంగ సభను జయప్రదం చేయండి

– సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుయు పాలడుగు నాగార్జున పిలుపు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: మిర్యాలగూడ: నల్గొండ జిల్లా: నవంబర్: 29




నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో సిపిఎం జిల్లా 21వ మహాసభల సందర్భంగా డిసెంబర్ 2న వేలాది మందితో నిర్వహిస్తున్న సిపిఎం జన జాతర బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పాలడుగు నాగార్జున పిలుపునిచ్చినారు. నల్గొండ మండల కమిటీ సమావేశం ఉప్పుల గోపాల్ అధ్యకత సుందరయ్య భావనంలో జరిగింది. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుటు మహొజ్వల పోరాట చరిత్ర కలిగిన సిపిఎ నల్గొండ జిల్లా మహాసభలు డిసెంబర్ 2,3,4, తేదీలలో మిర్యాలగూడ పట్టణంలో నిర్వహిస్తున్నామని తెలియజేశారు. జిల్లాలో అనేక సమస్యలు నేటికీ జిల్లా ప్రజల్ని వెంటాడుతూనే ఉన్నాయని అన్నారు. ఆనాటి ప్రభుత్వం అనేక వాగ్దానాలు ఇవ్వడం జరిగింది. జిల్లాలో విద్య, వైద్యం, ప్రాజెక్టులు, కాలువలు, సంక్షేమం అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని చెప్పి ఆ ప్రభుత్వం దిగి ఈ ప్రభుత్వం వచ్చినా నేటికీ ఎక్కడ వేసిన గొంగలి అక్కడ లాగే సమస్యలు ఉన్నాయని అన్నారు. సిపిఎం పార్టీ జిల్లా జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పాదయాత్రలు, కలెక్టరేట్ ముందు 48 గంటల దీక్షలు, మూసి జల కాలుష్యానికి వ్యతిరేక పోరు యాత్రలు చేసి సమస్యలను ఎజెండా మీదికి తెచ్చి పరిష్కారం కోసం ముందుండి పనిచేసింది, పని చేస్తుంది అన్నారు. ఇప్పటికీ జిల్లాలో సాగునీటి సమస్యలు, విద్య, వైద్యం, ఉపాధి, భూమి, చేతివృత్తులు, కాలుష్యం, మహిళా, కార్మిక, కర్షక, వ్యవసాయ కూలీల సమస్యలు పరిష్కారం కాక ఎదురు చూస్తున్నారని ఆ సమస్యల పరిష్కారం కోసం ఈ మహాసభల్లో చర్చించి నూతన పోరాటాలను రూపొందిస్తామని తెలియజేశారు. నాటి వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి వన్నెతెచ్చిన ప్రాంత ఉద్యమ వీరుల వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న పోరాటాల పురిటిగడ్డ మిర్యాలగూడ పట్టణంలో నిర్వహిస్తున్న మహాసభల సందర్భంగా 2వ తేదీన వేలాది మంది తోటి భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని ఈ బహిరంగ సభకు ముఖ్య అతిధులుగా సిపిఎం పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఎం ఆల్ ఇండియా కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మల్లు లక్ష్మి తోపాట జిల్లా, మండలా నాయకత్వం పాల్గొంటున్నారని ఈ సభలన సందర్భంగా నిర్వహిస్తున్న బహిరంగ సభలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నాలుపరాజు సైదులు జిల్లా కమిటీ సభ్యులు కొండా అనురాడా పోలె సత్యనారాయన,కొండా వెంకన్న బొల్లు రవీందర్ బొల్లోజు భారతమ్మ మల్లెబోయిన లింగస్వామి కండె యాదగిరి పాల్గొన్నారు.

# పార్టీ ఉనికి కోసమే దీక్ష దివస్
## టిఆర్ఎస్ నాయకులు ఎన్ని తపస్సులు చేసినా ప్రజలు నమ్మరు





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంటిఆర్ఎస్ పార్టీ ఉనికి కోసమే దీక్ష దివాస్ కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్నారని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, ఓ బి సి మండల అధ్యక్షుడు దాచేపల్లి నర్సింగ రావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ నాయకులు ఎన్ని తపస్సులు చేసినా ప్రజలు నమ్మరు అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడానికి తెలంగాణలో ఉన్న ప్రజలు, ఉద్యమకారులు ,కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ,ఎంపీలు పోరాటం చేసి కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియమ్మ తో మాట్లాడి తెలంగాణ తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అయితే నా పోరాటంతోనే తెలంగాణ వచ్చిందని ప్రజలకు చెప్పి మోసగించి ముఖ్యమంత్రి అయ్యి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది కెసిఆర్ అన్నారు. రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్యే ఎన్నికలలో ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పిన, మళ్లీ జరిగిన ఎంపి ఎన్నికలలో ఒక్క సీటు కూడా గెలుచుకో లేకపోయినా టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్ని దీక్షలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితులు లేరని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలు అమలు చేశారని అన్నారు. రుణమాఫీ చేస్తానని చెప్పి, చెప్పిన మాట ప్రకారం రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఇంకా కొంతమందికి రుణమాఫీ రానున్న రోజుల్లో పూర్తి చేస్తుందని, ఎప్పటికీ కాంగ్రెస్ పార్టీలోనే ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం సాధ్యమని అన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం,పోచన్నపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన వలబోజు వెంకటలక్ష్మి కుటుంబానికి ఆర్థిక సహాయం గా పోతుల రాములు యాదవ్ 5000 వేల రూపాయలు అందజేయడం జరిగింది .వీరి వెంట కోక్కలకొండ బాబు, బుడిగ రామచంద్రం, ఈర్ల శివరాములు, నర్మెట్ట బాలరాజు, శ్రీపతి అనిల్, కుమార్ దొమ్మాట, వెంకటేశం కోక్కలకొండ లింగం గంధాల సిద్ధులు తుప్పతి చంద్రయ్య భాస్కర్ డాక్టర్ ధర్మాజీ బాలరాజు సద్ది హనుమ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం
## అందించిన కోడూరు శివకుమార్ గౌడ్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంబచ్చన్నపేట మండలం ,కొన్నే గ్రామంలో ముచ్చంతల సత్తెమ్మ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి కుటుంబానికి ఎల్లవేళలాతోడుంటానని చెప్పి వారికి 5000 ఐదు వేల రూపాయలు కోడూరుశివకుమార్ గౌడ్ అందించినరు. ఈ కార్యక్రమంలో కుల సంఘం పెద్దలు ఉమ్మెత్త అనంతరెడ్డి ,వంచ లింగారెడ్డి, చల్ల మైపాల్ రెడ్డి, చెరుకు కృష్ణారెడ్డి ,ఓరుగంటి ఐలయ్య ,పుప్పాల మహేష్, కర్రె సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# విలేకరులపై 2019 లో నమోదైన కేసు కొట్టివేత

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎస్సీ ఎస్టీ కేసులో మణుగూరుకు పట్టణానికి చెందిన విలేకరులపై 2019 లో నమోదైన కేసును కొట్టివేస్తూ ఖమ్మం ఎస్సీ ఎస్టీ స్పెషల్ కోర్ట్, డిస్టిక్ సెషన్ న్యాయమూర్తి దేవినేని రాం ప్రసాదరావు శుక్రవారం తీర్పును వెల్లడించారు. గతంలో అశ్వాపురం పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా పనిచేసిన గూగులోతు మంగీలాల్ ఫిర్యాదు మేరకు 2019 లో విలేకరులు మాచర్ల శ్రీనివాస్,లింగ శ్రీనివాస్,మారాసు సుధీర్ పై మణుగూరు పోలీస్ స్టేషన్ లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయింది. విచారణ అనంతరం జర్నలిస్టులపై నమోదైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును కొట్టివేస్తూ శుక్రవారం అనగా 29.11.2024 ఖమ్మం ఎస్సీ ఎస్టీ స్పెషల్ కోర్ట్, డిస్టిక్ సెషన్ న్యాయమూర్తి దేవినేని రాంప్రసాదరావు తీర్పునిచ్చారు.కేసులో సరైన సాక్షాధారాలు నిరూపణ కానందున కేసు కొట్టివేస్తున్నట్లు తీర్పు వెల్లడించినారు. విలేకరుల తరఫున న్యాయవాదులుగా తేలూరి వెంకటేశ్వరరావు,మిరియాల సైదేశ్వర రావు బలమైన వాదనలు వినిపించి కేసును గెలిపించడంలో కీలక పాత్ర పోషించారు.

# త్యాగాలకు చిరునామా కెసిఆర్...

ప్రజా గొంతుక న్యూస్/బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా కేంద్రంలో దీక్షా దివస్ కార్యక్రమంకు బచ్చన్నపేట మండలం నుండి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బోడిగం చంద్రారెడ్డి ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట చౌరస్తా వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి మాజీ రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, సర్పంచ్ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి లు బిఆర్ఎస్ నాయకులతో కలిసి పూలమాలవేసి జై బిఆర్ఎస్ జై కేసీఆర్ అంటు నినాదాలు చేసుకుంటూ బయలుదేరి వెళ్లారు. సందర్భంగా వారు మాట్లాడుతూ త్యాగాలకు చిరునామా కెసిఆర్ అని,ఉద్యమాల పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. ఆంధ్ర పెత్తందారుల కోసము పనిచేస్తున్న వ్యక్తి రేవంత్ రెడ్డి అని తెలంగాణ పోరాటయోధుడు, తెలంగాణ దశ దిశను మార్చింది కెసిఆర్ అని అన్నారు. 2009 నవంబర్ 29న ఆమర నిరాహార దీక్షతో తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో అనే నినాదంతోని కేంద్ర ప్రభుత్వం సైతం దిగివచ్చి తెలంగాణ ప్రకటన చేయించిన మహా గొప్ప వ్యక్తి,అదే మార్గంలో శాంతియుతంగా రాష్ట్రాన్ని సాధించిరాష్ట్రం కోసం ప్రాణాలను కూడా లెక్కచేయకుండా పోరాటం చేసిన ఆయన స్ఫూర్తి నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం చాలా ఉందని అన్నారు.కేసీఆర్ పరిపాలన 10 సంవత్సరాల అభివృద్ధి దేశానికి ఆదర్శంగా నిలిచిందని, ప్రతిపక్షంలో ఉన్న, అధికారపక్షంలో ఉన్న, తెలంగాణ ప్రాంతం మీద తెలంగాణ ప్రజల మీద మనకే ప్రేమ ఉంటుంది అన్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కనకయ్య గౌడ్, వడ్డేపల్లి మల్లారెడ్డి, కొండి వెంకటరెడ్డి, శివకుమార్ గౌడ్, చందు ,వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, జావిద్ ,నరేందర్, సందీప్ గౌడ్, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



